మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 216 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 6-11-2026 పేజీలు 15 వేల 5/-

కాళేశ్వరంపై అసెంబ్లీ!

ఈ నెలలోనే రెండు రోజుల పాటు సమావేశాలు పెట్టి చర్చిద్దాం

ప్రతిపక్షం దుష్ప్రచారాన్ని తిప్పికొడదాం

మూడు బ్యారేజీల పరిస్థితి చెబుదాం

వాటి మరమ్మతు చర్యలను వివరిద్దాం

మూడేళ్లు ఎందుకు పట్టిందో కూడా చెప్పాలి

మంత్రులు గోదారి ప్రాజెక్టులు సందర్శించాలి

నీరు వృథా కావట్లేదని ప్రజలకు వివరించాలి

మంత్రులతో సమావేశంలో సీఎం రేవంత్

రూ.4193 కోట్లతో 3 బ్యారేజీల పునరుద్ధరణ

వచ్చే నెలలో మరమ్మతు పనులు ప్రారంభం

మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయం



హైదరాబాద్, నవంబరు 5 : మీడియా టుడే

కాళేశ్వరం ప్రాజెక్టు, బ్యారేజీల మరమ్మతులపై ఈ నెలాఖరులోగా అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశపరిచి సమగ్రంగా చర్చిద్దామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులతో అన్నారు. గోదావరి నీళ్లను కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా ఎత్తిపోయకుండా ఆంధ్రాకు పదిలేస్తున్నారంటూ బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని అసెంబ్లీ వేదికగానే తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గురువారం క్యాబినెట్ భేటీకి ముందు మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమైన సీఎం.. రెండు రోజుల పాటు సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అంతకు ముందు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి కాళేశ్వరం బ్యారేజీలపై సమీక్షించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు రూ.4193 కోట్లు వ్యయం అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. డిసెంబరులో మరమ్మతులు ప్రారంభించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అనంతరం జరిగిన క్యాబినెట్ భేటీలోనూ ఈ అంశంపై చర్చించారు. ఎన్‌డీఎస్‌ఏ చెప్పినట్లు ప్రాజెక్టుకు అన్ని రిపేర్లు పూర్తి చేసి, వినియోగంలోకి తేవాలని క్యాబినెట్ నిర్ణయించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతి అంశాన్నీ సభలో చర్చిద్దామని మంత్రులతో సీఎం అన్నారు. మూడు బ్యారేజీల పరిస్థితి ఏంటి? వాటిలో నీటిని నిల్వ చేస్తే తట్టుకునే పరిస్థితి ఉందా? ఎన్‌డీఏ?సఏ ఏం నివేదికలు ఇచ్చింది? మరమ్మతులకు ప్రభుత్వం ఏం చర్యలు తీసుకోనుంది? అసలు మరమ్మతులు చేపట్టాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? ఇందుకు మూడేళ్ల సమయం ఎందుకు పట్టింది? దేవాదుల, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా గత ప్రభుత్వాల కంటే సమర్థవంతంగా నీటిని ఎలా సద్వినియోగం చేసుకుంటున్నాం? ఈ వివరాలన్నీ సభలో చర్చిద్దామని చెప్పారు. ఈ అంశాలపై బీఆర్ఎస్ నేతలకూ మాట్లాడే అవకాశం ఇద్దామన్నారు. బీఆర్ఎస్ నేతలు, ఆ పార్టీ సోషల్ మీడియా చేస్తున్న దుష్ప్రచారానికి అసెంబ్లీ వేదికగా ప్రజలకు సమాధానం ఇవ్వాలని ముఖ్యమంత్రి చెప్పారు. మరమ్మతులు చేయకుండా మూడు బ్యారేజీల్లో నీళ్లు నిల్వ చేసే పరిస్థితి లేదని, అవి పని చేయకుండా కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోసే పరిస్థితి కూడా లేదని సీఎం మంత్రులకు వివరించారు.

ఇది తెలిసి కూడా బీఆర్ఎస్ నాయకత్వం దుష్ప్రచారం చేస్తోందని ఆరోపించారు. వాస్తవాన్ని రైతులు, ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. ఇందులో భాగంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల మంత్రులు, ఇన్‌చార్జి మంత్రులు ఆ రెండు ఎత్తిపోతల ప్రాజెక్టులను సందర్శించాలని ఆదేశించారు. కాళేశ్వరానికి గుండెకాయ లాంటి మూడు బ్యారేజీలు పని చేయకున్నా గోదావరి నీటిని ఎలా సద్వినియోగం చేసుకుంటున్నామో ప్రజలకు చూపించాలని చెప్పారు. సందర్శనకు స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులనూ తీసుకెళ్లాలన్నారు. సీఎం ఆదేశాల మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క ఈ ప్రాజెక్టులను సందర్శించనున్నారు. నిర్మాణపరమైన లోపాలను ఎల్ అండ్ టీ(మేడిగడ్డ), అఫ్కాన్స్(అన్నారం), నవయుగ(సుందిళ్ల) సంస్థలే సరి చేయాల్సి ఉంటుందని, అదనపు పనుల వ్యయాన్ని ప్రభుత్వం భరించాలని సమీక్షలో నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, డ్యామ్ సేఫ్టీ నిపుణుల సూచనల ప్రకారం పునరుద్ధరణ పనులు చేపట్టి, దెబ్బతిన్న బ్యారేజీలను తిరిగి వినియోగంలోకి తేవాలని సీఎం నిర్దేశించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా ప్రాజెక్టును కాపాడాల్సిన బాధ్యత తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

ప్రస్తుత పరిస్థితుల్లో లిఫ్ట్ సాధ్యం కాదు

బ్యారేజీలు ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో కన్నెపల్లి(ప్రాణహిత) వద్ద కనిపించే నీటిని లిఫ్ట్ చేయడం సాధ్యం కాదని నీటి పారుదల శాఖ ఇంజనీర్లు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. మేడిగడ్డ నుంచి లిఫ్ట్ చేసిన నీళ్లు ఎల్లంపల్లికి చేరాలంటే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లు మూయాల్సి ఉంటుందని అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. నిర్మాణ లోపాలున్న ఈ రెండు బ్యారేజీల గేట్లను తెరిచే ఉంచాలని(ఫ్రీ ఫ్లో) జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్‌డీఎస్ఏ) సిఫారసు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నీళ్లున్నా లిఫ్ట్ చేయడం లేదన్న తప్పుడు ప్రచారాన్ని ఈ సమాచారంతో తిప్పికొట్టాలని సీఎం మంత్రులకు సూచించారు.

మేడిగడ్డ దెబ్బతిన్న తర్వాత మూడు బ్యారేజీల పరిస్థితిపై ప్రభుత్వం సమగ్ర అధ్యయనం చేయించినట్లు అధికారులు నివేదించారు. జాతీయ స్థాయి నిపుణులు, కేంద్ర ప్రభుత్వ సాంకేతిక సంస్థల సహకారంతో అవసరమైన పరిశోధనలు పూర్తి చేసినట్లు తెలిపారు. పునరుద్ధరణకు సంబంధించిన ప్రాథమిక ప్రణాళికలకు కేంద్రం ఏర్పాటు చేసిన టెక్నికల్ ఓవర్ సైట్ కమిటీ ఇప్పటికే సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని వివరించారు.

ఆర్ఆర్ ట్యాక్స్‌పై చర్యలేవి?

మోదీ, అమిత్ షా మాటలే తప్ప చేతలు శూన్యం

చోటేభాయ్‌పై చర్యలకు బడేభాయ్‌కి ధైర్యం లేదు

హైదరాబాద్‌లో ఎస్ఎఫ్‌టీకి 200 వసూలు నిజం

బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం



హైదరాబాద్, మీడియా టుడే

హైదరాబాద్‌లో నిర్మాణ రంగాన్ని పట్టిపీడిస్తున్న రాహుల్, రేవంత్ (ఆర్ఆర్) ట్యాక్స్ వాస్తవమేనని, నగరంలోని ఏ బిల్డర్, డెవలపర్‌ను అడిగినా ఈ విషయం స్పష్టం చేస్తారని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరొన్నారు. ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో నిర్మాణంలో ఉన్న భవనాల యజమానుల నుంచి చదరపు అడుగుకు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారనేది వాస్తవమని స్పష్టంచే శారు. ఈ వ్యవహారంపై ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పలుమార్లు హైదరాబాద్‌కు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసినా, ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గురువారం ఎక్స్ వేదికగా విమర్శించారు. ఇంతటి తీవ్రమైన అవినీతి జరుగుతున్నదని స్వయంగా ఆరోపిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ పెద్దపెద్ద మాటలు చెప్పడం, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం తప్ప, ఆ ఆరోపణలపై విచారణ జరిపించడం కానీ, బాధ్యులపై చర్యలు తీసుకోవడం కానీ ఎందుకు లేదని నిలదీశారు. రేవంత్‌రెడ్డిని తన ఏబీవీపీ రోజుల నాటి చోటేభాయ్‌గా అభివర్ణిస్తూ, బడే భాయ్ మోదీ ఆయనపై ఎప్పటికీ చర్యలు తీసుకోరని ఎద్దేవాచేశారు.

సర్‌పై పార్లమెంటు లోపల చర్చిద్దాం: అమిత్ షా




కర్నాల్, నవంబరు 5: మీడియా టుడే

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై పార్లమెంటు లోపల చర్చిద్దామని, అందుకోసం ప్రత్యేక సమావేశాల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్రహోంమంత్రి అమిత్‌షా అన్నారు. హరియాణాలోని కర్నాల్‌లో గురువారం నిర్వహించిన 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి- అరాచకాన్ని అంతం చేయండి' ర్యాలీలో షా మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో చర్చలకు పార్లమెంటే అత్యున్నత వేదిక అని పేర్కొ న్నారు. అటువంటి సభలో గందరగోళం సృష్టించడం, చర్చలను బహిష్కరించడమే కాంగ్రెస్ సంస్కృతిగా ఆ పార్టీ నేత రాహుల్‌గాంధీ మార్చివేశారని విమర్శించారు. చొరబాటుదారులను రక్షించాలని ఇండియా కూటమి చూస్తోందని, కానీ అలాంటి వారిని గుర్తించి ఓటరు జాబితా నుంచి తొలగించడమే బీజేపీ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు.

పామాయిల్ రైతుల ప్రయోజనమే లక్ష్యం

కేంద్రం దిగుమతి సుంకాన్ని 44శాతానికి పెంచాలి: తుమ్మల



హైదరాబాద్, నవంబరు 5 : మీడియా టుడే

దేశీయ ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాలను పరిరక్షించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. విదేశాల నుంచి చౌకగా దిగుమతి అవుతున్న క్రూడ్ పామాయిల్ వల్ల ఇక్కడి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని, గతంలో 44శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని తిరిగి ఆ స్థాయికి పెంచాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని మరోసారి కోరారు. ఆయిల్ పామ్ దిగుమతి సుంకాలపై తెలంగాణ ప్రభుత్వం వ్యక్తం చేసిన ఆందోళనలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఇటీవల లేఖ ద్వారా హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. క్రూడ్ పామాయిల్ దిగుమతి సుంకాన్ని కేంద్రం క్రమంగా తగ్గిస్తూ వచ్చిందని, ఈ ఏడాది సెప్టెంబరులో దానిని 11శాతానికి పడిపోయేలా చేసిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులకు పలుమార్లు లేఖలు రాసి, స్వయంగా కలిసి రైతుల ఇబ్బందిని వివరించినట్లు గురువారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.

ట్రంప్‌పై అభిశంసన!

అధ్యక్ష పదవి నుంచి తొలగించే తీర్మానంపై డెమోక్రాట్ల కసరత్తు

ట్రంప్, ఆయన కుటుంబ సభ్యుల ఆర్థిక లావాదేవీలపైనా దృష్టి

అధికారం అండతో అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలు

హెగ్సెత్‌ను తొలగించేందుకు చర్యలు చేపడతాం: డెమొక్రాట్లు

అభిశంసనకు ప్రయత్నిస్తే నాశనమే!.. ట్రంప్ హెచ్చరిక

వాషింగ్టన్, నవంబరు 5: మీడియా టుడే

మధ్యంతర ఎన్నికల్లో పరాభవం ఎదుర్కొన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు.. మరో సవాలు ముందుకొచ్చింది. అమెరికా చట్టసభల్లో పూర్తి మెజారిటీ సాధించిన డెమొక్రాట్లు.. ట్రంప్‌పై అభిశంసన చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ట్రంప్, ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులు అవినీతికి, అక్రమాలకు పాల్పడ్డారని, భారీగా లబ్ధిపొందారన్న ఆరోపణలపై సమగ్ర విచారణలకు సిద్ధమవుతున్నారు. వారి ఆర్థిక లావాదేవీలు, ప్రపంచవ్యాప్తంగా ట్రంప్ సంస్థలు చేపట్టిన రియల్ ఎస్టేట్, క్రిప్టో వ్యాపారాలు, ఎప్‌స్టీన్ కేసు వంటి అంశాలన్నీ తవ్వితీయాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ కమిటీలు, సబ్‌పీనా (తమ ఎదుట హాజరై సమాధానం చెప్పాలన్న) అధికారాల సాయంతో ట్రంప్ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేసేందుకు వ్యూహం రచిస్తున్నారు. మరోవైపు తనపై అభిశంసనకు ప్రయత్నిస్తే డెమొక్రాటిక్ పార్టీ నాశనం అవుతుందని అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. ఈ పరిణామాలతో అమెరికా రాజకీయాలు ఏ మలుపు తీసుకుంటాయన్నది ఆసక్తిగా మారింది. అమెరికా కాంగ్రెస్ లోని సెనేట్‌లోని మొత్తం 100 సీట్లకుగాను 54 సీట్లు, ప్రతినిధుల సభలోని 415 సీట్లకుగాను 240 సీట్లను డెమోక్రాట్లు దక్కించుకున్నారు. సెనేట్‌లో ఫలితాలు రావాల్సిన అలాస్కా, మిస్సిస్సిప్పిలలోనూ డెమోక్రాట్లే ఆధిక్యంలో ఉన్నారు. ప్రస్తుత సభ్యుల పదవీకాలం జనవరిలో ముగుస్తుంది. కొత్తగా ఎన్నికైన వారు బాధ్యతలు చేపడతారు. అప్పుడే చట్టసభల్లో డెమొక్రాట్లకు మెజారిటీ సమకూరుతుంది. ఇరుసభలకు కొత్త స్పీకర్లను ఎన్నుకుంటారు. తమ ఎజెండాలకు అనుగుణంగా అధ్యక్షుడిపై అభిశంసన, విచారణలు వంటివి చేపడతారు. అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానం ఆమోదం పొందాలంటే.. ప్రతినిధుల సభలో సగానికిపైగా సభ్యులు, సెనేట్‌లో మూడింట రెండొంతుల మంది మద్దతు ఇవ్వాలి. ప్రస్తుతం డెమొక్రాట్లకు సమకూరిన బలాన్ని చూస్తే.. ప్రతినిధుల సభలో తీర్మానం సులువే. సెనేట్‌లో ఆమోదం కోసం 67 ఓట్లు అవసరం. డెమొక్రాట్లకు 54 మంది ఉన్నారు. పెండింగ్‌లోని 2 స్థానాలు ఆ పార్టీకే వస్తే బలం 56కు పెరుగుతుంది. మరో 11 మంది సభ్యుల మద్దతు కావాలి.


మెజారిటీ పొందగానే అభిశంసన

అమెరికా చట్టసభల్లో వివిధ పార్టీలకు ఉన్న సభ్యుల సంఖ్యకు అనుగుణంగా.. వివిధ అంశాలపై విచారణ అధికారులను కేటాయిస్తారు. సభా కమిటీల్లో ఎక్కువ ప్రాతినిధ్యం లభిస్తుంది. స్పీకర్ పదవి వస్తుంది. సబ్‌పీనా అధికారం ఉంటుంది. అంటే మంత్రులు సహా ఎవరినైనా తమ ఎదుట హాజరై, సంబంధిత అంశాల్లో వివరణ, సమాధానం ఇవ్వాల్సిందిగా ఆదేశించవచ్చు. ఇప్పుడు డెమొక్రాట్లు ఈ అవకాశాలన్నీ వినియోగించుకుని ట్రంప్‌పై విచారణలు చేపట్టేందుకు సిద్ధం అవుతున్నారు. ప్రస్తుతం ప్రతినిధుల సభలో డెమొక్రాట్ల నేతగా ఉన్న హకీమ్ జెఫరీస్ త్వరలో స్పీకర్‌గా ఎన్నికయ్యే అవకాశం ఉంది. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ట్రంప్‌పై అభిశంసన పెట్టే అవకాశం ఉందన్నారు. ఇరాన్‌పై యుద్ధానికి కారకుల్లో ఒకరైన రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌ను తొలగించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. ప్రతినిధుల సభలో పర్యవేక్షణ, న్యాయ కమిటీల్లో సభ్యులుగా ఉన్న డెమొక్రాట్లు రాబర్ట్ గార్సియా, జేమీ రస్కిన్‌లకు.. ట్రంప్, కుటుంబ సభ్యుల అవినీతిపై విచారణల బాధ్యతలను జెఫరీస్ కొన్ని నెలల క్రితమే అప్పగించారు. ఆ పని మొదలుపెట్టిన రాబర్ట్ గార్సియా.. ట్రంప్ కుటుంబ లావాదేవీలు, నిర్మాణ పనులు, ఖనిజాల ఒప్పందాల్లో పాత్ర, ఎప్‌స్టీన్ కేసు దర్యాప్తు తదితర వివరాలు సేకరించారు.

అయ్యప్ప సొసైటీలో సీఎం, ఆయన కుటుంబ దోపిడీ

నా భూములపై ఎటువంటి విచారణకైనా సిద్ధమే

రాష్ట్రానికి పైసా సాయం ప్రకటించని షా: కవిత



హైదరాబాద్, నవంబరు 5 : మీడియా టుడే


సీఎం రేవంత్ రెడ్డి కుటుంబంపై తెలంగాణ రక్షణసేన (టీఆర్ఎస్) అధ్యక్షు రాలు సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ లోని అయ్యప్ప సొసైటీని చెరబట్టిన సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. భూగర్భ జలాలు లేని అయ్యప్ప సొసైటీ ప్రాంతంలో ఒక్క ఇటుక కూడా పేర్చొద్దని హైకోర్టు ఆదేశం ఉన్నా.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అయ్యప్ప సొసైటీలోని గురుకుల ట్రస్టు భూముల్లో వచ్చిన 500-700 అక్రమ నిర్మాణాలకు సీఎం సోదరులే అనుమతులిప్పిస్తూ కమీషన్లు దండుకుంటున్నారని కవిత గురువారం టీఆర్ఎస్ కార్యాలయంలో మీడియాతో చెప్పారు. మునిసిపల్‌శాఖ తన వద్ద పెట్టుకున్న సీఎం.. పెద్ద బిల్డర్లకు సహకరిస్తున్నారని ఆరోపించారు. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా అనుమతించిన 700 నిర్మాణాలకు చేస్తున్న నోటరీ రిజిస్ట్రేషన్లు చెల్లవని, ఎవరూ అయ్యప్ప సొసైటీలో ఇళ్లు కొనవద్దన్న కవిత.. ఈ ప్రాంతంలో సమగ్ర సర్వే చేసి అక్రమ నిర్మాణాలపై చర్య తీసుకోవాలని డిమాం డ్ చేశారు. రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ఉన్నా.. ప్రయోజనం లేకపోయిందని, 18 వేల అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. తన వద్ద ఇంచు అసైన్డ్/ ఇనాం భూములున్నా ప్రభుత్వానికే రాసిస్తానని చెప్పారు. తన భూములపై ఎటువంటి విచారణకైనా సిద్ధమేనన్నారు. ఇదిలా ఉంటే, రాష్ట్రంలో 320 మండలాల్లో కరువు ఉంటే, హైద రాబాద్ కొచ్చిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా పైసా సాయం ప్రకటించలేదని కవిత ఆరోపించారు.

కేసీఆర్ ఐరన్ లెగ్

థర్డ్ ఫ్రంట్ అంటూ ఆయన కలిసినవారంతా ఓడిపోయారు

కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని ఎండగడతాం

బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు రామ్ మాధవ్



హైదరాబాద్, నవంబరు 5: మీడియా టుడే

తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షంగా చెప్పుకొంటున్న పార్టీ అధినేత (కేసీఆర్) రాజకీయంగా ఐరన్ లెగ్‌గా మారారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు రామ్ మాధవ్ ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తానంటూ దేశమంతా తిరిగి ఎవరినైతే కలిశారో వారంతా ఓడిపోయారన్నారు. బెంగాల్‌లో మమతాబెనర్జీ, ఒడిశాలో నవీన్ పట్నాయక్, ఏపీలో జగన్ మోహన్‌రెడ్డి, చివరకు తెలంగాణలో కేసీఆర్ కూడా ప్రజల చేతిలో ఔటయ్యారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగట?ప్రకు తిరుగులేని ప్రత్యామ్నాయం బీజేపీయేనని, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, తప్పిదాలు, దుర్మార్గపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామన్నారు. ఒక వైపు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దేశ సమస్యలను వదిలేసి సగం కాలం అమెరికా, యూర్‌పలలో గడుపుతుంటే, మరో వైపు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి ఢిల్లీ పర్యటనలకే పరిమితం అయ్యారని విమర్శించారు.

బీజేపీయే ప్రత్యామ్నాయం: రాంచందర్‌రావు

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను వీడి యువత తమ పార్టీలో చేరుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎ?సలకు ప్రత్యామ్నాయంగా ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని తెలిపారు. పాతబస్తీ నుంచి గురువారం పలువురు నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారన్నారు.

టీజీఎన్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కర్ణాటి వరుణ్,రెడ్డి కిహృదయపూర్వక,కృతజ్ఞతలు





మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 5 టీజీఎన్పీడీసీఎల్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉద్యోగుల సంక్షేమం విషయంలో, ముఖ్యంగా ఆర్టిజన్ల సమస్యల పరిష్కారంలో, సంస్థ అభివృద్ధిలో, విద్యుత్ రంగంలో తీసుకుంటున్న నిర్ణయాలు నిజంగా అభినందనీయం.ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఆర్టిజన్ల సమస్యలకు పరిష్కారం చూపుతూ, ఉద్యోగులతో సమానంగా సెలవులు, లీవ్ ఎన్‌క్యాష్ మెంట్, ఐదేళ్ల సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్, ఉన్నత విద్యార్హతలకు గ్రేడ్ మార్పు, కారుణ్య నియామకాలు, మెడికల్ ఇన్వాలిడేషన్, లోన్లు మరియు అడ్వాన్సులు, మెడికల్ స్కీమ్ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం వంటి ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకోవడం మీ ఉద్యోగుల పట్ల మీకున్న బాధ్యతకు, చిత్తశుద్ధికినిదర్శనం .అంతేకాకుండా జూఖీ రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఙాఖీ పెన్షనర్లతో సమానంగా వైద్య సదుపాయాలు కల్పించేందుకు సూత్రప్రా యంగా ఆమోదం తెలపడం ఎంతో గొప్ప విషయం. పదవీ విరమణ అనంతరం కూడా ఉద్యోగుల సంక్షేమాన్ని గుర్తించి తీసుకున్న ఈ నిర్ణయం మరువలేనిది.సర్, ఒక సంస్థలో మార్పు రావాలంటే కేవలం పరిపాలనా నిర్ణయాలు సరిపోవు. ఉద్యోగుల కష్టాలను అర్థం చేసుకుని, వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలనే సంకల్పం ఉండాలి. ఆ సంకల్పం మీ నిర్ణయాల్లో కనిపిస్తోంది.మీరు తీసుకుంటున్న ఈ విప్లవాత్మక నిర్ణయాల వల్ల వేలాది మంది ఉద్యోగులు, ఆర్టిజన్లు మరియు వారి కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. వారి జీవితాల్లో ఆనందం నింపుతున్న ఈ మంచి పనులకు ఉద్యోగులుగా, కార్మికులుగా మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాము.ఈ సంద ర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర విద్యుత్ సంస్థల ఉన్నత నాయకత్వానికి, ౧+చీూణజూ యాజమాన్యానికి మరియు ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు.మా సమస్యలను గుర్తించి, మా కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న మీ అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు.మీ నాయకత్వంలో ౧+చీూణజూ మరింత అభివృద్ధి చెందాలని, విద్యుత్ రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని, ఉద్యోగుల సంక్షేమం మరింత ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

హెచ్ఐవీ వైరస్‌కి రక్షణ కవచమే లేకుండా చేసే సరికొత్త అస్త్రం, ఏడాదికి రెండు డోసులు చాలు!

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 5 ప్రపంచానికి అవసరమైన అత్యవసర మందులను చౌకగా అందించడంలో భారత ఔషధ రంగాన్ని "ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్" అని ఎందుకు అంటారో మరోసారి రుజువు అయింది.క్లినికల్ ట్రయల్స్ (ఞాఖ౯ూాూజు-1 స్టడీ) ప్రకారం, ముఖ్యంగా యువతుల్లో ఈ ఇంజెక్షన్ హెచ్ఐవీ సంక్రమణను 100% సమర్థవంతంగా నిరోధించినట్లు గతంలో రుజువైంది. ఆఫ్రికా లాంటి దేశాల్లో రోజువారీ మాత్రలు వేసుకునే స్వేచ్ఛ లేని మహిళలకు ఇది జీవరక్షక ఔషధంగానిలుస్తుంది.భారతీయ ప్రముఖ ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ తయారు చేసిన 'లెనాకాపావిర్ (ూవఅఖుఝుజుఖుజఅతీ)' జెనరిక్ ఇంజెక్షన్‌కు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఖూ ఖీణూ) తాత్కాలిక అనుమతి ఇచ్చింది. హెచ్ఐవీ నివారణ రంగంలో ఇది ఒక విప్లవాత్మక పురోగతి. ఈ ఇంజెక్షన్‌ను ఏడాదికి కేవలం రెండు సార్లు అంటే ప్రతి 6 నెలలకు ఒకసారి తీసుకుంటే సరిపోతుంది. అమెరికా అధ్యక్షుడి 'ఎయిడ్స్ రిలీఫ్ ఎమర్జెన్సీ ప్లాన్' (ూజుూఖీూా=) కింద ఈ అనుమతి లభించింది. తక్కువ, మధ్యతరగతి ఆదాయ దేశాల్లో హెచ్ఐవీ నివారణ మందులను అందరికీ అందుబాటులోకి, తక్కువ ఖర్చులోకి తీసుకురావడానికి ఇది ఒక కీలక ముందడుగు.కనీసం 35 కిలోల బరువుండి, లైంగిక సంబంధాల ద్వారా హెచ్ఐవీ సోకే ప్రమాదం ఉన్న పెద్దలు, కౌమారదశలో ఉన్నవారికి ఈ జెనరిక్ ఇంజెక్షన్‌నువినియోగిస్తారు.అమెరికాకు చెందిన 'గిలియడ్ సైన్సెస్ (+అశ్రీమఱం ూఎఱవఅఎవం)' ఇచ్చిన వాలంటరీ లైసెన్స్ ఒప్పందం ప్రకారం, 120 దేశాల్లో ఒక్కో వ్యక్తికి ఏడాదికి దాదాపు 40 డాలర్లకే (సుమారు ?3,300 - ?3,500) ఈ మందును అందించనున్నారు. 2026 చివరి నాటికి మొదటి విడత స్టాక్ ఆయా దేశాలకు చేరుకుంటుందని, 2027 నాటికి విస్తృతంగా అందుబాటులోకి వస్తుందని అంచనా.లెనాకాపావిర్ అంటే ఏమిటి? ఇది హెచ్ఐవీని ఎలా అడ్డుకుంటుంది? ?లెనాకాపావిర్ అనేది దీర్ఘకాలం పనిచేసే ఒక యాంటీవైరల్ ఔషధం. దీనిని మొదట 'గిలియడ్ సైన్సెస్' అభివృద్ధి చేసింది. ఇది 'హెచ్ఐవీ-1 క్యాప్సిడ్ ఇన్హిబిటర్స్' అనే సరికొత్త ఔషధ వర్గానికి చెందింది. సాధారణంగా ప్రస్తుతం ఉన్న మందులు వైరస్ జీవిత చక్రంలో కేవలం ఒకే దశను టార్గెట్ చేస్తాయి. కానీ, లెనాకాపావిర్ హెచ్ఐవీ శరీరంలో వృద్ధి చెందకుండా, వ్యాపించకుండా బహుళ దశల్లో వైరస్‌ను అడ్డుకుంటుంది.ఇది హెచ్ఐవీ చికిత్సకు, నివారణకు రెండింటికీ ఉపయోగపడుతుంది. నివారణ కోసం వాడేటప్పుడు ఏడాదికి రెండే ఇంజెక్షన్లు ఇస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) కూడా హెచ్ఐవీ నివారణ మార్గదర్శకాల్లో ఈ ట్వైస్-ఇయర్లీ (ఆరు నెలలకోసారి ఇచ్చే) ఇంజెక్షన్‌ను సిఫార్సు చేసింది. సైన్స్ రంగంలో దీని ప్రాముఖ్యతను గుర్తించిన ప్రఖ్యాత 'సైన్స్ (ూ౬ఱవఅ౬వ)' జర్నల్, దీనిని 2024 'బ్రేక్‌త్రూ ఆఫ్ ది ఇయర్ (దీతీముని్ప్త్రతీశీబస్త్రష్ట శీట "ష్ట్రవ "ముతీ)'గా ఎంపిక చేసింది.అమెరికా ఖీణూ ఆమోదం ఎందుకు అంత ముఖ్యం? ఈ ఆమోదం ద్వారా అర్హత కలిగిన దేశాలకు సరసమైన ధరలో జెనరిక్ మందులను వేగంగా సరఫరా చేయడానికి డాక్టర్ రెడ్డీస్‌కు మార్గం సుగమమైంది. అక్టోబర్ 2024లో గిలియడ్ సైనెన్స్ నుంచి డాక్టర్ రెడ్డీస్ వాలంటరీ లైసెన్స్ పొందింది. సెప్టెంబర్ 2025లో యునిటెయిడ్, విట్స్ ఆర్.హెచ్.ఐ, క్లింటన్ హెల్త్ యాక్సెస్ ఇనిషియేటివ్ (జనూ×)లతో కలిసి ఔషధ అభివృద్ధి, రెగ్యులేటరీ ప్రక్రియలు, గ్లోబల్ యాక్సెస్ కోసం భాగస్వామ్యం కుదుర్చుకుంది.ఒక ఆరోగ్యకరమైన వ్యక్తి తనకు ఇంకా రాని వ్యాధిని నివారించడానికి రోజూ ఒక మాత్ర వేసుకోవడం మానసికంగా, ఆచరణాత్మకంగా చాలా కష్టమైన పని. కానీ, దాదాపు 100% సమర్థతతో పనిచేసే ఈ ఇంజెక్షన్‌ను ఏడాదికి రెండే సార్లు తీసుకోవాల్సి రావడం హెచ్ఐవీ నివారణ విధానాన్ని పూర్తిగా మార్చేసింది. ఇప్పటికే ఆఫ్రికాలో 1,25,000 మందికి పైగా దీనిని వినియోగిస్తుండగా, జెనరిక్ అనుమతితో ఇది కోట్లాది మందికి అందుబాటులోకి రానుంది.ఏడాదికి కేవలం రెండు ఇంజెక్షన్లతోనే ఎందుకు పనిచేస్తుంది? అమెరికా ఖీణూ ఆమోదం ఎందుకు అంత ముఖ్యం? ఈ ఆమోదం ద్వారా అర్హత కలిగిన దేశాలకు సరసమైన ధరలో జెనరిక్ మందులను వేగంగా సరఫరా చేయడానికి డాక్టర్ రెడ్డీస్‌కు మార్గం సుగమమైంది. అక్టోబర్ 2024లో గిలియడ్ సైన్సెస్ నుంచి డాక్టర్ రెడ్డీస్ వాలంటరీ లైసెన్స్ పొందింది. సెప్టెంబర్ 2025లో యునిటెయిడ్, విట్స్ ఆర్.హెచ్.ఐ, క్లింటన్ హెల్త్ యాక్సెస్ ఇనిషియేటివ్ (జనూ×)లతో కలిసి ఔషధ అభివృద్ధి, రెగ్యులేటరీ ప్రక్రియలు, గ్లోబల్ యాక్సెస్ కోసం భాగస్వామ్యం కుదుర్చుకుంది.ఒక ఆరోగ్యకరమైన వ్యక్తి తనకు ఇంకా రాని వ్యాధిని నివారించడానికి రోజూ ఒక మాత్ర వేసుకోవడం మానసికంగా, ఆచరణాత్మకంగా చాలా కష్టమైన పని. కానీ, దాదాపు 100% సమర్థతతో పనిచేసే ఈ ఇంజెక్షన్‌ను ఏడాదికి రెండే సార్లు తీసుకోవాల్సి రావడం హెచ్ఐవీ నివారణ విధానాన్ని పూర్తిగా మార్చేసింది. ఇప్పటికే ఆఫ్రికాలో 1,25,000 మందికి పైగా దీనిని వినియోగిస్తుండగా, జెనరిక్ అనుమతితో ఇది కోట్లాది మందికి అందుబాటులోకి రానుంది.ఏడాదికి కేవలం రెండు ఇంజెక్షన్లతోనే ఎందుకు పనిచేస్తుంది? ?నెమ్మదిగా విడుదలవ్వడం: ఈ ఇంజెక్షన్‌ను చర్మం కింద కొవ్వు పొరల్లోకి ఇస్తారు.రక్తంలో స్థిరమైన నిల్వ: ఇది శరీరంలో ఒక చిన్న డిపో (రిజర్వాయర్) లాగా ఏర్పడి, 6 నెలల పాటు చాలా నెమ్మదిగా, స్థిరమైన మోతాదులో రక్తంలోకి విడుదలవుతూ ఉంటుంది.ఈ



విధంగా శరీరంలో ఎల్లప్పుడూ ఔషధ స్థాయిలు సరిపడా ఉండటం వల్ల, లైంగిక సంబంధం ద్వారా శరీరంలోకి ప్రవేశించే ఏ హెచ్ఐవీ వైరస్ అయినా వెంటనే నాశనమైపోతుంది.క్లుప్తంగా చెప్పాలంటే: వైరస్ శరీరంలోకి ప్రవేశించినా, దానికి అవసరమైన రక్షణ కవచాన్ని (క్యాప్సిడ్‌ను) దెబ్బతీసి, అది తన ప్రతిరూపాలను సృష్టించుకోకుండా శాశ్వతంగా ఆపేస్తుంది .ఏడాదికి రెండుసార్లు ఇచ్చే ఇంజెక్షన్ఎలా ఉపయోగపడుతుంది?హెచ్ఐవీ రాకుండా ముందుజాగ్రత్తగా వాడే విధానాని• PrEP (Pre-Exposure Prophylaxis) అంటారు. సాధారణంగా రోజూ మాత్రల రూపంలో ూతీజూ తీసుకుంటారు. కానీ రోజూ మాత్ర వేసుకోవడంలో జీవనశైలి సమస్యలు, ప్రైవసీ లోపించడం, మందులు మర్చిపోవడం వంటి ఎన్నో అడ్డంకులు ఉంటాయి.లెనాకాపావిర్ ఇంజెక్షన్ ఈ సమస్యలను తొలగిస్తుంది.?తక్కువ మోతాదులు: రోజూ మాత్రలు మింగే అవసరం లేకుండా, సంవత్సరానికి కేవలం రెండు ఇంజెక్షన్లు తీసుకుంటేసరిపోతుంది.సౌలభ్యం: రోజువారీ మందుల సమయపాలన పాటించలేని వారికి ఇది ఎంతో సులభమైన ప్రత్యామ్నాయం.మరింత గోప్యత: ఇంట్లో హెచ్ఐవీ నివారణ మాత్రలు పెట్టుకోవడం ఇష్టంలేని వారికి లేదా సమాజం ఏమనుకుంటుందోనన్న భయం (ూఅస్త్రమ్ఞ) ఉన్నవారికి ఇది పూర్తి ప్రైవసీని ఇస్తుంది.సరసమైన ధర: పేద, మధ్యతరగతి దేశాల్లో ఏడాదికి కేవలం ఴ40 (3,800 రూపాయలు)కే లభించడం వల్ల అందరికీ అందుబాటులో కివస్తుంది .ముఖ్య గమనిక లెనాకాపావిర్ ఇంజెక్షన్ తీసుకునే ముందు, అలాగే ప్రతి తదుపరి ఇంజెక్షన్ తీసుకునే ముందు కూడా వ్యక్తికి హెచ్ఐవీ నెగెటివ్ అని నిర్ధారణ కావాలి. హెచ్ఐవీ పాజిటివ్ ఉన్నవారు దీన్ని నివారణ మోతాదులో తీసుకోకూడదు, దానికి ప్రత్యేక చికిత్సా విధానం ఉంటుంది. ఇది కేవలం హెచ్ఐవీ-1 నివారణకు మాత్రమే పనిచేస్తుంది. ఇతర లైంగిక సంక్రమణ వ్యాధులను (ూ×ం - ఉదాహరణకు సిఫిలిస్, గనేరియా వంటివి) అడ్డుకోదు. కాబట్టి సాధారణ రక్షణ పద్ధతులు కూడా అవసరమే.

కూకట్పల్లి కే పీ హెచ్ బి కాలనీలో రోడ్డును మింగేసిన దుకాణాలు!

అంబులెన్స్ వెళ్లేందుకూ దారిలేదు.. అధికారుల ఫిర్యాదుల పరిష్కారంపై ప్రజల ఆగ్రహం

18 అడుగుల రహదారిలో సగం ఆక్రమణ.. గ్రీన్ తెరలతో రాకపోకలకు అడ్డంకి

నారాయణ కాలేజీ, పాఠశాల ఉన్నా పట్టించుకోని అధికారులు?

అర్ధరాత్రి వరకు గుంపులు.. మద్యం సేవిస్తూ గొడవలు చేస్తున్నారంటూ స్థానికుల ఆరోపణలు







కూకట్పల్లి, నవంబర్ 05(మీడియా టుడే ప్రతినిధి) కట్పల్లి జే ఎన్ టీ యూ నుండి ప్రగతి నగర్ వెళ్ళే ప్రధాన రహదారి పై విశాల్ మార్ట్ సమీపంలో చిన్న చిన్న దుకాణాల ఏర్పాటు చేయడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 18 అడుగుల వెడల్పు ఉన్న రహదారిలో ఇప్పటికే కొంత భాగాన్ని దుకాణాలు ఆక్రమించగా.. మిగిలిన మార్గాన్ని సైతం గ్రీన్ తెరలతో మూసివేయడంతో రాకపోకలు మరింత కష్టంగా మారాయని చెబుతున్నారు. రోడ్డుపైనే టీ దుకాణాలు, తాటి బెల్లం కాఫీ స్టోర్ ఏర్పాటు చేయడంతో పాదచారులు నడిచేందుకు కూడా స్థలం లేకుండా పోయిందని వాపోతున్నారు. విద్యుత్ స్తంభం సైతం దుకాణం పరిధిలోకి వచ్చేలా పరిస్థితి ఉందని ఆరోపిస్తున్నారు.

అంబులెన్స్, ఫైర్ అనే వాహనాలు ఎలా వెళ్లాలి?

ఈ మార్గంలో అత్యవసర పరిస్థితులు తలెత్తితే అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు వెళ్లేందుకు కూడా తగినంత స్థలం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమీపంలో నారాయణ కాలేజీ, పాఠశాల ఉండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అగ్నిప్రమాదం లేదా ఇతర అత్యవసర ఘటన జరిగితే పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. రహదారిపై సిగరెట్లు తాగుతూ తిరిగేవారి కారణంగా విద్యార్థులకు, ముఖ్యంగా రాకపోకలు సాగించే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు.

పార్కింగ్ లేకున్నా రోడ్డుపైనే దుకాణాలు?

విశాల్ మార్ట్‌కు పార్కింగ్ సదుపాయం లేకున్న పార్కింగ్ కోసం ఉన్న కొంచెము ప్రాంతాన్ని దుకాణాలకు అద్దెకు ఇస్తున్నారంటూ స్థానికులుఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాటి బెల్లం కాఫీ స్టోర్ సహా ఇతర దుకాణాలు రహదారిని ఆక్రమించడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని చెబుతున్నారు. రహదారి ప్రజల రాకపోకల కోసమా.. లేక దుకాణాల నిర్వహణ కోసమా అని ప్రశ్నిస్తున్నారు.

ఫిర్యాదు చేసినా పరిష్కారం ఏదీ?

ఈ సమస్యపై ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ.. సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆక్రమణలు ఉన్న ప్రాంతాన్ని పరిశీలించకుండా, పక్క రహదారి ఫొటోను జతచేసి ఫిర్యాదును పరిష్కరించినట్లు ముగించారని వాపోతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించకుండా ఫిర్యాదులను ఎలా మూసివేస్తారని ప్రశ్నిస్తున్నారు.

అర్ధరాత్రి వరకు హడావుడి.. నిద్రలేని స్థానికులు

దుకాణాలు 24 గంటల పాటు తెరిచి ఉండటంతో అర్ధరాత్రి వేళల్లోనూ జనాలు గుంపులుగా చేరుతున్నారని, రహదారిపైనే మద్యం సేవిస్తూ గొడవలకు దిగుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రశాంతంగా నిద్రపోలేకపోతున్నామని, రాత్రివేళల్లో భద్రతపై ఆందోళన నెలకొందని చెబుతున్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న ఆక్రమణలను తొలగించాలని, రహదారిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అత్యవసర వాహనాలు వెళ్లేందుకు మార్గం ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, రాత్రివేళల్లో జరుగుతున్నట్లు చెబుతున్న హడావుడి, గొడవలపై పోలీసులు దృష్టి సారించాలని కోరుతున్నారు. అధికారులు ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మల్లంపల్లి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

మంత్రి సీతక్క చొరవతో మండల రూపురేఖల్లో మార్పులు



జేడీ మల్లంపల్లి, నవంబర్ 5 (మీడియా టుడే): ములుగు జిల్లాలో నూతనంగా ఏర్పాటైన జేడీ మల్లంపల్లి మండలం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ప్రత్యేక చొరవతో మండలంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మల్లంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు కుసుమ సునీత తెలిపారు.మల్లంపల్లి ప్రాంత ప్రజల దశాబ్దకాల ఆకాంక్ష మేరకు ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయడంతో పాటు దివంగత మాజీ జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ సేవలను గుర్తిస్తూ ఆయన కుమారుడి పేరుతో జేడీ మల్లంపల్లిగా నామకరణం చేయడం అభినందనీ యమన్నారు .పనుల జాతరలో భాగంగా జిల్లాలో రూ.32.41 కోట్లతో 689 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయగా, మల్లంపల్లి మండలంలోని పలు గ్రామాల్లో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, సైడ్ కాల్వలు, కూరగాయల మార్కెట్లు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం వంటి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్, మహిళా శక్తి ఉపాధి భరోసా కింద కూడా పలు పనులు మంజూరయ్యాయని తెలిపారు.మండల ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రామప్ప నీటిని డీఫ్లోరైడేషన్ ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసి మల్లంపల్లితో పాటు ములుగు, వెంకటాపురం, గోవిందరావుపేట మండలాలకు సురక్షిత తాగునీరు అందించేందుకు చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. గోదావరి నీటిని రామప్పకు తరలించే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉందన్నారు.రాంచంద్రాపురంలో నిర్వహించిన ప్రజా దర్బార్ ద్వారా దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న 10,600 ఎకరాల భూముల పట్టాల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. మాట ఇస్తే మడమ తిప్పని నాయకురాలిగా సీతక్క ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని మండల సాధన సమితి నాయకులు పేర్కొన్నారు.

రోడ్డుపై వరి ధాన్యం ఆరి పోయావద్దు

సైదాపూర్ ఎస్సై కొప్పుల స్వాతి

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిది వైష్ణవ్ నవంబర్ 5



సైదాపూర్ మండలంలోని పలు గ్రామాలలో రైతులు రోడ్లపైధాన్యంఆరబోయెద్దని ఎస్సై కొప్పుల స్వాతి అన్నారు. ఈ సందర్భం గా ఎస్ఐ మాట్లాడుతూ రైతులు ధాన్యం రోడ్లపై ఆరబోస్తుండటంతో ప్రమాదాలు చో టుచేసుకుంటున్నాయన్నారు.రైతులువ్యవసాయ ఉత్పత్తులను ఆరబోయడానికి రోడ్లనువినియోగించుకుంటున్నారు. వరి ధాన్యం, జొన్న, మొక్కజొన్న పంటలను ఆరబోయడానికిసమీపంలో నిరోడ్డనుకల్లాలుగా వాడుకుంటున్నారు. ఉదయంఆరబోసినధాన్యాన్నిసాయంత్రం కుప్పలు చేసి రాత్రిళ్లు అక్కడే ప్రమాదాలబారిన ఉంచుతున్నారు. రాత్రి సమయంలో కుప్పలు గమ, నించకపోవడంతో వాహనదారులు పడుతున్నారన్నారు మండలంలోని దుద్దనపల్లి, ఎక్లాస్పూర్, సోమరం, వెన్నంపల్లి, జాగిరిపల్లి, రామచంద్రాపూర్, గొడిశాల, రాములపల్లె. ఎలాబోతారం. ఆకునూర్, శివరాం పల్లె, పెరిక పల్లి, రాయికల్, గ్రామాలలో ధాన్యంకుప్పలురోడ్లపైఆరబోస్తున్నారు. ధాన్యం ఆరబోయకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు అవగాహన కల్పించాలని వాహన దారులు, ప్రయాణికు లు పోలీసులను కోరుతున్నారు.

రజక సంఘ భవన నిర్మాణానికి సహకారం అందిస్తా

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ

వర్ధన్నపేట, నవంబర్ 5, మీడియా టుడే



వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి గ్రామంలో రజక సంఘ భవన నిర్మాణానికి అవసరమైన సహకారం అందిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు.గ్రామంలో రజక సంఘ భవన నిర్మాణానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించి, భవన నిర్మాణానికి సహకారం అందించాలని కోరుతూ రజక సంఘం ప్రతినిధులు బుధవారం హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాగరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కాంటెస్ట్ సర్పంచ్ బిర్రు మౌనిక రాజు గ్రామంలో రజక సంఘ భవన నిర్మాణం, ఎల్లమ్మ గుడి అభివృద్ధి పనులు, సంఘ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రజక సంఘ సభ్యులందరికీ ఉపయోగపడేలా భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.సంఘ ప్రతినిధుల వినతిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమస్యలను పరిశీలించి, భవన నిర్మాణానికి తగిన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దమనిషి ఆరెల్లి యాకయ్య, చాగంటి కుమారస్వామి, ఆరెల్లి వీరస్వామి, కాంబోజు యాకయ్య, ఆరెల్లి యాదగిరి, ఆరెల్లి కొమురయ్య, కాంబోజు సాయిలు, ఆరెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డికి ఘన సన్మానం

శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్

వర్ధన్నపేట నవంబర్ 5, మీడియా టుడే



వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన అబ్బిడి రాజిరెడ్డి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఘనంగా సన్మానించారు. పార్టీ మండల, డివిజన్ అధ్యక్షుల సమక్షంలో రాజిరెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ అబ్బిడి రాజిరెడ్డి పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం సంతోషకరమని అన్నారు. రైతుల సంక్షేమానికి, సహకార రంగ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. ఈ పదవి ద్వారా మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలు చేపట్టి మంచి గుర్తింపు పొందాలని అభిలషించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల అధ్యక్షులు పోశాల వెంకన్న, ఇస్లావత్ సావిత్రి, దాడి శివ, ఇండ్ల రవికుమార్, డివిజన్ అధ్యక్షులు జన్ను అరుణాకర్, సయ్యద్ ఇంతియాజ్, మాడుగుల రాజ్ కుమార్, అశోక్, మహమ్మద్ జానీ, పసునూరి శ్రవణ్, కాంగ్రెస్ నాయకులు మన్నె బాబురావు, ఎల్గొండ ప్రవీణ్, గోదాసి చిన్న, కిన్నెర రవి, మంద సన్నీ, షేక్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డి

ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యత, భక్తిభావాన్ని పెంపొందిస్తాయి -- పారిజాత నర్సింహారెడ్డి



సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 05 న్యూస్:, మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం సార్లరావులపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ ప్రాణప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి విశేష కృషి చేసిన గ్రామ సర్పంచ్ శ్రీ విస్లవత్ శ్రీను నాయక్‌ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో ఎంతో సుందరంగా ఆలయాన్ని నిర్మించడం అభినందనీయమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఆలయాల నిర్మాణం ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సామాజిక స్ఫూర్తిని పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాణా ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్ గౌడ్, సర్పంచ్ వెంకట్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను పరిశీలించిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, నవంబర్ 05 (మీడియా టుడే):



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈవీఎం (జుఎవీ) గోదాంను గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నెలవారీ తనిఖీల్లో భాగంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరుతో పాటు, ప్రాంగణంలోని భద్రతా ఏర్పాట్లను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు.అనంతరం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. విధుల నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు లేదా సమస్యలు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం గోదాం భద్రత అత్యంత కీలకమైనదని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 24 గంటల పాటు నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్, రోడ్లు-భవనాల (=ఒదీ) శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు చట్టసభలో రిజర్వేషన్ కై పోరాడుదాం

బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ, నవంబర్ 5 (మీడియా టుడే)



బీసీలకు చట్టసభలలో జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో ఎన్ఎస్పి అతిథి గృహంలో బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని గత ఎంతో కాలంగా ఉద్యమం చేస్తున్నప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను ఓటు పరంగా నే వాడుకుంటున్నాయి తప్ప బీసీలకు రాజకీయంగా లబ్ధి పొందే ప్రయత్నం చెయ్యకపోవడం సిగ్గుచేటని అన్నారు. బీసీలను రాజకీయంగా ఎదగకుండా అనేక రాజకీయ పార్టీలు కుట్ర పన్నుతున్నాయని, ఆ కుట్రను బీసీలు గమనించి ఆ పార్టీలకు బుద్ధి చెప్పాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీసీలు సంఘటితమై ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తే రిజర్వేషన్లు సాధించడం పెద్ద కష్టమేమి కాదని, రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీసీలు ఇకనైనా తమ జెండాలను పక్కనపెట్టి మన హక్కుల కోసం పోరాటం చేయకపోతే భవిష్యత్తు బీసీ తరాలు తీవ్ర ఇబ్బందులు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ బీసీ జేఏసీ కన్వీనర్ దాసరాజు జయరాజ్, జిల్లా నాయకులు నాయిని భాస్కర్, పట్టణ నాయకులు ఉపేందర్, పట్టణ కన్వీనర్ రమేష్, పట్టణ కోకన్వీనర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 7న జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలి- బొలుగుల

మీడియా టుడే వలిగొండ నవంబర్ : 05



తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఈనెల 7వ తేదీన వలిగొండ మండలం కేంద్రం నుండి వెళుతున్న సందర్భంగా మండలంలోని బీసీలు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షులు బొలుగుల నరసింహ కోరారు. గురువారం మండల కేంద్రంలో పాదయాత్ర కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన మాట్లాడుతూ బీసీలంతా ఐక్యంగా పోరాడి రాజ్యాధికార దిశగా సాగాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీలను అణగదొక్కుతూ కొద్దిమంది ఉన్నత వర్గం వారు రాజ్యాలనేలుతూ బీసీలను ఓటు బ్యాంకు గానే చూస్తూ అవమాన పరుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలంతా ఏకతాటిపై నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, బిసి రాజ్యాధికారం కోసం ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గొలుసుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ రమేష్, వలిగొండ టిప్పర్ అసోసియేషన్ నాయకులు గండికోట శ్రీశైలం, పల్లపు శ్రీశైలం, గండికోట రాజశేఖర్, గండికోట రాజు, ఓర్సు కనకసారయ్య, దుంప శ్రీను, ఓర్సు చందు, దండ్ల వెంకటేశం, దుంప రమేష్, పీట్ల ఐలేష్, దుంప సారయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభం

రైతులకు మద్దతు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యం

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.




సూర్యాపేట, నవంబర్ 05. మీడియా టుడే: సూర్యాపేట మండలం బాలెంల గ్రామంలో సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ.. రైతులు కష్టపడి పండించిన పత్తికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర అందించడమే లక్ష్యంగా సీసీఐ ద్వారా కొనుగోళ్లు చేపడు తున్నట్లు తెలిపారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పత్తిని సిద్ధం చేసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని తమ పంటకు గిట్టుబాటు ధర పొందాలని కోరారు. బాలెంల గ్రామంలో సీసీఐ పత్తి కొనుగోళ్లు ప్రారంభం కావడంతో పరిసర గ్రామాల పత్తి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుందని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి యండి ఫసియోద్దీన్ ముక్రం, మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు అనంతుల శ్యాంప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, సీసీఐ బయ్యర్ అమిత్, గ్రామ సర్పంచ్ గాలి నగేష్, ఉప సర్పంచ్ బుచ్చి రాములు, మాజీ సర్పంచ్ రామసాని రమేష్, మామిడి మల్లయ్య, వార్డు సభ్యులు సరిపెల్లి మధు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పడిదల రాము, పల్స మధు, ఇంద్రకంటి పరమేష్, షేక్ రహీం, కోడి కిరణ్, పిల్లల నాగరాజు, మిల్లు నిర్వాహకులు మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంగళబస్తీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి -- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, నవంబర్ 05 (మీడియా టుడే ప్రతినిధి)

కూకట్‌పల్లి మంగళబస్తీలో డ్రైనేజీ పైప్‌లైన్ లీకేజీ సమస్యతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పాత పైప్‌లైన్ స్థానంలో నూతన పైప్‌లైన్ నిర్మాణం చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని, పనులను తక్షణమే ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, వాటర్ వర్క్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పరిశోధనను విమర్శనాత్మక మూల్యాంకనంతో నిర్ణయిస్తారు

గీతం ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న ఐసర్ ప్రొఫెసర్ డాక్టర్ ఫిలోస్ కోషి



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, నవంబర్ 5 : ఒక పరిశోధన యొక్క శాస్త్రీయ స్వభావం కేవలం దాని విషయ వస్తువు ద్వారానే కాకుండా, దాని పరిశోధన, పరీక్ష, విమర్శనాత్మక మూల్యాంకనం, జ్ఞానాన్వేషణ పద్ధతుల ద్వారా నిర్ణయిస్తారని ఐఐఎస్ఈఆర్ (ఐసర్) మొహాలీ, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగం, తత్వశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఫిలోస్ కోషి అన్నారు. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ కు చెందిన అనువర్తిత మనస్తత్వశాస్త్రం (అప్లైడ్ సైకాలజీ) విభాగం 'విజ్ఞాన శాస్త్రాన్ని శాస్త్రీయంగా మార్చేది ఏమిటి? మారుతున్న పద్ధతులు, వాస్తవికత భావనలు' అనే అంశంపై గురువారం ఆతిథ్య ఉపన్యాసం నిర్వహించింది. తత్వశాస్త్రం, తర్కం, శాస్త్రీయ పరిశోధన, మనస్తత్వ శాస్త్రంపై ఒక అంతర్ విభాగ దృక్పథాన్ని అందిస్తూ, డాక్టర్ కోషి శాస్త్రీయ తార్కికత యొక్క పునాదులను, శాస్త్రీయ పద్ధతుల యొక్క పరిణామ స్వభావాన్ని అన్వేషించారు. ఆయన పరికల్పనా-అవరోహణ నమూనా, కార్ల్ పాపర్ యొక్క మిథ్యావాద సిద్ధాంతం, డ్యూహెమ్-క్వైన్ సిద్ధాంతం, థామస్ కూన్ యొక్క శాస్త్రీయ మార్పు సిద్ధాంతంతో సహా కీలకమైన తాత్విక చట్రాలను చర్చించారు. ఈ సమావేశం శాస్త్రీయ హేతుబద్ధత, పరికల్పన పరీక్ష, నిర్ధారణ, మిథ్యావాదయోగ్యత, శాస్త్రీయ సిద్ధాంతాలను మూల్యాంకనం చేయడంలో ఎదురయ్యే సవాళ్లపై విలువైన అంతర్దృష్టులను అందించింది. శాస్త్రీయ జ్ఞానం ఎలా అభివృద్ధి చెందుతుంది, వాస్తవికత గురించిన భావనలు ఎలా పరిణామం చెందుతాయి అనే దానిపై విమర్శనాత్మకంగా ఆలోచించమని ఇందులో పాల్గొన్నవారిని ప్రోత్సహించింది. ఈ కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రిచా శర్మ అధ్యక్షత వహించారు. ఆమె సభికులకు స్వాగతం పలికి, తన ప్రారంభోపన్యాసంతో కార్యక్రమ నేపథ్యాన్ని వివరించారు. తన ముగింపు ప్రసంగంలో, డాక్టర్ కోషి పంచుకున్న లోతైన జ్ఞానాన్ని ఆమె ప్రశంసించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నవ్య వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ సమావేశం, విజ్ఞానశాస్త్ర తత్వశాస్త్రం, ఆచరణపై విభిన్న రంగాల మధ్య సంభాషణను ప్రోత్సహించడానికి, విమర్శనాత్మక దృక్పథాలను బలోపేతం చేయడానికి ఒక అర్థవంతమైన విద్యా వేదికగా ఉపయోగపడింది.

సర్లరావుపల్లిలో వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో । రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 05

న్యూస్:, మహేశ్వరం నియోజకవర్గం, కందుకూరు మండలం సర్లరావుపల్లి గ్రామంలో సర్పంచ్ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలకు శాంతి, సౌభాగ్యాలు చేకూరుతాయని, ప్రజల మధ్య సోదరభావం, ఐక్యత, సామరస్యం మరింత బలపడతాయని పేర్కొన్నారు. శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా



నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లాలో మాతృ మరణాల నివారణకు పకడ్బందీ చర్యలు

జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుధీర - హైరిస్క్ గర్భిణులను ముందస్తుగా గుర్తించి మెరుగైన వైద్యం అందించాలి

ప్రతి గర్భిణీని 12 వారాల్లోపు 100% నమోదు చేయాలి - కామారెడ్డిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం



కామారెడ్డి, నవంబర్ 05(మీడియా టుడే): జిల్లాలో మాతృ మరణాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి, వారికి తగిన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ (ఎంసీహెచ్) డాక్టర్ సుధీర స్పష్టం చేశారు. గురువారం కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో హైరిస్క్ గర్భిణుల గుర్తింపు, నమోదు, సురక్షిత ప్రసవాలపై వైద్యాధికారులు, సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (ణవీనూ) డాక్టర్ వెంకటి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధీర ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు.సమన్వయంతోనే లక్ష్య సాధన:ఈ సందర్భంగా డాక్టర్ సుధీర మాట్లాడుతూ.. వైద్యాధికారుల నుంచి ఆశా కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఒక్క మాతృ మరణం కూడా సంభవించకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి గర్భిణీని గర్భధారణ జరిగిన 12 వారాల్లోపు వంద శాతం నమోదు చేయాలన్నారు. వారికి ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందజేస్తూ, కనీసం తొమ్మిది వైద్య పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.హైరిస్క్ గర్భిణుల గుర్తింపు - ప్రత్యేక పర్యవేక్షణ:రక్తహీనత, అధిక రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, సికిల్ సెల్ రక్తహీనత మరియు గతంలో పలుమార్లు గర్భం దాల్చిన వారిని హైరిస్క్ గర్భిణులుగా గుర్తించి వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ప్రసవానికి ముందే తగిన ప్రణాళిక సిద్ధం చేసి, అన్ని వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమిష్టి కృషితోనే సాధ్యం:డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటి మాట్లాడుతూ.. కామారెడ్డిని "మాతృ మరణాలు లేని జిల్లాగా" తీర్చిదిద్దడమే లక్ష్యంగా అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమంలో శిశు వైద్య నిపుణులు డాక్టర్ శిరీష, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సురేఖ, ఆర్మన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డాక్టర్ సంతోషి, డాక్టర్ శర్వాణి పాల్గొని పలు కీలక వైద్య అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (ూఒజ) వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఎంపీహెచ్ఏ (మహిళా) కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీగా అర్హత కలిగిన నాయకుడిని ఎన్నుకోవాలి

- ఎర్ర నవీన్ కుమార్ - అమీర్‌పేట్‌లో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కార్యక్రమం

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 05 న్యూస్:

మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని అమీర్‌పేట్ గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నూతన ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) ఆదేశాల మేరకు శ్రీ వాసవి గ్లోబల్ స్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా ఉమెన్స్ రైట్స్ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎర్ర నవీన్ కుమార్ మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, వారి హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న నాయకుడు సామ రామ్మోహన్ రెడ్డి అని కొనియాడారు. పట్టభద్రుల గొంతుకగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోని అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా నమోదైన వారు సైతం ప్రస్తుత ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఫారం-18 ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరాన్ని సంబంధిత అధికారుల వద్ద



నిర్ధారించుకోవాలని సూచించారు.ఓటరు నమోదుకు అవసరమైన విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ తదితర పత్రాలను సిద్ధం చేసుకొని, నిర్దిష్ట గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం తమ పేర్లు ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని తెలిపారు.అనంతరం శ్రీ వాసవి గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించి, వారంతా తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రతి పట్టభద్రుడి ఓటు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఈ సమాచారాన్ని ఇతర పట్టభద్రులకు కూడా చేరవేయాలని ఎర్ర నవీన్ కుమార్ కోరారు.

హైకోర్టును ఆశ్రయించిన రైతు

రూ.2 లక్షలకు పైగా పంట రుణాలున్న రైతులకు రుణమాఫీ ఎప్పుడు?

రెండు వారాల్లో కౌంటర్ దాఖలుకు ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, నవంబర్ 05: తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక పంట రుణమాఫీ పథకం-2024 అమలులో రూ. 2 లక్షలకు పైగా రుణ బకాయిలున్న రైతులకు ఎదురవుతున్న సమస్యపై ఎదురవుతున్న తీవ్ర నిర్లక్ష్యంపై హైకోర్టు స్పందించింది. మెదక్ పట్టణానికి చెందిన రైతు బానప్పగారి మంగ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై విచారణ జరిపిన గౌరవ హైకోర్టు, ప్రతివాదులైన ప్రభుత్వ అధికారులకు 2 వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను నవంబర్ 17, 2026కి వాయిదా 7వేసింది. రైతు తరఫున న్యాయవాది శ్రీ రాయచూరి హరి రోహిత్ సింగ్ వాదనలు వినిపించారు.రూ. 2 లక్షలకు పైగా రుణం ఉండి, అదనపు మొత్తం చెల్లించినా మాఫీ వర్తింపజేయకపోవడాన్ని సవాల్ చేసిన మెదక్ రైతు బానప్పగారి మంగ.పోర్టల్ సాంకేతిక లోపాలు, ప్రభుత్వ ఆదేశాల పేరిట రైతులను ఇబ్బంది పెట్టడంపై హైకోర్టులో పిటిషన్. జీ.ఓ. ఆర్టి.నెంబర్ .567, తేదీ 15.07. 2024లోని క్లాజ్ 4.11 ప్రకారం పంట రుణ బకాయిలు రూ. 2 లక్షలకు మించి ఉన్న అదనపు మొత్తాన్ని చెల్లించిన రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ వర్తించాల్సి ఉంది. అయితే, అదనపు బకాయిలను చెల్లించి నప్పటికీ పలువురు రైతులకు రుణమాఫీ అందని సమస్య నెలకొంది.ఈ నేపథ్యంలో మంగ తన రుణ ఖాతాలో 09.12.2023 నాటికి ఉన్న రూ. 2,13,730 బకాయిలో, రూ. 2 లక్షలకు మించిన మొత్తాన్ని చెల్లించాల్సి ఉండగా, అంతకంటే ఎక్కువగా రూ. 23,000 చెల్లించారు. అయినప్పటికీ రూ. 2 లక్షల రుణమాఫీ ఇప్పటివరకు ఆమె ఖాతాలో జమ కాలేదు.¬× ద్వారా పొందిన అధికారిక సమాచారంలో ఆమె రుణ ఖాతా రుణమాఫీకి అర్హమైనదిగా, ఎలాంటి అభ్యంతరాలు లేనిదిగా, రూ. 2 లక్షలు ప్రాసెస్ చేయాల్సి ఉన్నట్లు వ్యవసాయ శాఖ పోర్టల్‌లో నమోదైనట్లు వెల్లడైంది. అయినప్పటికీ పోర్టల్ డేటా ఫ్రీజ్ కావడం, ప్రభుత్వ ఆదేశాలు రావాల్సి ఉండటాన్ని అధికారులు కారణాలుగా పేర్కొన్నారు.ఈ అంశంపై దాఖలైన జ్యో. చీశీ. 37296/2026 విచారణ సందర్భంగా ప్రతివాదులు రెండు వారాల్లో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 17, 2026కు వాయిదా వేసింది.ఈ కేసును వాదిస్తున్న ప్రముఖ న్యాయవాది రాయచూరు హరి రోహిత్ సింగ్ మాట్లాడుతూ:"ప్రభుత్వం ఇచ్చిన జీ.ఓ. నిబంధనల ప్రకారం అదనపు మొత్తం చెల్లించినప్పటికీ, పోర్టల్ సమస్యలు మరియు అధికారుల తాత్సారం వల్ల రైతులకు మాఫీ రాకపోవడం బాధాకరం. ఇది రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14, 21 మరియు 300 ఏ లకు విరుద్ధం. అర్హులైన రైతుల హక్కుల పరిరక్షణ కోసం మేము న్యాయపోరాటం చేస్తున్నాము. నవంబర్ 17న విచారణకు రానున్న ఈ కేస్‌లో రైతుకు పూర్తి న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉంది." అని తెలిపారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం: ఎమ్మెల్యే మసీద్ హుస్సేన్



జగిత్యాల మీడియా టుడే -నవంబర్ 5


జగిత్యాలలో ఉర్దూ మీడియం పదో తరగతి విద్యార్థులకు ఉచిత గైడ్స్ పంపిణీ -- 150 మంది డిగ్రీ విద్యార్థులకు పుస్తకాల కొనుగోలుకు ఆర్థిక సాయంవిద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నాంపల్లి ఎమ్మెల్యే మసీద్ హుస్సేన్ విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించడంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎంఐఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సలార్ ఈ మిలాద్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఉర్దూ మీడియం పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా గైడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జగిత్యాల ప్రజల ఓట్లతో గెలిచిన నాయకులు నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.రెండు పడవలపై ప్రయాణం చేసేవారు చివరకు రెండు పడవలనూ ముంచుతారంటూ స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఆయనపై పలు విమర్శలు చేశారు.ఇదిలా ఉండగా, జగిత్యాల మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన 150 మంది విద్యార్థినులు తమకు ప్రభుత్వం నుంచి పుస్తకాలు అందలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం సమర్పించారు. స్పందించిన మసీద్ హుస్సేన్ విద్యార్థినులకు అవసరమైన పుస్తకాల కొనుగోలుకు స్వయంగా డబ్బులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణానికి చెందిన ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు బచావో - దేశ్ బచావో కార్యక్రమాన్ని విజయవంతం

కాంగ్రెస్ శ్రేణులకు బండి రమేష్ అభినందనలు









కూకట్‌పల్లి, నవంబర్ 05 (మీడియా టుడే ప్రతినిధి)

ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు నిర్వహించిన 'ఓటు బచావో -- దేశ్ బచావో' కార్యక్రమాన్ని విజయవంతం చేసి తిరిగి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, సీనియర్ నాయకులకు అభినందనలు తెలుపుతూ గురువారం కూకట్‌పల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమదుర్గ భవన్‌లో సంబరాలు నిర్వహించారు.టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో బస్సుల ద్వారా తరలివెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగడం సంతోషకరమని పేర్కొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనాలని బండి రమేష్ పిలుపునిచ్చారు.



చిల్కానగర్-ఉప్పల్ రహదారిపై ఆక్రమణల రాజ్యం!

- రోడ్డుపైనే కూరగాయల సంత.. కుంచించుకుపోతున్న ప్రధాన రహదారి
- తోపుడు బండ్లతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం.. ప్రమాదం అంచున పాదచారులు
- వ్యాపారాలకు స్థానిక నాయకుడి అండ ఉందా? ఎవరి కనుసన్నల్లో ఈ వ్యవహారం?
- అనధికారిక వసూళ్ల ఆరోపణలు.. అధికారుల మౌనం వెనుక మర్మమేమిటి?
- జీహెచ్ఎంసీ అధికారుల పర్యవేక్షణ ఏది? ట్రాఫిక్ పోలీసుల చర్యలు ఎక్కడ?
- ఆక్రమణలు కనిపించడం లేదా? అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల నిలదీత

ఆధారాలు సిద్ధం.. తదుపరి కథనంలో పూర్తి వివరాలు!







మీడియా టుడే, మేడ్చల్ బ్యూరో

సురేష్ ఇడపాక,చిల్కానగర్, నవంబర్ 04:

చిల్కానగర్ నుంచి ఉప్పల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి కూరగాయల వ్యాపారాలు, తోపుడు బండ్లతో క్రమంగా మార్కెట్‌ను తలపిస్తోంది. ప్రజలు, వాహనదారులు ప్రయాణించాల్సిన ప్రధాన రహదారిపైనే వ్యాపారాలు విస్తరించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. రద్దీ సమయాల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, పాదచారులు ప్రమాదాల అంచున ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవడం లేదని వారు విమర్శిస్తున్నారు.

రోడ్డుపైనే కూరగాయల సంత.. ప్రయాణికులకు తప్పని తిప్పలు

చిల్కానగర్--ఉప్పల్ మార్గంలో పలుచోట్ల కూరగాయల వ్యాపారులు, తోపుడు బండ్లు రహదారిని ఆక్రమిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో రహదారి వెడల్పు తగ్గి వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతోందని, పాదచారులకు సైతం సురక్షితంగా నడిచే పరిస్థితి లేకుండా పోతోందని పేర్కొంటున్నారు.

వ్యాపారాల వెనుక స్థానిక నాయకుడి అండ ఉందా?

ప్రధాన రహదారిపై వ్యాపారాలు యథేచ్ఛగా కొనసాగుతున్న వ్యవహారం వెనుక ఓ స్థానిక నాయకుడి అండ ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. నిజంగానే ఎవరి కనుసన్నల్లో ఈ వ్యాపారాలు కొనసాగుతున్నాయి? ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? రాజకీయ పలుకుబడి అధికారుల విధులకు అడ్డంకిగా మారిందా? అని ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు.

అనధికారిక వసూళ్ల ఆరోపణలు. . తెరవెనుక ఉన్నదెవరు?

రహదారిపై వ్యాపారాలు నిర్వహించేందుకు కొందరి నుంచి అనధికారికంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని స్థానికులు అంటున్నారు. ఈ వసూళ్ల వెనుక ఎవరున్నారు? ఎవరి ప్రోత్సాహంతో ఈ వ్యవహారం కొనసాగుతోంది? ఆరోపణల్లో వాస్తవమెంత? అనే అంశాలపై విచారణ జరిపి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

జీహెచ్ఎంసీ అధికారుల పర్యవేక్షణ ఏది? ట్రాఫిక్ పోలీసుల చర్యలేవి?

రహదారులపై ఆక్రమణలను నియంత్రించాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులపై ఉందని స్థానికులు గుర్తుచేస్తున్నారు. ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరోవైపు ట్రాఫిక్ పోలీసులు రద్దీని నియంత్రించి వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్య కళ్లముందే కనిపిస్తున్నా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం ఎందుకు చూపలేకపోతున్నారని ప్రశ్నిస్తున్నారు.

ఆధారాలు సిద్ధం.. తదుపరి కథనంలో పూర్తి వివరాలు!

చిల్కానగర్--ఉప్పల్ రహదారిపై కొనసాగుతున్న వ్యాపారాలు, ఆక్రమణలు, వాటి వెనుక ఉన్న వ్యవహారానికి సంబంధించి పలు వివరాలు, ఆధారాలు అందుబాటులో ఉన్నాయి. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం పూర్తి వివరాలను వెల్లడించడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై తగిన చర్యలు లేకపోతే, తదుపరి కథనంలో అందుబాటులో ఉన్న ఆధారాలతో పాటు మరిన్ని వివరాలను వెలుగులోకి తీసుకురానున్నాం.

ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?

ప్రజలు సురక్షితంగా ప్రయాణించాల్సిన ప్రధాన రహదారులు వ్యాపారాలకు వేదికలుగా మారితే ప్రమాదాలకు బాధ్యత ఎవరు వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆక్రమణల వెనుక ఉన్నవారి పాత్రపై విచారణ ఎప్పుడు? ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా? రహదారిపై ఆక్రమణలను తొలగించి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపుతారా? అని స్థానికులు నిలదీస్తున్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

ఆలయ కమిటీ అధ్యక్షులు: పందిరి వెంకటరెడ్డి

నడిగూడెం, నవంబర్05. మీడియా టుడే;

స్థానిక శ్రీ శిరిడి సాయిబాబా మందిరములో 25వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం పంచామృతాలతో అభిషేక కార్యక్రమాలు అనంతరం బాబా వారికి పుష్పాలంకరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బాబా వారిని దర్శించుకుని ఆయన కృపకు పాత్రులయ్యారు. భజనలు, సత్సంగం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్ హాజరయ్యారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరికి జీవితంలో ఆధ్యాత్మికత ఒక భాగం అని పేర్కొన్నారు. రెండు రోజులపాటు ఎంతో ఘనంగా వార్షికోత్సవ వేడుకలను నిర్వహించిన కమిటీ సభ్యులను వారు అభినందించారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తాము అన్ని రకాలుగా సహకరిస్తామని పేర్కొన్నారు. వారిని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. దాతలను వారు అభినంది ంచారు. వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన దాతలను కమిటీ సభ్యులు సన్మానించారు. తీర్థప్రసాదాల



వినియోగం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ ఎంతో నిష్టతో అభిషేకాలు, పుష్పాలంకరణ ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పందిరి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చిలుకూరు సాయి గ్రామర్ స్కూల్‌లో దామోదర దీపోత్సవం

చిలుకూరు,నవంబర్ 5 మీడియా టుడే



పవిత్ర దామోదర మాసం సందర్భంగా స్థానిక చిలుకూరు సాయి గ్రామర్ స్కూల్‌లో విద్యార్థులు ఇస్కాన్ సంస్థ సభ్యురాలు బోనగిరి హైమ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో దామోదర దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీ దామోదరుడి (శ్రీకృష్ణుడు) చిత్రపటం ఎదుట విద్యార్థులందరూ నేతి దీపాలు వెలిగించి, దామోదర అష్టకం పఠిస్తూ భక్తితో హారతులు సమర్పించారు.?ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గవిని.ఆంజనేయులు మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువల పట్ల విద్యార్థులకు చిన్నతనం నుంచే అవగాహన కల్పించేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దామోదర మాసంలో దీపదానం చేయడం వల్ల జీవితంలో అజ్ఞానం తొలగి, సద్బుద్ధి, విజ్ఞానం లభిస్తాయని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లు దీప్తి, ఉమా, అనూష, అరుణ, ఇందిరా, ఇందు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

బిఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు :అనంతుల ఆంజనేయులు.

నడిగూడెం, నవంబర్05. మీడియా టుడే:



గద్దనెక్కటానికి ఈ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కాక రేషన్ డీలర్లను పట్టించుకునే పరిస్థితి లేదని పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డి ఆ శాఖను 600 కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని నాడు కేసీఆర్ గారు రేషన్ డీలర్లకు 140 రూపాయల కమిషన్ పెంచితే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 300 రూపాయల కమిషన్ పెంచుతామని నెలకు 5000 రూపాయల గౌరవ వేతనం ఇస్తామని నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మినీ మార్కెట్లు ఏర్పాటు చేస్తామని చెప్పి ప్రభుత్వంలోకి వచ్చాక వారిని పట్టించుకునే పరిస్థితి లేదని ఇకనైనా రేషన్ డీలర్లకు 300 రూపాయల కమిషన్ ఇచ్చి గౌరవ వేతనం నెలకు 5000 రూపాయలు ఇచ్చి నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మినీ మార్కెట్లు ఏర్పాటు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని మండల బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు అన్నారు

నల్గొండలో 15న జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి బైక్ ర్యాలీ సందర్భంగా సిర్పంగి స్వామి పిలుపు



మీడియా టుడే వలిగొండ నవంబర్ : 05

నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏఐకేఎస్ అఖిలభారత 36వ జాతీయ మహాసభల సందర్భంగా నవంబర్ 15న నల్గొండ జిల్లా కేంద్రంలో ఎన్జీ కళాశాల మైదానంలో జరుగు భారీ బహిరంగ సభలో రైతులు వ్యవసాయ కార్మికులు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు.మంగళవారం వలిగొండ మండల కేంద్రంలో మహాసభల జయప్రదం కోరుతూ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15న నల్గొండ జిల్లా కేంద్రం ఎన్జీ కళాశాల మైదానంలో జాతీయ 36వ మహాసభల సందర్భంగా భారీ బహిరంగ సభను లక్షలాది మందితో నిర్వహించడం జరుగుతుందని ఈ బహిరంగ సభకు ఏఐకేఎస్ జాతీయ నాయకత్వం వివిధ రాష్ట్రాల నుండి హాజరవుతారని తెలిపారు దేశంలో బిజెపి 2014లో అధికారం చేపట్టిన తర్వాత అనేక రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ రైతాంగాన్ని వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టివేసిందన్నారు ఒకవైపు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక మరొకవైపు సరైన మార్కెట్ సౌకర్యం లేక సామాజిక భద్రత లేక రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో అనేక రైతు వ్యతిరేక చట్టాలపై ఏఐకేఎస్ జాతీయ స్థాయి పోరాటాలను నిర్వహించిందనిపాలకుల మెడలువంచిందన్నారు. ఈ మహాసభల్లో రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించడం జరుగుతుందని మహాసభలను మరియు బహిరంగ సభ జయప్రదం కోసం ప్రజలందరూ సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు, వ్యవసాయ కార్మిక, కెవిపిఎస్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, పలు సంఘాల నాయకులు కూర శ్రీనివాస్, కొండే కిష్టయ్య, చీర్క శ్రీశైలం రెడ్డి, కల్లూరి ముత్యాలు, దుబ్బ లింగం, కవిడే సురేష్, వేముల నాగరాజు, గర్దాసు నరసింహ, గూడూరు బుచ్చిరెడ్డి, మంగ బాలయ్య, దయ్యాల మల్లేశం, కందగట్ల సాయి రెడ్డి, కొండూరు సత్తయ్య, భూమి బాల శంకర్, వేముల లక్ష్మయ్య, కొమ్ము స్వామి, పెద్ద బోయిన భీమరాజు, పాలోజు శంకరాచారి, మైసోల్ల నరేందర్, వేముల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల విశ్వాసం కోల్పోయిన సర్వభ్రష్ట కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరికలు

కోదాడ, నవంబర్ 05 (మీడియా టుడే)-:

మూడు సంవత్సరాల ముగియకముందే కాంగ్రెస్ సర్వ భ్రష్ట ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు.. గురువారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డులో పలువురు యువకులు, బీఆర్ఎస్ లో చేరిన సందర్భంగా.. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీ ఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందజేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అలవికాని హామీలు ఇచ్చి అమలు చేయలేక చేతులెత్తేసింది అని విమర్శించారు... మంత్రులు ఎమ్మెల్యేలు కమిషన్ల కక్కుర్తికి ,అవినీతికి పాల్పడుతూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నార న్నారు.. బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో విద్యార్థి యువత రైతులు మహిళలు సంక్షేమ ఫలాలు పొందుతూ సంతోషంగా ఉన్నారని కొనియాడు.. అధికార ప్రభుత్వ దివాలా కోరు విధానాలతో ప్రజలు విసుకు చెందారన్నారు కేసీఆర్ను ముఖ్యమంత్రిగా చూసేందుకు సన్నద్ధంగా ఉన్నారన్నారు.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీ ఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.. అన్ని విధాలుగా బిఆర్ఎస్ అండగా ఉంటుందని యువకులకుభరోసా ఇచ్చారు.. వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రాకేశ్ రెడ్డి గెలిపించేందుకు కంకణ బద్దులు కావాలన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎస్.కె నయీమ్ ఉపేందర్ గౌడ్ కరీముల్లా బాబా చలిగంటి వెంకట్ బత్తుల ఉపేందర్ క్రాంతి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



గిరిజన విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి -విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక టోల్ ఫ్రీ, వాట్సాప్ నంబర్లు.

టోల్ ఫ్రీ 1800-425-3369 - వాట్సాప్ ○91 9493368361 ద్వారా సమస్యలు తెలపవచ్చు.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,

మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా ఏటూరునాగారం నవంబర్05(మీడియా టుడే)
గిరిజన విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గిరిజన విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు.గురువారం ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సంక్షేమం తదితర అంశాలపై ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో ఐటీడీఏ పీవో లెనిన్ వత్స్ల్ టోప్పోతో కలిసి మంత్రి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు వారి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించి ప్రోత్సహించాలని పేర్కొన్నారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని, మౌలిక సదుపాయాల నిర్వహణపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సకాలంలో గుర్తించి పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.అనంతరం ఐటీడీఏ పీవో లెనిన్ వత్స్ల్ టోప్పోతో కలిసి విద్యార్థుల సమస్యలను తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక టోల్ ఫ్రీ, వాట్సాప్ నంబర్ల సేవలను మంత్రి ప్రారంభించి, ఆయా నంబర్లతో కూడిన పోస్టర్లను ఆవిష్కరించారు.గురుకులాలు, గిరిజన సంక్షేమ విద్యాసంస్థలు, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు తమ సమస్యలను 1800-425-3369 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి లేదా ○91 9493368361 వాట్సాప్ నంబర్‌కు సందేశం పంపి తెలియజేయవచ్చని మంత్రి తెలిపారు. సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునేందుకు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఐటీడీఏ పీవో లెనిన్ వత్స్ల్ టోప్పో మాట్లాడుతూ, మంత్రి సూచనలకు అనుగుణంగా విద్యాసంస్థల పనితీరు, విద్యార్థుల సంక్షేమం, ఉపాధ్యాయుల బాధ్యతలు, మౌలిక సదుపాయాల నిర్వహణపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కళ్యాణి, డిప్యూటీ డైరెక్టర్లు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారులు, డిప్యూటీ ఎడ్యుకేషన్ అధికారులు, సహాయ గిరిజన అభివృద్ధి అధికారులు, ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ సంక్షేమ అధికారులు, ఐటీడీఏ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పుష్కర ఘాట్ల మరమ్మతులు, నూతన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

ఘాట్లకు అనుసంధాన రహదారులు.. అవసరమైన భూసేకరణపై దృష్టి సారించాలి

భక్తుల సౌకర్యాలు, భద్రతకు ప్రాధాన్యమివ్వాలి- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



ములుగు జిల్లా నవంబర్05(మీడియా టుడే)
గోదావరి పుష్కరాలు--2027 సందర్భంగా జిల్లాకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. పుష్కర ఘాట్లను సంసిద్ధం చేసేందుకు అవసరమైన మరమ్మతులు, నూతన పనుల ప్రతిపాదనల రూపకల్పనను వేగవంతం చేయాలని సూచించారు.గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా లతో కలిసి గోదావరి పుష్కరాల ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా చేపట్టాల్సిన పనులు, మౌలిక సదుపాయాల కల్పన, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ట్రైర్--1, ట్రైర్--2, ట్రైర్--3 ప్రాతిపదికన మంగపేట, చుంచుపల్లి, రామన్నగూడెం పుష్కర ఘాట్లను సంసిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా ఘాట్ల వద్ద ప్రస్తుతం ఉన్న సదుపాయాలను పరిశీలించి, అవసరమైన మరమ్మతులు, అదనపు నిర్మాణాలు, నూతన పనులను గుర్తించి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.పుష్కర ఘాట్ల వరకు భక్తులు సులభంగా చేరుకునేందుకు అనుసంధాన రహదారుల నిర్మాణం, అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. రహదారులకు అవసరమైన భూసేకరణ, భూముల లభ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఘాట్ల వద్ద స్వచ్ఛమైన తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, మహిళలకు దుస్తులు మార్చుకునే గదులు, విద్యుత్ దీపాలు తదితర సౌకర్యాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, వ్యర్థాల సేకరణ, తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.రవాణా, పార్కింగ్ ఏర్పాట్లపై సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా వాహనాల పార్కింగ్‌కు అనువైన స్థలాలను ముందుగానే గుర్తించాలని సూచించారు.ఘాట్ల వద్ద వైద్య శిబిరాలు, అత్యవసర వైద్య సేవలు, అంబులెన్స్‌లు, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా వైద్యారోగ్య శాఖ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, తమ పరిధిలో చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలను సకాలంలో సమర్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న బీఆర్ఎస్ కార్యకర్త శ్రీకాంత్ గౌడ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 05 న్యూస్::
మహేశ్వరం గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త అనేగోని శ్రీకాంత్ గౌడ్ ఇటీవల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనల మేరకు మందులు వాడుతూ, తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, అన్ని విధాలా మనోధైర్యంతో ఉండాలని భరోసా కల్పించారు.కాగా, శ్రీకాంత్ గౌడ్‌కు ఆయన తండ్రి అనేగోని అంజయ్య గౌడ్ కిడ్నీ దానం చేయడం కుటుంబ సభ్యుల మధ్య ఉన్న ప్రేమానురాగాలు, త్యాగనిరతికి నిదర్శనంగా నిలిచింది. ఈ విషయం తెలుసుకున్న సబితా ఇంద్రారెడ్డి అంజయ్య గౌడ్‌ను సైతం ప్రత్యేకంగా పలకరించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కుటుంబంలో ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు ఆత్మీయులు అందించే సహకారం, ధైర్యం ఎంతో విలువైనవని పేర్కొన్నారు. కన్న కొడుకు ప్రాణాలు కాపాడేందుకు తండ్రి కిడ్నీ దానం చేయడం గొప్ప త్యాగమని కొనియాడారు. శ్రీకాంత్ గౌడ్ త్వరగా కోలుకుని మళ్లీ సాధారణ జీవితాన్ని కొనసాగించాలని, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, పోతర్ల అంబయ్య యాదవ్, మంత్రి రాజేష్, పీఏసీఎస్ డైరెక్టర్లు కాడమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కటికల మహేందర్, శ్రీకర్, శ్రీశైలం, జెల్ల రాఘవేందర్, శంకర్, దయానంద్ గౌడ్, కర్రోళ్ల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసేవలో నిర్లక్ష్యానికి తావులేదు! ప్రజా సమస్యలే ప్రధమ ప్రాధాన్యం

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందాలి

అధికార యంత్రాంగానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టమైన ఆదేశాలు



మీడియా టుడే / సత్తుపల్లి - నవంబర్ 5
సత్తుపల్లి సింగరేణి గెస్ట్‌హౌస్ వేదికగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికార యంత్రాంగానికి కీలక దిశానిర్దేశం చేశారు.ప్రజలకు మెరుగైన పాలన, ప్రభుత్వ సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ అగ్రనేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తన శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ కార్యక్రమాల పురోగతి, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలపై శాఖల వారీగా సమగ్ర వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతి ఎలా ఉందో, ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు ఏ మేరకు చేరుతున్నాయో అధికారులను ప్రశ్నించారు.ప్రజల సమస్యలే ప్రథమ ప్రాధాన్యతప్రజల అవసరాలను గుర్తించి అధికారులు బాధ్యతతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగే పరిస్థితి ఉండకూడదని, వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని సూచించారు. అభివృద్ధి పనులను కాలపరిమితిలో పూర్తి చేయడంతో పాటు నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా ప్రజలకు జవాబుదారీతనంతో సేవలందించాలని దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు దూరం కాకూడదని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేలా శాఖల మధ్య సమన్వయం పెంపొందించుకోవాలని తెలిపారు ప్రజాప్రతి నిధులు, అధికారులు పరస్పర సహకారంతో పనిచేస్తేనే నియోజకవర్గం అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర్, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పదోన్నతి బాధ్యతను మరింత పెంచుతుంది

ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా విధులు నిర్వహించాలి: జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి
జి నాగరాజు (నవంబర్ 05)
జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ శాఖలో మహబూబ్ నగర్ 2 టౌన్ నుండి జిల్లా లోని మనోపాడ్ కు ముచ్యూవల్ ట్రాన్స్ఫర్ లో వచ్చి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కె.తిరుమలేష్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది జిల్లాకు అలాట్ అయినా సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ టి.శ్రీనివాస రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పదోన్నతి పొందిన కె. తిరుమలేష్ కు హెడ్ కానిస్టేబుల్ హోదా పట్టిలు తొడిగి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదోన్నతి అనేది కేవలం పదవి పెరగడం మాత్రమే కాదని, ప్రజలకు మరింత బాధ్యతతో సేవలు అందించే అవకాశం అని అన్నారు. ఇప్పటివరకు చూపిన నిబద్ధత, క్రమశిక్షణతో పాటు పదోన్నతి అనంతరం మరింత బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను అర్థం చేసుకుని సత్వర పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. పోలీసు శాఖపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టడం ప్రతి పోలీసు అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి. ఎస్పీ మొగిలయ్య, శాంతినగర్ సి ఐ శంకర్, మనోపాడ్ ఎస్సై స్వాతి పాల్గొన్నారు.



జీవనవ్యయాలకు అనుగుణంగా దినసరి వేతనాల సవరణపై పరిశీలన

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా నవంబర్05(మీడియా టుడే)



దినసరి వేతన ఉద్యోగుల సంక్షేమం, ప్రస్తుత జీవనవ్యయాలకు అనుగుణంగా న్యాయమైన వేతనాలను నిర్ణయించే అంశంపై జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులతో విస్తృతంగా చర్చించారు.గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న దినసరి వేతన ఉద్యోగుల వేతనాల సవరణ, పెంపుదలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా షెడ్యూల్ ఆఫ్ రేట్స్ 2026--27లో పేర్కొన్న రేట్ల ప్రాతిపదికన దినసరి వేతనాలను సవరించడం, పెంపుదల చేయడంపై కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. ఉద్యోగుల సంక్షేమం, పెరుగుతున్న జీవనవ్యయాలను పరిగణనలోకి తీసుకొని వేతన సవరణ ప్రతిపాదనలపై అధికారులతో చర్చించారు.ఈ సమావేశంలో సహాయ కార్మిక అధికారి వి. వినోద,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, డీసీవో రామ్మోహన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి రవీందర్, వివిధ ఇంజనీరింగ్ శాఖల డీఈఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 5



ఉప్పల్--జమ్మికుంట రైల్వే స్టేషన్ల మధ్య ఎగువ రైల్వే లైన్‌పై గురువారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సుమారు 30 నుంచి 35 ఏళ్ల వయస్సు గల వ్యక్తి గుర్తుతెలియని రైలు కింద పడి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు గుర్తించారు. అయితే మృతుడిది ఆత్మహత్యా లేక ప్రమాదవశాత్తు జరిగిన మరణమా అన్నది తెలియాల్సి ఉంది. మృతుడి ముఖం పూర్తిగా దెబ్బతినడంతో గుర్తుపట్టలేని పరిస్థితి నెలకొంది. అతను తెలుపు రంగు ఫుల్‌షర్ట్‌పై నలుపు రంగు గీతల డిజైన్ కలిగిన చొక్కా, గ్రే కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు, ఇతర వస్తువులు లభించలేదు. మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. మృతుడి వివరాలు తెలిసినవారు 9949304574, 8712658604 నంబర్లకు సమాచారం అందించాలని రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి కోరారు.

అభయాంజనేయ స్వామి గుడి ప్రతిష్టాపన మహోత్సవ కరపత్రములు ఆవిష్కరణ

మిర్యాలగూడ, నవంబర్ 5 (మీడియా టుడే):



మిర్యాలగూడ పట్టణంలోని నల్లగొండ రోడ్డు లో హనుమాన్ చౌరస్తా వద్ద నిర్మితమవుతున్న అభయాంజనేయ స్వామి గుడి యొక్క పతాక ఆవిష్కరణ, గుడి యొక్క ప్రతిష్టాపన మహోత్సవ ఉత్సవ తేదీలకు సంబంధించిన కరపత్ర ములను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ ఈనెల 27 నుండి 29 వరకు గుడి యొక్క ప్రతిష్టాపన ఉత్సవములు జరుగుతాయని, 27న యజ్ఞ యాగాదులతో ప్రారంభమై 28న సాయంత్రం నాలుగు గంటలకు శోభాయాత్ర, 29న ఉదయం స్వామి వారి ప్రతిష్టాపన 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించబడతాయని తెలియజేశారు. కావున పట్టణంలోని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఈ మూడు రోజులు కార్యక్రమానికి హాజరై ఆధ్యాత్మికతను చాటి చెప్పాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో చిలుకూరి బాలకృష్ణ, గుడిపాటి నవీన్, నల్లమోతు సిద్ధార్థ, పొదిల శ్రీనివాస్, కర్నాటి రమేష్, బండారు కుశలయ్య, బంటు శ్రీనివాస్, మెరుగు రోశయ్య, తిరుమలగిరి వజ్రం, మలగం రమేష్, మనం లింగారెడ్డి, రాయపాటి ఉమా శేఖర్, బంటు సైదులు, చిలుకూరి శ్యామ్, అల్లాని రమేష్, రేపాల రమేష్, ఉదయ భాస్కర్, సైదిరెడ్డి, గోవింద్ రెడ్డి, కూనల గోపాలకృష్ణ, వినయ్, అశోక్, నాగరాజు, పాండు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆవే మరియా పాఠశాల నూతన క్రీడా జెర్సీ ఆవిష్కరణ

- అంతర్ పాఠశాల పోటీలకు సిద్ధమవుతున్న విద్యార్థులు



మీడియా టుడే,ఉప్పల్, నవంబర్ 05:
రామంతాపూర్‌లోని అవే మరియా పాఠశాల (సీబీఎస్ఈ) విద్యార్థులు రాబోయే అంతర్ పాఠశాల క్రీడా పోటీల్లో పాల్గొననున్న నేపథ్యంలో నూతన అథ్లెటిక్ జెర్సీని పాఠశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ ఫాదర్ కూరపాటి జయ ప్రతాప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఐక్యత, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. పాఠశాల చిహ్నం, పేరుతో పాటు నీలం, జాతీయ రంగులతో జెర్సీని రూపొందించినట్లు పేర్కొన్నారు.రాబోయే పోటీల్లో ఫుట్‌బాల్, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, బ్యాడ్మింటన్ తదితర క్రీడల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటనున్నారని, విజయాలు సాధిస్తారనే నమ్మకం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

దీపావళి పండగ వేళ బాణసంచా వలన కంటి కి జరిగే ప్రమాద బాధిత చిన్నారులకు ఉచిత వైద్యం

వసన్ ఐ కేర్.. మీడియా సమావేశం





కూకట్పల్లి, నవంబర్ 5 : (మీడియా టుడే ప్రతినిధి)
దీపావళి పండుగ వేళ బాణసంచా కాల్చేటప్పుడు ప్రమాదవశాత్తు కళ్లకు గాయాలైతే 15 ఏళ్లలోపు చిన్నారులకు దేశవ్యాప్తంగా ఉచితంగా చికిత్స అందించనున్నట్లు వసన్ ఐ కేర్ ఆసుపత్రి యాజమాన్యం ప్రకటించింది. కేపీహెచ్‌బీ శాఖ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించింది. బాణసంచా కాల్చే సమయంలో తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు తగిన దూరం పాటించాలని, కళ్లకు రక్షణ కళ్లద్దాలు ధరించాలని , బాణసంచా పేలడంతో కంటికి గాయమైతే కంటిని రుద్దడం, నొక్కడం, సొంత వైద్యం చేసుకోవడం వంటివి చేయకూడదని హెచ్చరించారు.. వెంటనే కంటి వైద్య నిపుణులను సంప్రదించాలని చిన్నారుల కంటి చూపును కాపాడేందుకు ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉంచినట్లు యాజమాన్యం తెలిపింది.బైట్:: డా.. రవి కుమార్ (వసన్ ఐ కేర్ ఆసుపత్రి)బైట్:: డా.. శ్రివిన్య (వసన్ ఐ కేర్ ఆసుపత్రి)..బైట్:: డా.. మనోజ్ (వసన్ ఐ కేర్ ఆసుపత్రి)..

ఏటూరునాగారంలో జూనియర్

ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి!

హైకోర్టు న్యాయమూర్తులను కలిసి వినతిపత్రం అందజేసిన కోర్టు సాధన సమితి సభ్యులు

మీడియా టుడే, ఏటూరునాగారం, నవంబర్ 5:



ములుగు జిల్లాకు నూతనంగా మంజూరైన జూనియర్ ఫాస్ట్ ట్రాక్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును ఏటూరునాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరుతూ ఏటూరునాగారం తాలూకా కోర్టు సాధన సమితి సభ్యులు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పోర్ట్‌ఫోలియో జడ్జి గౌరవనీయులైన జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ, జస్టిస్ భీమపాక నగేష్, జస్టిస్ కాజా శరత్‌లను కలిసి ఏటూరునాగారంలో జూనియర్ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. ముగ్గురు న్యాయమూర్తులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం కోర్టును ఏటూరునాగారంలో ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు.ఏటూరునాగారం తాలూకా పరిధిలోని ప్రజలకు న్యాయసేవలు మరింత చేరువ కావాలంటే స్థానికంగా కోర్టు ఏర్పాటు ఎంతో అవసరమని సమితి సభ్యులు వివరించారు. కోర్టు ఏర్పాటు జరిగితే మారుమూల గ్రామాల ప్రజలకు న్యాయపరమైన సేవలు సులభంగా అందుబాటులోకి రావడంతో పాటు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం తాలూకా కోర్టు సాధన సమితి అధ్యక్షులు అడ్వకేట్ దాగం ఆదినారాయణ, సీనియర్ న్యాయవాది వేణుగోపాలాచారి, ఉపాధ్యక్షులు ప్రణయ్ ప్రసాద్, కమిటీ సభ్యులు ఏలూరి రవి, ప్రసాద్ రెడ్డి, పూర్ణచందర్ రావు, నారపోగు రాంబాబు, కిరణ్ కుమార్ వర్మ, సీతారామ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలి!

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలి

ఏటూరునాగారంలో గిరిజన భవనం, వైటీసీ, పోలీస్ శిక్షణ కేంద్రాల సందర్శన

మీడియా టుడే, ఏటూరునాగారం:



యువత తమ జీవితానికి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని, పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని రాష్ట్ర మంత్రి సీతక్క సూచించారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని యువతకు పిలుపునిచ్చారు .ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని గిరిజన భవనం, వైటీసీ, పోలీస్ శిక్షణ కేంద్రాలను మంత్రి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల కోసం శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. వారి శిక్షణ వివరాలను అడిగి తెలుసుకొని, పోటీ పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారనే విషయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే కేవలం చదవడం మాత్రమే కాకుండా క్రమశిక్షణ, నిరంతర సాధన, సమయపాలన, ఆత్మవిశ్వాసం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రతిరోజూ నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా చదువుతూ, సమయాన్ని వృథా చేయకుండా కష్టపడాలని సూచించారు. అపజయాలకు భయపడకుండా వాటిని విజయానికి మెట్లుగా భావించి ముందుకు సాగాలని అభ్యర్థులకు ధైర్యం చెప్పారు.ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకునేలా ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రుల కష్టాన్ని, ఆశలను గుర్తు పెట్టుకొని లక్ష్యసాధన దిశగా నిరంతరం శ్రమించాలని మంత్రి సీతక్క సూచించారు. ఏటూరునాగారంలో శిక్షణ పొందుతున్న యువత భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

కరువు మండలంగా ఎందుకు ప్రకటించరు?

పంటలు ఎండిపోతున్నా పట్టించుకోరా?

అప్పులు చేసి సాగు చేసిన రైతులకు కన్నీళ్లే మిగిలాయి

జిల్లా వ్యవసాయ అధికారిని నిలదీసిన సర్పంచ్ పోసాన్‌పల్లి రాజు



జగదేవ్‌పూర్, నవంబర్ 5 (మీడియా టుడే):

వర్షాభావం.. ఎండిపోతున్న పంటలు.. పెట్టుబడులు కూడా చేతికందని దుస్థితి.. అయినా జగదేవ్‌పూర్ మండలాన్ని కరువు ప్రాంతంగా ఎందుకు ప్రకటించడం లేదని తిమ్మాపూర్ సర్పంచ్ పోసాన్‌పల్లి రాజు ప్రశ్నించారు. తిమ్మాపూర్‌లో ఎండిపోయిన పంటలను పరిశీలించేందుకు వచ్చిన జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణిని రైతుల సమస్యలపై నిలదీశారు. మండలంలోని పలు గ్రామాల్లో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, అప్పులు చేసి సాగు చేసిన రైతులకు పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాలపై సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులైన రైతులకు నష్టపరిహారం, పంటల బీమా అందించాలని కోరారు. జగదేవ్‌పూర్‌ను కరువు మండలంగా ప్రకటించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఏఈఓ కిరణ్, రైతులు పాల్గొన్నారు.

వేశ్యకాంతల ఆయకట్టుకు జలగండం!

వరద ఉధృతిలోకి దిగి బాధితులకు అండగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా...

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల రెండో అంతస్తు వరకు వరద...

నడుములోతు నీటిలో పర్యటన...-రాత్రంతా సహాయక చర్యల పర్యవేక్షణ...

మీడియా టుడే/ సత్తుపల్లి – నవంబర్ 5



వేశ్యకాంతల చెరువు వరద ఉధృతి సత్తుపల్లిలో కలకలం రేపింది. చెరువు కట్టపై నుంచి పొంగిపొర్లుతున్న నీరు దిగువ ప్రాంతాలను ముంచెత్తడంతో వేశ్యకాంతల ఆయకట్టు ప్రమాదంలో పడింది. సమీపంలోని డబుల్ బెడ్‌రూమ్ నివాస సముదాయాల్లో రెండో అంతస్తు వరకు వరద నీరు చేరడంతో పరిస్థితి భయానకంగా మారింది. పంట పొలాలు నీటమునిగాయి. ఇళ్లను వరద చుట్టుముట్టడంతో కుటుంబాలు ప్రాణభయంతో రక్షించాలంటూ ఆర్తనాదాలు చేశాయి.వరద వస్తుందని వెనక్కి తగ్గలేదు. బాధితులున్న చోటుకే వెళ్లారు పరిస్థితి తీవ్రత తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నేరుగా వరద ప్రాంతానికి చేరుకున్నారు. నడుములోతు నీటిలోకి దిగి బాధితుల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ప్రమాదకర పరిస్థితుల్లోనూ బాధిత కుటుంబాలకు భరోసా కల్పిస్తూ రక్షణ చర్యలను వేగవంతం చేశారు.ప్రాణరక్షణే ప్రథమ ప్రాధాన్యం.వరదలో చిక్కుకున్న కుటుంబాలను బయటకు తీసుకొచ్చేందుకు లారీలు, ట్రాక్టర్లను రంగంలోకి దించారు. పార్టీ శ్రేణులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టారు. వరద ఉధృతి నిమిషనిమిషానికి పెరుగుతున్న నేపథ్యంలో సహాయక చర్యలను యుద్ధప్రాతిపదికన కొనసాగించారు.రాత్రంతా అక్కడే. బాధితుల కోసమే నిరీక్షణ.వరదలో చిక్కుకున్న కుటుంబాల ఆర్తనాదాల మధ్య ఎమ్మెల్యే రాత్రంతా డబుల్ బెడ్‌రూమ్ నివాసాల సమీపంలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రతి కుటుంబాన్ని సురక్షితంగా బయటకు తీసుకురావడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలతో కలిసి క్షేత్రస్థాయిలో నిలిచారు.ఒకవైపు ఉప్పొంగుతున్న వరద మరోవైపు ప్రాణభయంతో ఎదురుచూస్తున్న బాధిత కుటుంబాలు.ఈ విపత్కర పరిస్థితుల్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్వయంగా వరదలోకి దిగి సహాయక చర్యలకు నాయకత్వం వహించడం అక్కడి పరిస్థితి తీవ్రతను తెలియజేసింది.

మిర్యాలగూడ పట్టణానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు అర్హులైన వారికి అందజేయాలి

ఆర్టీవో రమణారెడ్డికి వినతిపత్రం అందజేత -మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ, నవంబర్ 5 (మీడియా టుడే):

మిర్యాలగూడ మున్సిపాలిటీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన 565 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో పారదర్శకత పాటించి, నిజమైన అర్హులైన పేదలకు న్యాయం చేయాలని కోరుతూ మిర్యాలగూడ పట్టణ బీఆర్ఎస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో రెడ్డి కాలని పార్టీ కార్యాలయం లో సమావేశం నిర్వహించుకొని అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వాసితులతో ధర్నా నిర్వహించి మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి కి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అప్పటి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కృషితో మిర్యాలగూడ మున్సిపాలిటీకి 565 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో 40 ఇళ్లను భూనిర్వాసితులకు కేటాయించగా, మిగిలిన ఇళ్లకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి, వార్డుల వారీగా సభలు నిర్వహించి ప్రజల సమక్షంలో లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అయితే 194 ఇళ్లకు సంబంధించి ఎంపికైన వారికి అర్హత లేదనే కారణంతో పట్టాలు ఇవ్వలేదని, ప్రస్తుతం ఎలాంటి దరఖాస్తులు స్వీకరించకుండా, సమగ్ర సర్వే నిర్వహించకుండా ఇళ్ల కేటాయింపులు చేపట్టడం సరికాదన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలోని ఒక వార్డుకు చెందిన వారికి మరొక వార్డులో ఇళ్లు కేటాయించడం, మున్సిపాలిటీ పరిధిలో నివసించని మండలాల వారికి మున్సిపాలిటీలో ఇళ్లు కేటాయించడం సమంజసం కాదని పేర్కొన్నారు. అదేవిధంగా భూములు, ఇళ్లు కోల్పోయిన గుమాస్తాల కాలనీ, గుబిలి కాలనీలకు ఇచ్చిన 40 ఇళ్ల హామీలో మిగిలిన ఏడుగురికి కూడా న్యాయం చేయాలని కోరారు. కావున 194 ఇళ్లకు సంబంధించి తిరిగి దరఖాస్తులు స్వీకరించి, మున్సిపాలిటీలోని 48 వార్డుల్లో సమగ్ర సర్వే నిర్వహించి నిజమైన అర్హులను గుర్తించాలని, వార్డుల వారీగా పారదర్శకంగా లాటరీ పద్ధతిలో ఇళ్లను కేటాయించాలని ఆర్డీవో ని కోరినట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో ఎలాంటి రాజకీయ జోక్యాలకు, అవకతవకలకు తావులేకుండా నిజమైన నిరుపేదలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమములో ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.ఇలియాస్ ఖాన్, ఎండి.మగ్దుం పాషా, పెద్ది శ్రీనివాస గౌడ్, ఎండి.మాజీద్, పద్మశెట్టి లక్ష్మి, కోటేశ్వర రావు, దైద సత్యం, బంటు శ్రీనివాస్, పునాటి లక్ష్మినారాయణ, పాలరపు సత్యనారాయణ, జిడిఆర్ జాని, సాధినేని శ్రీనివాస రావు, సందేషి రజిని అంజన్ రాజు, పెండ్యాల పద్మ, కోదాటి రమా, గడ్డం దీపిక విజయ్, గుడిసె జానకమ్మ దుర్గాప్రసాద్, తిరుమలగిరి వజ్రం, లావూరి అరుణ సుధాకర్, వడ్డేపల్లి శ్రీనివాస, జన్నపాల సునీత కిరణ్, యర్రమళ్ళ దినేష్, మర్రి అంజిబాబు, తీరంశెట్టి సీతా కోటేశ్వర రావు, గంగుల బిక్షం యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస యాదవ్, పశ్యా శ్రీనివాస రెడ్డి, ఎండి.షోయబ్, ఆయిల్ శ్రీను, మన్నెం శ్రీనివాస రెడ్డి, పెరుమాళ్ళ ధనమ్మ, బంటు నాగయ్య, రామావత్ భీమ్లు నాయక్, షేక్ ఖలీల్, నక్క సంధ్య, నేరెళ్ళ రవి, నేరెళ్ళ శివ, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, చిమట వెంకటరాములు, భూక్యా రాంబాబు, ఆయిల వెంకన్న, ఎనుగంటి తిరుపతి నాయుడు, కంచి సత్యనారాయణ,ఈశ్వర్ చారి, గంట శ్రావణ్ రెడ్డి, పందిరి వేణు, నాగరాజు నరబోయిన, బంటు దుర్గయ్య, లోహిత్, ఖలీల్, నునే రవి, కనకయ్య, దైద వెంకటేష్, వల్లపట్ల వినోద్, షేక్ మస్తాన్, ఖలీల్, ఎక్క మనిదీప్, నర్ర ముఖేష్చౌదరి, నక్క సందీప్, ఎండి.గయాస్, అలీం రుక్షాన, సుదీర్, చిత్రం ఉమా తదితరులు పాల్గొన్నారు.

వరద విపత్తు పై అధికారుల సహాయ చర్యలకు అభినందనలు

-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-ఎస్డీఆర్ఎఫ్ పటిష్టంతో సత్ఫలితాలు -వరద సహాయక చర్యలు, నష్టం అంచనాలపై ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి

వరద విపత్తుపై అధికారులు సమన్వయంతో తీసుకున్న చర్యలు, ప్రాణనష్టం లేకుండా చేపట్టిన చర్యలను రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. గురువారం సింగరేణి కాలరీస్ గెస్ట్ హౌజ్ లో బేతుపల్లి వరద సహాయక చర్యలు, వరద ముంపు నష్టాలపై ఉమ్మడి ఖమ్మం జిల్లాల కలెక్టర్లు, సత్తుపల్లి, అశ్వరావుపేట ఎమ్మెల్యేలతో కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట నియోజకవర్గం అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి మండలాలు, ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గం సత్తుపల్లి హెడ్‌క్వార్టర్స్ పరిధిలో సంభవించిన వరదలు, వాటి నష్టాలపై సమగ్ర సమీక్షా సమావేశంనిర్వహించామన్నారురాత్రి సమయంలో ముంపు ప్రాంతాల్లో చిక్కుకుపోయిన మత్స్యకారులను రక్షించడానికి వెళ్లిన ఎస్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది ప్రాణాలను పణంగా పెట్టి రక్షించారన్నారు. బోట్లు బోల్తా పడినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగినప్పటికీ, రాత్రి నుంచి ఉదయం వరకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఒక్క ప్రాణనష్టం కూడా జరగకుండా అందరినీ సురక్షితంగా కాపాడటం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి రాత్రి రెండు పర్యాయాలు ప్రత్యేకంగా మాట్లాడి, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై వెంటనే స్పందించాలని ఆదేశించారన్నారు కలెక్టర్లు, అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ పర్యవేక్షించడం వలన పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. 2023 డిసెంబర్‌లో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత, 2024 ఆగస్టు చివరిలో మున్నేరు వాగు ఊహించని రీతిలో సుమారు 76-77 అడుగుల ఎత్తుతో ప్రవహించినప్పుడు భారీ నష్టం వాటిల్లిందని, అప్పట్లో ఎస్డీఆర్ఎఫ్ దగ్గర తగిన పరికరాలు లేకపోవడాన్ని గమనించిన ముఖ్యమంత్రి, మంత్రులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ విపత్తు సమర్థవంతంగాఎదుర్కొనేందుకుప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.పోలీసు శాఖ నుంచి 1200 మందిని, ఫైర్ డిపార్ట్‌మెంట్ నుంచి 700 మందిని ఎంపిక చేసి ఎస్డీఆర్ఎఫ్‌ను పటిష్టం చేయడంతో పాటు, మొత్తం 1,900 మంది సిబ్బందికి పూర్తి స్థాయి శిక్షణ ఇచ్చామన్నారు. సుమారు రూ. 260-270 కోట్ల వ్యయంతో అత్యుత్తమ అత్యాధునిక పరికరాలను ఎస్డీఆర్ఎఫ్ కు ప్రభుత్వం సమకూర్చిందన్నారు. ఫలితంగా రాష్ట్రంలో ఏ మూలన విపత్తు వచ్చినా 45 నుండి 50 నిమిషాల లోపు సహాయక చర్యలు అందించేలా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని, ప్రాణనష్టం జరగకుండా అహర్నిశలు శ్రమించిన అధికారులు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, ప్రజాప్రతినిధులందరికీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు.రాష్ట్రంలో సంభవించిన భారీ వర్షాలు, విపత్తు పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అత్యంత



వేగంగా స్పందించిందని, ఎక్కడా ఎటువంటి ప్రాణహాని జరగకుండా పూర్తి స్థాయిలో ప్రాణాలను, ఆస్తులను కాపాడగలిగామని మంత్రి అన్నారు. విపత్తు సంభవించిన వెంటనే కేవలం 30 నుంచి 35 నిమిషాల వ్యవధిలోనే రెస్క్యూ టీమ్‌లు రంగంలోకి దిగాయని తెలిపారు.నీళ్లలో ఇరుక్కుపోయిన వారిని సెల్‌ఫోన్ల ఆధారంగా గుర్తించి, టెక్నాలజీని, మ్యాన్‌పవర్‌ను సద్వినియోగం చేస్తూ సింగిల్ ప్రాణహాని కూడా జరగకుండా రక్షించడం జరిగిందన్నారు. రాత్రింబవళ్ళు నిద్రలేకుండా కష్టపడి పనిచేసిన ప్రతి అధికారిని, సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సంబంధిత శాఖామంత్రిగా అభినందించారు. ఈ సమీక్షా సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఉమ్మడి జిల్లా వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

-చివరి దశ పనులన్నీ పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి -పెండింగ్ పనుల్లో వేగం పెంచాలి

-నాణ్యతలో రాజీ పడకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జిల్లా, నవంబర్ 4, మీడియా టుడే ప్రతినిధి

కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు వద్ద నిర్మిస్తున్న నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రియాంక గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ భవన సముదాయంలోని వివిధ విభాగాలు, ఛాంబర్లు, సమావేశ మందిరాలు, ఇతర మౌలిక సదుపాయాల పనులను నిశితంగా తనిఖీ చేసి, నిర్మాణ పనుల ప్రస్తుత పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.నూతన కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్, వీడియో కాన్ఫరెన్స్ హాల్, సమావేశ మందిరం తదితర విభాగాల్లో కొనసాగుతున్న ఫర్నిచర్ ఏర్పాటు పనులను కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. ఆయా గదుల్లో ఏర్పాటు చేస్తున్న ఫర్నిచర్ నాణ్యత, అమరిక, ఇంటీరియర్ డిజైన్ పనులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఛాంబర్లు ఆహ్లాదకరంగా, ఆకర్షణీయంగా ఉండేలా అవసరమైన మార్పులు, చేర్పులు చేపట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఫర్నిచర్ పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేస్తున్న సౌండ్ సిస్టమ్, ఫర్నిచర్ పనులను పరిశీలిస్తూ, సమావేశాలు,ఉన్నతాధికారులతో నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లకు ఎలాంటి అంతరాయం కలగకుండా సౌండ్ సిస్టమ్ స్పష్టమైన శబ్ద నాణ్యతతో పనిచేసేలా చూడాలని సూచించారు. ఆధునిక సాంకేతిక సదుపాయాలు సమర్థవంతంగా వినియోగించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు ఉండాలని స్పష్టం చేశారు.అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న వాహనాల పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. కార్యాలయానికి వచ్చే అధికారులు, ఉద్యోగులు, వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. పార్కింగ్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ ఎస్ఈ వెంకట రమణయ్యను ఆదేశించారు.కలెక్టరేట్ భవన సముదాయంలో మిగిలి ఉన్న చిన్నచిన్న పనులను సైతం నిర్లక్ష్యం చేయకుండా గుర్తించి పూర్తి చేయాలని, అన్ని విభాగాల్లో విద్యుత్, ఫర్నిచర్, ఇతర మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.పది రోజుల్లోగా చివరి దశ పనులన్నింటినీ పూర్తి చేసి నూతన కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభోత్సవానికి పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, నిర్దేశించిన గడువులోగా పనులన్నీ పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె పేర్కొన్నారు.ఈ పరిశీలనలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్డీఓ వెంకట్ రాములు, కలెక్టరేట్ ఏవో అనిల్ కుమార్, సీపీఓ ఖాఫు వాహన్, ఆర్‌అండ్‌బీ డీఈఈ రాములు, తహసీల్దార్ అమరేంద్ర కృష్ణ, ఏఈలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్15 నల్గొండలో జరిగే రైతు బహిరంగ సభను జయప్రదం చేయండి

ములకలపల్లి రాములు పిలుపు



కోదాడ, నవంబర్ 05 (మీడియా టుడే)–:

సాయుధ రైతాంగ పోరాట పోరుగడ్డ అయినటువంటి నల్లగొండ పట్టణంలో నవంబర్ 15న లక్షలాది మంది చే జరిగే రైతు బహిరంగ సభకు వేలాదిగా కదిలి రావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు గురువారం కోదాడ పట్నంలో స్థానిక సుందరయ్య భవన్లో కోదాడ నియోజ కవర్గ సిపిఎం విస్తృత స్థాయి సమావేశం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాల అధ్యక్షతన జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా రాములు హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన 12 సంవత్సరాల కాలంలో వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టబడిందని ఫలితంగా దేశవ్యాప్తంగా రైతులు ఆత్మహత్యలు పెరిగాయని ఆయన విమర్శించారు వ్యవసాయ రంగంలో సంస్కరణ తీసుకొచ్చి భారత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులు కట్టబెట్టేందుకు మోడీ సర్కార్ ప్రయత్నిస్తుందని ఆయన విమర్శించారు మోడీ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు ఇచ్చేందుకు నాలుగు నల్ల చట్టాలు తెచ్చిన ఫలితంగా రైత్తాంగం పోరాడే ఆ ఆ చట్టాలను రద్దు చేసేంతవరకు పోరాడిన చరిత్ర రైతాంగానికి ఉందని ఆయన గుర్తు చేశాడు ఈ నేపథ్యంలో భారత రైతాంగాన్ని కాపాడాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు చేయాలని పార్లమెంటులో ఎంఎస్పి చట్టం తీసుకురావాలని రానున్న కాలంలో జరిగే పోరాటంలో నల్లగొండలో జరిగే అఖిలభారత మహాసభ ఒక వేదిక కానున్నది అని ఆయన అన్నారు నవంబర్ 15 నల్గొండలో జరిగే రైతు బహిరంగ సభకు రైతులు కూలీలు కార్మికులు పేదలందరూ అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ యొక్క సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వరరావు సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా ముసగాల మండల కార్యదర్శి బురి శ్రీరాములు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం బెల్లంకొండ సత్యనారాయణ జుట్టు కొండ బసవయ్య వివిధ మండలాలకు చెందిన మండల కార్యదర్శిలు అలస గాని బ్రహ్మయ్య రాపోలు సూర్యనారాయణ నాగటి రాములు కాసాని కిషోర్ కోటేశ్వరరావు చందా చంద్రయ్య స్టాలిన్ రెడ్డి సోమపగు జానయ్య తుమ్మ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు చట్టసభలో రిజర్వేషన్ కై పోరాడుదాం



నవంబర్ 5,మీడియా టుడే, మిర్యాలగూడ

బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ బీసీలకు చట్టసభలలో జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో చీ,ర్యా అతిథి గృహంలో బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని గత ఎంతో కాలంగా ఉద్యమం చేస్తున్నప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను ఓటు పరంగా నే వాడుకుంటున్నాయి తప్ప బీసీలకు రాజకీయంగా లబ్ధి పొందే ప్రయత్నం చెయ్యకపోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు బీసీలను రాజకీయంగా ఎదగకుండా అనేక రాజకీయ పార్టీలు కుట్ర పన్నుతున్నాయని ఆ కుట్రను బీసీలు గమనించి ఆ పార్టీలకు బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు అన్ని రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీసీలు సంఘటితమై ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తే రిజర్వేషన్లు సాధించడం పెద్ద కష్టమేమి కాదని అయినా అన్నారు రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీసీలు ఇకనైనా తమ జెండాలను పక్కనపెట్టి మన హక్కుల కోసం పోరాటం చేయకపోతే భవిష్యత్తు బీసీ తరాలు తీవ్ర ఇబ్బందులు పడతాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో .. మిర్యాలగూడ పట్టణ బీసీ జేఏసీ కన్వీనర్ దాసరాజు జయరాజ్, జిల్లా నాయకులు నాయిని భాస్కర్, పట్టణ నాయకులు ఉపేందర్, పట్టణ కన్వీనర్ రమేష్, పట్టణ కోకన్వీనర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

రైతు సంక్షేమమే పీఏసీఎస్‌ల ప్రధాన లక్ష్యం

నూతన చైర్మన్లకు ఆర్డర్ కాపీలు అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

రఘుపతి పేట గ్రామానికి చెందిన యువరైతు శ్రీపురం హరీశ్వర్ రెడ్డి

ఎరువులు, విత్తనాలు, పంట రుణాలు సకాలంలో అందించాలి





మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 05

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల పీఏసీఎస్‌లకు నూతనంగా నియమితులైన చైర్మన్లు ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి ప్రభుత్వ నియామక ఉత్తర్వుల కాపీలను ఎమ్మెల్యే అందజేశారు.కల్వకుర్తి మండల పీఏసీఎస్ చైర్మన్‌గా రఘుపతిపేట గ్రామానికి చెందిన శ్రీపురం హరీశ్వర్ రెడ్డి, ఆమనగల్ మండల చైర్మన్‌గా కడ్తాల్‌కు చెందిన గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, వెల్దండ మండల చైర్మన్‌గా భూపతిరెడ్డి నియమితులయ్యారు. నూతన చైర్మన్లు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో సత్కరించగా, ఎమ్మెల్యే వారికి శాలువాలు కప్పి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీఏసీఎస్ వ్యవస్థలో రైతులే కేంద్రబిందువుగా ఉండాలని సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పంట రుణాలు తదితర సేవలను సకాలంలో అందించాలని చెప్పారు. సంఘాల నిర్వహణలో ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని నూతన చైర్మన్లకు దిశానిర్దేశం చేశారు.రఘుపతి పేట గ్రామానికి చెందిన యువరైతు శ్రీపురం హరిశ్వర్ రెడ్డి ఆయన మాటల్లో మాట్లాడుతూ...ఎమ్మెల్యే తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ పీఏసీఎస్‌ల ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని నూతనంగా ఏర్పడిన రఘుపతి పేట గ్రామానికి చెందిన యువ రైతు శ్రీపురం హరీశ్వర్ రెడ్డి తెలిపారు.

పేదల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా చెక్కులు, ఎల్ఓసీ పత్రాల పంపిణీ

వైద్య చికిత్సకు ఇబ్బందులు పడొద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుంది



మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 05

అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఆయన తన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులతో పాటు ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను అందజేశారు. ఆయా మండలాలకు చెందిన ముఖ్య నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులను ఎమ్మెల్యే వ్యక్తిగతంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య చికిత్స విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవద్దని, అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరికీ వైద్యం అందకుండా ఉండకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

గౌడ జాతి అభ్యున్నతికి అంకితభావంతో కృషి చేస్తా

జిల్లా గౌడ ఐక్య సాధన సమితి నూతన అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్

గౌడ కులస్తులందరినీ ఏకతాటిపైకి తీసుకొస్తా

హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటం

భూపాలపల్లి/ మీడియా టుడే నవంబర్ 05

గౌడ సామాజిక వర్గ అభివృద్ధి, సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తానని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గౌడ ఐక్య సాధన సమితి నూతన అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్ అన్నారు.జిల్లా అధ్యక్షుడిగా తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తిని మురహరి గౌడ్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం నియామక ఉత్తర్వులు అందుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గౌడ కులస్తులందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి సంఘం ఐక్యతను మరింత బలోపేతం చేస్తానన్నారు.గౌడ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గౌడ కుటుంబానికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. జాతి హక్కుల పరిరక్షణ, సామాజిక గౌరవం, ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.తనపై నమ్మకంతో అప్పగించిన జిల్లా అధ్యక్ష బాధ్యతలకు పూర్తి న్యాయం చేస్తానని, రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకులు, కార్యకర్తలు, కులస్తుల సహకారంతో గౌడ జాతి అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని బత్తిని శివశంకర్ గౌడ్ స్పష్టం చేశారు.

ఒక దూడను బ్రతికిస్తే రైతుకు లక్ష సంపద ఇచ్చినట్టే

- డా పి పెంటయ్య అసిస్టెంట్ డైరెక్టర్



కోదాడ, నవంబర్ 05 (మీడియా టుడే)-:

కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో "దూడల్లో నట్టల నివారణ వారోత్సవాల్లో" భాగంగా సామూహిక దూడల నట్టల నివారణ కార్యక్రమాన్ని చేపట్టిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య. అనంతరం మాట్లాడుతూ అక్టోబర్ నుండి ఫిబ్రవరి మాసం వరకు పశువులు ఈనే కాలం కావడం తో ఇప్పుడు పుట్టిన దూడల్లో సగం వరకు ఆడ దుఫలుంటాయని వాటికి పుట్టిన ఏడురోజులకి మొదటి సారి, ఆ తదుపరి 20 రోజులకు ఒకసారి నాలుగు నెలల వరకు ఆపై నెలకి ఒకసారి ఆరు నెలల దాకా తదుపరి మూడు మాసాలకు ఒకసారి దూడలకు నట్టల మందు తాగించాలని సూచించారు. దూడలు పుట్టిన తరువాత దూడ నేలను నాకే అలవాటుతో నట్టల గుడ్లు శరీరంలోకి వెళ్లి పొట్ట పేగుల్లో ఆవాసం ఏర్పాటు చేసుకొని దూడ పోషకాలను అవి తీసుకుంటూ విషపదార్థాలను విడుదలచేయడం వలన దూడలు నీరసించడం అకస్మాత్తుగా చనిపోతుంటాయి. ప్రస్తుత మార్కెట్ ప్రకారం ఒక దూడ పొరపాటున చనిపోతే లక్ష విలువైన భవిష్యత్ పాడి పశువును నష్టపోవడమే కాక పడి నెలల పాడికి సుమారు ఒకటిన్నర లక్షల ఆదాయం కోల్పోవడం జరుగుతుందని సూచించారు. ఈ నెల 2వ తేదీ నుండి 7 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న దూడల్లో నాట్యాల నివారణ వారోత్సవాల్లో ప్రతీ రైతు తమ దూడలకు నట్టల నివారణ మందులు తాగించి వాటిని రక్షించుకోవాలని , అలా ఒక దూడను మరణం నుండి కాపాడితే రైతు ఒక లక్ష రూపాయల సంపద పొందినట్లే అని అన్నారు. కార్యక్రమములో వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది బడేటి శివ, కాంపాటి చంద్రకళ నజీర్ పాల్గొన్నారు.

గుర్రంపేటలో100 రోజుల బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన సదస్సు

జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ షేర్ ఎన్జీవో సిఎస్ ఎం : ఆలూరి స్వప్న

భూపాలపల్లి / గుర్రంపేట మీడియా టుడే నవంబర్ 05

భూపాలపల్లి రూరల్ మండలం గుర్రంపేట గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన సదస్సును భూపాలపల్లి రూరల్ మండలం షేర్ ఎన్జీవో సి ఎస్ ఎం ఆలూరి స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాగుర్రంపేట గ్రామ సర్పంచ్ కోడూర్ రమేష్ హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్, షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో చేపట్టనున్న 100 రోజుల ప్రచారంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించడం, తల్లిదండ్రులకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించడం, బాలికల విద్యను ప్రోత్సహించడం, బాల్య వివాహాల నిరోధానికి ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసు కోవడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలను భాగస్వాములను చేస్తూ బాల్య వివా హాల నిర్మూలనకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారుబాల్య వివాహాలు లేని సమాజమే లక్ష్యంబాల్యం అనేది పిల్లల చదువుకు, ఎదుగుదలకు, కలలను సాకారం చేసుకునేందుకు ఎంతో విలువైన దశ. ఆ బాల్యాన్ని బాల్య వివాహాల రూపంలో దూరం చేయకుండా ప్రతి చిన్నారికి విద్య, భద్రత, సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంది. బాల్య వివాహాల నిర్మూలనలో ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువత, ప్రజాప్రతినిధులు భాగస్వాములై సమష్టిగా కృషి చేయాలి వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ డి సుధాకర్



ఐసిడిసి సూపర్వైజర్ అరుణ పంచాయతీ కార్యదర్శి రామ్ వార్డ్ మెంబర్ అరవింద్ కారోబార్ ఎండి కాజా అంగన్వా టీచర్స్ విజయ దేవకి కల్పన ఆశ వర్కర్ వనిత మార్క వనజ తదితరులు పాల్గొన్నారు

రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

మద్దతు ధరకు ప్రతి గింజను కొనుగోలు చేయాలి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం -- రైతులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం



భూపాలపల్లి/ మీడియట్ డే నవంబర్ 05

రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసి, వారికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు. రైతులు ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి వేచి ఉండే పరిస్థితి రాకూడదని, తాగునీరు, తేమ కొలిచే యంత్రాలు, గోనె సంచులు, తూకం యంత్రాలు, రవాణా వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు.గురువారం భూపాలపల్లి నియోజ కవర్గంలోని భూపాలపల్లి రూరల్ మండల పరిధిలోని నాగారం, దీక్షకుంట, ఆజంనగర్, పంబాపూర్, కమలాపూర్, నందిగామ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం ప్రభుత్వ బాధ్యతని, రైతుల శ్రమకు తగిన గుర్తింపు లభించేలా ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఐకేపీ, పీఏసీఎస్ తదితర కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అక్రమాలకు, తరుగుల పేరుతో అనవసరపు కోతలకు తావులేకుండా చూడాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వంరాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పలు కీలక పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే వివరించారు. రైతులకు పెట్టుబడి భారాన్ని తగ్గించేందుకు రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన రైతులకు ఆర్థిక సహాయం అందిస్తోందని, రైతుల రుణభారాన్ని తగ్గించేందుకు రైతు రుణమాఫీ అమలు చేసిందని తెలిపారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.అలాగే రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా, సాగునీటి సౌకర్యాల మెరుగుదల, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, వ్యవసాయ యాంత్రీకరణకు ప్రోత్సాహం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రైతు కుటుంబాలకు అండగా నిలిచే విధంగా రైతు బీమా పథకం ద్వారా భరోసా కల్పిస్తోందని తెలిపారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించాలని అధికారులకు సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని కోరారు.రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పరిష్కరించాలని, కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత అని, రైతులకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఓ, డీఎస్ఓ, వివిధ శాఖల అధికారులు, స్థానిక సర్పంచులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చొరవతో మహిళా భవనం భూమి పూజ

ఆలేరు



ఆర్సీ,నవంబరు05/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం బాబుల్ నాయక్ తండాలో మహిళా భవన నిర్మాణానికి గురువారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. ఆలేరు శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చొరవతో ప్రత్యేక నిధులతో ఈ మహిళా భవనం నిర్మాణం చేపట్టారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ మాడోత్ మంగీతి భర్త స్వర్గీయ ధర్మనాయక్,మాజీ ఎంపీటీసీధనావత్ మోహన్ బాబు నాయక్, ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంగీతి మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎంతో కృషి చేస్తున్నారని, ఈ భవనం వల్ల మహిళా సంఘాలకు, స్వయం సహాయక సంఘాల మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్ మాట్లాడుతూ గ్రామంలో మహిళలకు ప్రత్యేక భవనం ఏర్పాటు కావడం చాలా సంతోషంగా ఉందని, మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే గారికి విన్నపం ఏమనగా గ్రామపంచాయతీ భవనం కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుంది అని తెలియజేసి దీనికి ప్రత్యేకంగా నిధులు ఏర్పాటు చేయవలసిందిగా మనవి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు మెంబర్లు మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీ నాయనమ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన భువనగిరి పట్టణ నాయకులు



ఆలేరు ఆర్సీ, నవంబరు05/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నాయనమ్మ చామల రంగనాయకమ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన భువనగిరి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్లు బర్రె జహంగీర్,పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు నూక కిరణ్ యాదవ్, మహమ్మద్ అతహర్, శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని వెంటనే కొనుగోలును చేపట్టాలి

సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్

ఆలేరు ఆర్సీ, నవంబరు05/మీడియా టుడే:



రైతుల సమస్యలపై చర్చించడానికి నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండలో నిర్వహిస్తున్న అఖిల భారత రైతు సంఘం జాతీయ మహాసభలను, 15 వ తేదీన నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయండిూదాద్రి భువనగిరి జిల్లా మోటకోండూర్ మండల వ్యాప్తంగా పిఎసిఎస్ సొసైటీ, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు వెంటనే చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. దేశ వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి నవంబర్ 15 నుండి 18 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలను, 15 వ తేదీన నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .గురువారం సీపీఎం ఆలేరు మండల కమిటీ సమావేశం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు సూదగాని సత్య రాజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వరి కోతలు ప్రారంభం అయ్యి దాదాపు నెల రోజులు అయింది , కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయిన కూడా ధాన్యం కొనుగోలు ప్రారంభం కాక పోవడం వలన రైతులు మధ్య దళారులను ఆశ్రయించి ప్రైవేట్ గా అమ్ముకోవడం వలన రైతులు నష్ట పోతున్నారు అని వెంటనే కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కంటాలు ప్రారంభం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సంఘం దేశవ్యాప్తంగా రైతాంగం ఎదురుకుంటున్న అనేక సమస్యలపై ఉద్యమాలు చేపడుతుందని, కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై, గిట్టుబాటు ధరకై, సబ్సిడీ విత్తనాల కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రస్తుతం దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేఖ విధానాల పైన చర్చించడానికి, దేశవ్యాప్త ఉద్యమాలు రూపొందించడం కోసం నల్లగొండ పట్టణంలో నవంబర్ 15 నుండి 18 వరకు జాతీయ మహాసభలు జరుగు చున్నాయని ఈ సందర్భంగా నవంబర్ 15వ తేదీన లక్షల మందితో గొప్ప బహిరంగ సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభలో జాతీయ నాయకులతో పాటు వ్యవసాయ రంగ నిపుణులు కూడా పాల్గొంటున్నారని ఈ బహిరంగ సభలో రైతాంగం, వారికి మద్దతుగా వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, నల్ల మాస తులసయ్య, పిక్క గణేష్, సంగీ రాజు, చౌడబోయిన యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

చామల రంగనాయకమ్మ పార్థివదేహానీకి నివాళులు అర్పించిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

ఆలేరు ఆర్సీ, నవంబరు05/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నాయనమ్మ చామల రంగనాయకమ్మ (96) మృతి చెందగా వారి సొంత గ్రామమైన శాలిగౌరారం మండల కేంద్రం వారి నివాసంలో పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు టి అనురాధ,మహిళా కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంవి-బిజీ రామ్ జీ)16వ విడత సామాజిక తనిఖీ గ్రామ సభ



ఆలేరు ఆర్సీ, నవంబరు05/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గురువారం రోజున ఉదయం 9.00 గంటలకి గ్రామపంచాయతీ ఆవరణంలో దత్తాయపల్లి గ్రామ ఉపసర్పంచ్ జిట్టా బాలకృష్ణ అధ్యక్షతన ఉపాధి హామీ పథకం(విబి-జీ రామ్ జీ) 16వ విడత సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దానబోయిన నవీన్ వార్డు సభ్యులు(కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు),గుంటి రాజు వార్డు మెంబర్, దానబోయిన రాణి వార్డు సభ్యులు, శ్రీధర్ డిఆర్పి,సాయికుమార్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ స్వాతి, అంగన్వాడీ టీచర్స్,రాణి,భాగ్యలక్ష్మి,సరిత బి బి కే,దత్తాయపల్లి గ్రామపుర ప్రముఖులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మోత్కూర్ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా కడమంచి సైదులు నియామకం



ఆలేరు ఆర్సీ, నవంబరు05/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం గురువారం రోజు బీజేపీ మోత్కూర్ మండల పార్టీ ఆధ్వర్యంలో అనాజిపురం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు కడమంచి సైదులును మోత్కూర్ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా ప్రకటించడం జరిగింది.మండల పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ నియామక ప్రకటన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి కొంపెల్లి గణేష్,మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గూదే మధుసుదన్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కడమంచి సైదులుకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

మోటకొండూరు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



ఆలేరు ఆర్సీ, నవంబరు05/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ మోటకొండూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, రిజిస్టర్లు, కేసుల వివరాలు మరియు పోలీస్ శాఖలోని వివిధ విభాగాల (ఎవతీఅఎఫుశ్రీం) పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణపై సమీక్షించారు.అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నేరాల నియంత్రణకు సమర్థవంతంగా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎస్పీ గారు సిబ్బందికి ఆదేశించారు. ఈ తనిఖీలో మోటకొండూర్ ఎస్ఎచ్ఓ బి. కుమారస్వామి,ఏఎస్ఐ ప్రకాష్, ఇతర పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

పట్టభద్రులు ఓటు నమోదు నమోదు చేసుకోవాలి

నవంబరు 6న చివరి తేదీ ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్

బిఆర్ఎస్ కు ఓటుతో సమాధానం చెప్పాలి

ఆలేరు ఆర్సీ, నవంబరు05/మీడియా టుడే:




యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గురువారం రోజు మల్లన్న మిల్క్ పార్లర్లో ఎన్రోల్మెంట్ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేటర్స్ ఓటు హక్కును నమోదు చేసుకోవడం జరిగింది.యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పేరపు ఆనంద్ విలేకరులతో మాట్లాడుతూ 6 గ్యారెంటీలు 420 హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలైనా జాబ్ నోటిఫికేషన్ లేదు.రాజీవ్ యువ వికాస్ ఐదు లక్షలు లేదు,ఫీజు రీఎంబర్స్మెంట్ పెండింగ్ బిల్లులు ఇవ్వనందున కాలేజీలలో సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. విద్యార్థులకు ఇబ్బందికరమైన విషయం ప్రవేట్ గురుకుల పాఠశాలల కిరాయిలు చెల్లించడం లేదు,సరైన భోజనము వసతులు లేవు, విద్యార్థులకు ఈ స్కూటీలు ఇవ్వలేదు,విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు,కుటుంబ రాజకీయాలు అవినీతి ఆరోపణలు నిరుద్యోగ సమస్యబలహీనమైన నాయకత్వం అంతర్గత విభేదాలు ఆర్థిక విధానాలపై విమర్శలుఅభివృద్ధి పనుల్లో జాప్యం ఎన్నికల హామీల అమలుపై ప్రశ్నలు,యువత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. యువత మేధావులు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినందుకు ప్రత్యామ్నాయంగా బిజెపి వైపు చూస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిని ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బిజెపి,బీజేవైఏం నాయకులు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నంద గంగేష్ 5వ వార్డు కౌన్సిలర్ పాశికంటి సంపత్ బీజేవైఏం జిల్లా కార్యదర్శి చిలుగూరి శాంతి రెడ్డి బీజేవైఏం మండల కన్వీనర్ మంత్రి సాయి బీజేపీ ఆలేరు ఎమ్మెల్సీ పట్టణ కన్వీనర్ వడ్డమాన్ నరేందర్ జిల్లా సెక్రెటరీ కామిటికారి కృష్ణ బడుగు జహంగీర్ కాంతుల శంకర్ ఎలగందుల సురేష్ మహేందర్ కొమ్ము శ్రవణ్ చింతకింది వినయ్ చింతకింది శ్రీధర్ గోపగాని అనిల్ ప్రదీప్ టిల్లు మరియు గ్రాడ్యుయేటర్స్ పాల్గొన్నారు.

దీపావళి పండుగ నవంబర్ 8న నిర్వహించుకోవాలి

ఆచార్యులు బుసిగొండ సందీప్

ములుగు జిల్లా ములుగు మున్సిపాలిటీ

నవంబర్05(మీడియా టుడే)



దీపావళి పండుగ నిర్వహణ తేదీ, పూజా సమయాలపై ఆచార్య బుసిగొండ సందీప్ గారు పంచాంగ గణనల ఆధారంగా వివరాలను వెల్లడించారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం 2026 నవంబర్ 8వ తేదీ ఆదివారం దీపావళి పండుగను జరుపుకోవాలని సూచించారు. అమావాస్య తిథి, పంచాంగ గణనలను పరిగణనలోకి తీసుకొని పండుగ తేదీని నిర్ణయించినట్లు తెలిపారు.దీపావళి సందర్భంగా లక్ష్మీదేవి పూజలు, దీపారాధనలు నిర్వహించుకోవాలని సూచించారు. అలాగే పంచాంగంలో పేర్కొన్న తిథి, పూజా సమయాలను భక్తులు గమనించాలని తెలిపారు.ఆచార్య బుసిగొండ సందీప్ గారు వెల్లడించిన తేదీలు, సమయాల ప్రకారం భక్తులు దీపావళి పండుగను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

జెన్ ఎక్స్ నుండి జెన్ జీ వరకు విద్యార్థి ఉద్యమాల ఉత్ప్రేరకం జంపాల ప్రసాదు

పి.డి.ఎస్.యూ. యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఆర్ ఉదయ్



ఆలేరు ఆర్సీ, నవంబరు05/మీడియా టుడే:

తరాలు మారినా, కాలాలు మారినా నాటి నుంచి నేటి వరకు ప్రజాస్వామిక విద్యార్థి ఉద్యమాలన్నింటికీ స్ఫూర్తిగా, ఉత్ప్రేరకంగా జంపాల చంద్రశేఖర ప్రసాద్ నిలిచారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ.) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఆర్. ఉదయ్ అన్నారు.జంపాల 51వ వర్ధంతి సందర్భంగా ఆలేరులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఉదయ్ మాట్లాడుతూ జంపాల చంద్రశేఖర ప్రసాద్ విద్యార్థి దశలోనే అనేక సామాజిక సమస్యలపై స్పందిస్తూ విద్యార్థుల హక్కుల కోసం, విద్యారంగంలో ప్రజాస్వామిక విలువల సాధన కోసం నిరంతరం పోరాడారని, సమాజంలో పేరుకుపోయిన దోపిడీ, అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా విద్యార్థులను, ప్రజలను సమీకరించి పోరాట మార్గంలో నడిపించారని గుర్తుచేశారు. 1975 నవంబర్ 5న అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ప్రభుత్వ హయాంలో పోలీసులు చేసిన బూటకపు ఎన్‌కౌంటర్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నీలం రామచంద్రయ్యతో పాటూ జంపాల చంద్రశేఖర ప్రసాద్‌ను కాల్చిచంపారని, ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో విజయవాడలో వీరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, ఇల్లందు సమీపంలోని చీకటి గండ్ల అడవుల్లోకి తీసుకెళ్లి హత్య చేశారని పేర్కొన్నారు. భౌతికంగా జేసీఎస్ ని అంతం చేసారే తప్ప ఆయన ఆలోచలను, ఆశయాలను అంతం చేయలేరనీ, ఇవాళ దేశంలో జరుగుతున్న విద్యార్థి పోరాటాలు ముక్యంగా పేపర్ లీక్,ఓట్ చోరీలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో జంపాల జీవించే ఉంటారని,రాష్ట్రంలో ఇప్పటికి 12వేల కోట్ల రూపాయలు స్కాలర్ షిప్పులు పెండింగులో ఉన్నాయని, ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప వాటి విడుదల మాత్రం జరగడం లేదని, ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పి.డి.ఎస్.యూ. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.వై. ఎల్. రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, అరుణోదయ నాయకులు మేకల వెంకటేష్, పి.డి.ఎస్.యూ. నాయకులు నవ్య, హరీష్, సిద్ధార్థ, బాబు, ఉదయశ్రీ, అఖిల, సుకన్య, అజయ్, రాంచరణ్, స్నేహ, భవాని, రాజేష్, జస్వంత్, యశశ్విని, హారిక, సౌమ్య, సాత్విక, బుషిక, చరిత తదితరులు పాల్గొన్నారు.

అన్నాచెల్లెలి అద్భుత విజయం ఒకరు ఎంఎస్, మరొకరు ఎండీ

పీజీ వైద్య విద్యలో సత్తాచాటిన ఇద్దరు 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత





ఆలేరు ఆర్సీ, నవంబరు05/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టకు చెందిన అన్నాచెల్లెలు వైద్య విద్యలో అద్భుత ప్రతిభ చాటుకున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఐలేని విజయ్‌కుమార్ రెడ్డి, ఐలేని వీణ వైద్య విద్యలో పీజీ పూర్తి చేసి విజయాన్ని అందుకున్నారు. ఈ నెల 3న విడుదలైన పరీక్షా ఫలితాల్లో ఇద్దరూ 60 శాతం మార్కులు సాధించి ఉత్తీర్ణులయ్యారు. యాదగిరిగుట్ట పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఐలేని రాంరెడ్డి, రమాదేవి దంపతుల కుమారుడైన విజయ్‌కుమార్ రెడ్డి ఎంఎస్ (జనరల్ సర్జరీ), కుమార్తె వీణ ఎండీ (జనరల్ మెడిసిన్) పూర్తి చేశారు.2023లో నిర్వహించిన నీట్ పీజీ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన వీరిద్దరూ అటల్ బిహారీ వాజపేయి మెడికల్ యూనివర్సిటీకి అను బంధంగా ఉన్న ప్రసాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడి కల్ సైన్సెస్, లక్నోలో పీజీ సీట్లు పొందారు. మూడేళ్లపాటు వైద్య విద్యలో శిక్షణ పొందిన అనంతరం గత నెలలో పరీక్షలకు హాజరై తాజాగా విడుదలైన ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు. ఒకే కుటుంబం నుంచి అన్నాచెల్లెలు ఇద్దరూ వైద్య విద్యలో పీజీ పూర్తి చేసి వైద్య నిపుణులుగా ఎదగడం పట్ల యాదగిరిగుట్ట పట్టణవాసులు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినం దనలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా తల్లిద ండ్రులు తమ పిల్లలను అభినందించగా, వారు విద్యాభ్యాసం చేసిన విజ్ఞాన్ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం విజయ్‌కుమార్ రెడ్డి, వీణలను ఘనంగా సన్మానించింది.

పట్టభద్రుల ఓటు హక్కుతోనే సమస్యలకు పరిష్కారం

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి కొండూరి మల్లేష్ గౌడ్

ఆలేరు ఆర్సీ, నవంబరు05/మీడియా టుడే:



తెలంగాణలో జరగనున్న నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (బి .స్మాట్) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, మహర్షి స్కూల్స్ కరస్పాండెంట్ కొండూరి మల్లేష్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పాఠశాలలో అధ్యాపకులు,ఉపాధ్యాయులు, పట్టభద్రులతో సమావేశం నిర్వహించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగుల ఆకాంక్షలు, విద్యావంతుల హక్కులు శాసనమండలిలో బలంగా వినిపించాలంటే అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందడం ఎంతో అవసరమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ముఖ్యంగా యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదుతోనే ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావచ్చని పేర్కొన్నారు. పట్టభద్రులందరూ నిర్లక్ష్యం చేయకుండా గడువులోగా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. విద్యావంతుల ఐక్యత, భాగస్వామ్యంతోనే పట్టభద్రుల గొంతుక శాసనమండలిలో బలంగా వినిపిస్తుందని కొండూరి మల్లేష్ గౌడ్ అన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిరసన తెలిపిన బిఆర్ఎస్ మరియు బిజేపీ సర్పంచ్లు

ఆలేరు ఆర్సీ, నవంబరు05/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ పథకాలు అయినటువంటి ఇందిరమ్మ ఇళ్ళు గీత కార్మికుల పెన్షన్స్,90% వరకు అర్హులైన వారికీ నిరుపేదలకు కాకుండా నచ్చిన వారికీ ఇస్తున్నారని దీనివల్ల అర్హులైన వారు నిరుపేదలు నష్టపోతున్నారని బిఆర్ఎస్,బీజేపీ సర్పంచ్లు సమావేశాన్ని బైకాట్ చేసి ఆఫీస్ ఎదుట బైటయించి నిరసన తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆత్మకూరు(ఎం)సర్పంచ్ బీసు ధనలక్ష్మి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాయని కాని కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను ఎమ్మెల్యే, వారి అనుచరులు ఇష్టనుసారంగా కేటాయిస్తున్నారని ఆత్మకూరు(ఎం)లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎలా ఎంపిక చేసారో ఎంపీడీఓ ని అడిగితె పొంతన లేని సమాధానం చెపుతున్నారని గీత కార్మికుల పెన్షన్ కూడా నిజమైన అర్హులైన వారికీ రాలేదని అన్నారు.ఇది ఇలాగే కొనసాగితే నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పల్లెపహాడ్ సర్పంచ్ మంజుల,రాఘవ పురం సర్పంచ్ ఎరుకల యతీశ్వర్ గౌడ్,పుల్లయిగూడెం సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్, కాప్రాయిపల్లి సర్పంచ్ కొంగరి యాదగిరి,మోదుగుబావి గూడెం సర్పంచ్ కట్టేకోల శ్రీహరి గౌడ్ లు నిరసన తెలిపారు.

విద్యార్థుల విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం

ఆలేరు ఆర్సీ,నవంబరు05/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలోని మండల పరిషత్‌ప్రాథమికోన్నతపాఠశాల (వీూఖూూ)లో విద్యార్థుల విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులు--తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ ర్యాకల సంతోష, శ్రీనివాస్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్ఎస్‌కే ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్, టీవీల ద్వారా ఆన్‌లైన్ విద్య, నాణ్యమైన బోధన వంటి సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని, విద్యతో పాటు క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సమావేశంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులను అడిగి పిల్లల విద్యా ప్రగతిని తెలుసుకున్నారు. పాఠశాల శాశ్వత దాత డా. ర్యాకల శ్రీనివాస్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మనిషికి ప్రశాంతత

ఎమ్మెల్సీకి భద్రాచల కార్తీకమాస పూజల ఆహ్వానం

రామకోటి రామరాజు అధ్యాత్మిక సేవల గురించి ప్రశంస

ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి



గజ్వేల్ నవంబర్ 05(మీడియా టూ డే)

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించనున్న కార్తీకమాస ప్రత్యేక పూజల ఆహ్వాన పత్రికను ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డికి గురువారం భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ భద్రాచలం రామయ్య పూజలకు ఆహ్వానం అందడం ఎంతో సంతోషంగా ఉందని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి భక్తుడిలో రామనామ స్మరణను పెంపొందిస్తూ రామకోటి రచన ద్వారా ఆధ్యాత్మిక మార్గంలో నడిపిస్తున్న రామకోటి రామరాజు కృషి అభినందనీయమన్నారు. భద్రాచలం రామయ్య కల్యాణానికి తెలంగాణ నుంచి కోటి తలంబ్రాలు సమర్పించడం రామభక్తికి గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు.

పట్టణ ప్రాంతాల పేదలకు ఉపాధి పని పెట్టాలి


200 రోజుల పని దినాలు కల్పించి,రోజు కూలీ రూ. 800 ఇవ్వాలి

మేట్లకు కనీస వేతనం నిర్ణయించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు పెంచాలని

నవంబర్ 6న కమిషనరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

ఆలేరు ఆర్సీ, నవంబరు05/మీడియా టుడే:



మున్సిపల్ పట్టణాల్లో ఉపాధి హామీ పనులను కల్పించాలని, 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ రూ. 800 ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం రోజు ఉపాధి హామీ కమిషనర్ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి అనేక కొత్త మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ లు, నగర పంచాయతీలు ఏర్పడ్డాయని తెలిపారు. అనేక గ్రామాలను వీటిలో విలీనం చేసి పట్టణాలలో కలిపి ఈపేరుతో గ్రామాలలో అమలవుతున్న గ్రామీణ ఉపాధి హామీ పనిని ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు పని లేక గ్రామాలు వదిలి పని కోసం వలసలు వెళుతున్నారని తెలిపారు. కొత్తగా బిజెపి ప్రభుత్వం తెచ్చిన వివి-జి రామ్ జీ చట్టంలోనైనా పట్టణ పేదలకు ఉపాధి కల్పించే ఆలోచన చేస్తారేమో అనుకుంటే పేదలకు నిరాశే మిగిలిందన్నారు. దేశవ్యాప్తంగా ఎల్ నినో కరువు కమ్ముకుంటున్నదని తక్షణమే కరువు మండలాలను ప్రకటించి విలీన గ్రామాలతో పాటు పట్టణ పేదలందరికీ వి-బిజి రామ్ జి పనిని విస్తరింప చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి వస్తే 150 రోజులు పనిని కల్పిస్తామని, రూ. 300 కూలీ ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేశారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న దేని గురించి మాట్లాడటం లేదని, కొత్తగా జాబ్ కార్డులను ఇవ్వడం లేదని ఉన్న జాబ్ కార్డులలో కొత్త పేర్లను చేర్చడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వమేమో ఆన్లైన్ మస్టర్, ఉదయం సాయంత్రం పని చేసే దగ్గర రెండుసార్లు ఫోటోలు పేరుతో కూలీలను వేధిస్తున్నారని విమర్శించారు. ఆన్లైన్లో మస్టర్ వేయాలంటే 4జి లేదా 5జి ఫోన్ ఉంటేనే సాధ్యం అవుతున్నది. నెట్వర్క్ లేని దగ్గర పనిచేసిన కూడా ఫోటోలు అప్లోడ్ కావడం లేదని ఫలితంగా కూలీలకు వేతనాలు ఇస్తారనే గ్యారెంటీ లేకుండా పోయిందని అన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు తాగడానికి మంచినీళ్లు, మెడికల్ కిట్, సమ్మర్ అలవెన్స్ వంటివి అమలు కావడం లేదని చేసిన పనికి ఆన్లైన్ పేమెంట్ పేరుతో వారం వారం చెల్లింపులు లేకుండా పోయాయని తెలిపారు. ఇప్పటికైనా అన్ని గ్రామాలలో కూలీలకు పోస్ట్ ఆఫీస్ ల ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలీలకు పనిమీద అవగాహన కల్పించి పని చేపిస్తున్న సీనియర్ మేట్లను మరియు సాధారణ మెట్ల సర్వీసును ప్రభుత్వం గుర్తించడం లేదని తక్షణమే వారిని గుర్తించి కనీస వేతనాలను నిర్ణయించి ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెరిగిన ధరల కనుగుణంగా కనీస వేతనాలను పెంచాలని, ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రోజు అనగా నవంబర్ 6న హైదరాబాద్ కమిషనరేట్ ముందు జరిగే ధర్నాలో ఉపాధి కూలీలు, సిబ్బంది పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు.

అక్రమంగా నిల్వ ఉంచిన దీపావళి టపాసులపై టాస్క్‌ఫోర్స్ దాడులు

-రూ.లక్ష విలువైన టపాసులు స్వాధీనం

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :



దీపావళి పండుగ నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా టపాసులు నిల్వ ఉంచి విక్రయించే వారిపై ఖమ్మం పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులుకొరడాఝళిపించారు. ఖమ్మం నగరంలోని చర్చికాంపౌండ్ రోడ్డులో రంగచారి హాస్పిటల్ ఎదురుగా వున్నా నల్లా బాలకృష్ణ దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన టపాసులపై టాస్క్‌ఫోర్స్ సిఐ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి సుమారు రూ.లక్ష విలువైన టపాసులను స్వాధీనం చేసుకొని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ మాట్లాడుతూఎలాంటి అనుమతులు లేకుండా టపాసులను నిల్వ ఉంచడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ప్రమాదం కలిగించే విధంగా నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దీపావళి పండుగను ప్రజలందరూ సురక్షితంగా జరుపుకోవాలని, అనుమతులు కలిగిన విక్రయ కేంద్రాల నుంచే టపాసులు కొనుగోలు చేయాలని సూచించారు. అక్రమ టపాసుల నిల్వలు, విక్రయాలపై సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలు సాగు చేయాలి

మిర్యాలగూడ, నవంబర్ 5 (మీడియా టుడే):



మిర్యాలగూడ మండలంలోని తెలంగాణ సీడ్స్ విత్తన విక్రయ కేంద్రాన్ని వ్యవసాయ అధికారి ఏడీఏ, సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి విత్తనాలను విక్రయించరాదని డీలర్లకు సూచించారు. అనంతరం రైతులతో మాట్లాడి, ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, రానున్న నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా కంది, పెసర, మినుము, శనగ, నువ్వులు వంటి ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. భూగర్భ జలాలు, నీటి వనరులను సంరక్షించడంతో పాటు రైతులు ఆర్థికంగా లాభపడేలా పంటల మార్పిడికి ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి, రైతులు, డీలర్లు, తదితరులు పున్నారు.

అదనపు జిల్లా న్యాయమూర్తిగా రాంప్రసాదరావు

భద్రాద్రికొత్తగూడెం, నవంబర్ 5 (మీడియా టుడే):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తిగా డి. రాంప్రసాదరావు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. కొత్తగూడెంలో ఇప్పటివరకు మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తిగా వ్యవహరించిన ఎస్. సరిత హైదరాబాద్ బదిలీ పై వెళ్లారు.డి రాంప్రసాదరావు 2023 ఫిబ్రవరిలో అదనపు జిల్లా న్యాయమూర్తిగా మొదటగా ఖమ్మంలో నియమితులై మూడు సంవత్సరాలు కొనసాగారు. తర్వాత హైదరాబాదులోని కూకట్ పల్లి కోర్టులో అదనపు జిల్లా జడ్జిగా ఆరు నెలలు కొనసాగారు.కూకట్ పల్లి నుండి బదిలీపై కొత్తగూడెంలో నియమితులయ్యారు.కొత్తగూడెంలో ఇప్పటివరకు అదనపు జిల్లా న్యాయమూర్తిగా వ్యవహరించిన ఎస్. సరిత హైదరాబాదుకు బదిలీపై వెళ్లారు. అలాగే కొత్తగూడెంలో రెండవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ గా పదవి బాధ్యతలు నిర్వహిస్తున్న మేజిస్ట్రేట్ బి.రవికుమార్, కొత్తగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గా గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు.

పశువులకు నట్టల నివారణ మందు పంపిణీ

హైపర్ జిన్ ద్రవంతో నట్టలు క్షీణించి పశువుల్లో ఎదుగుదల

పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ రమేష్ బాబు,

మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్



గజ్వేల్ నవంబర్ 5 (మీడియా టూ డే)

పశువుల్లో వ్యాధినిరోధక శక్తి పెంచేందుకు నట్టల నివారణ మందు పంపిణీ చేస్తున్నట్లు పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ రమేష్ బాబు, మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్ తెలిపారు.గురువారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో వార్డు కౌన్సిలర్ గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారం రోజుల పాటు మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో యుద్ధ ప్రాతిపదికన పశువులకు నట్టల నివారణ మందు వేస్తున్నట్లు తెలిపారు.లేగలు దూడలు మట్టి తినడంతో రక్తం క్షీణించి వ్యాధుల బారిన పడతాయని, పుట్టిన రోజు నుండి ఆరు నెలల పాటు ప్రతి 15 రోజులకు ఒకసారి హైపర్ జిన్ ద్రవం తినిపిస్తే నట్టలు క్షీణించి త్వరగా ఎదిగి ఎదకు వస్తాయని అన్నారు. పశువుల ఆరోగ్యం కాపాడితేనే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది హాజీ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక న్యాయ సహాయ కేంద్రం

- సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 5, (మీడియా టుడే):



వృద్ధుల హక్కుల పరిరక్షణతో పాటు వారికి అవసరమైన న్యాయ సలహాలు, సహాయం అందించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ న్యాయ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ రిబ్బన్ కట్ చేసి ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృద్ధులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆస్తి సంబంధిత వివాదాలు, పిల్లల నిర్లక్ష్యం, పోషణ, సంరక్షణ వంటి సమస్యలు ఎదురైనప్పుడు ఈ కేంద్రం ద్వారా న్యాయ సలహాలు, అవసరమైన న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. వృద్ధులు గౌరవప్రదమైన, సురక్షితమైన జీవితాన్ని గడిపేలా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్స్ పావని, సాహితి, ఆర్డీఓ కార్యాలయ డిప్యూటీ ఏవో లక్ష్మణ్, పారా లీగల్ వాలంటీర్లు భారతి, రాజకుమారి, జానకిరామ్, వీరభద్రం, లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు..

గద్వాల లో పట్టపగలు దొంగతనం

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు

(నవంబర్ 05)



గద్వాల గవర్నమెంట్ హాస్పిటల్ వెనక సయ్యద్ కార్పెంటర్ వర్క్ షాప్ లో 102500 రూపాయలు దొంగతనం జరిగినది ఇంటిపని కిటికీలు తలుపుల కొరకు కస్టమర్ ఇచ్చిన డబ్బులను ప్యాంట్ లో పెట్టుకొని పక్కన తగిలించాడు.పని బట్టలు వేసుకొని పని నిమిత్తం బయటకు వెళ్ళాడు.షాప్ లో ఉన్న వ్యక్తి కూడా మూత్రానికి బయటకు వెళ్ళిన వెంటనే వచ్చి తీసుకున్నాడు.ఈ వీడియో లో కనిపిస్తున్న వ్యక్తి మీకు ఎక్కడైనా కనిపించిన మీకు తెలిసిన దయచేసి గద్వాల టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు

కల్లెడలో నూతన వారాంతపు సంతను ప్రారంభించిన సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్



పర్వతగిరి,నవంబర్ 5, మీడియా టుడే

వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, కల్లెడ గ్రామంలో ఎల్లమ్మ గుడి ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వారాంతపు సంతను గురువారం గ్రామ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గురువారం కల్లెడ గ్రామంలో వారాంతపు సంత నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, వ్యాపారులు ఈ సంతను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారాంతపు సంత ఏర్పాటుతో స్థానిక ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుబాటులోకి రావడంతో పాటు వ్యాపారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వెంకటేశ్వరరావు,మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షురాలు సావిత్రి,వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము రమేష్, పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్, అన్నారం సర్పంచ్ మహేందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు భోనగిరి దుర్గేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా నమోదుపై బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల ముఖ్య సమావేశం



ఆలేరు ఆర్సీ, నవంబరు05/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో గురువారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ముఖ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితా నమోదు ప్రక్రియపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలోని ప్రతీ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో భాగస్వాములై ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ వార్డుడ గ్రామంలో ఇన్చార్జి బాధ్యత తీసుకొని, అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, ఓటర్ల నమోదులో పాటించాల్సిన వ్యూహాలపై ఆయన పలు దిశానిర్దేశాలు ఈ సమీక్షా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మున్సిపల్ అధ్యక్షులు జంగ శ్రీను, మాజీ మార్కెట్ చైర్మన్లు తీపిరెడ్డి మెగా రెడ్డి, కొణతం యాకోబ్ రెడ్డి, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు కొండ సోమల్లు, మండల ప్రధాన కార్యదర్శి గిరిగాని శ్రీనివాస్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్,జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్,దాసరి తిరుమలేష్, దబెట్టి శైలజ, కోక బిక్షం, బీసీ సెల్ మండల అధ్యక్షులు పానుగుల విష్ణుమూర్తి, మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత, మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు కట్ట ఇందిరా జ్యోతి, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, నాయకులు అండెం రాజి రెడ్డి, ఎలుగు సోమయ్య, వర్రే శ్రీనివాస్, బండి వెంకటేష్, బండి రాజు, దొండ నరసయ్య, నేర్లకంటి మచ్చగిరి, చెడిపల్లి రఘుపతి, అన్నందాస్ విద్యాసాగర్, చెత్తరాశి వెంకన్న, మంచే గోవర్ధన్,ఎలగందుల అమరేందర్,పబ్బు ప్రవీణ్, పసునూరి యాదయ్య, మలిపెద్ది మల్లారెడ్డి,తాటి లక్ష్మణ్, పొన్నెబోయిన మచ్చగిరి, నల్ల ప్రభుకర్, దాసరి నవీన్, బండెల శ్రీను, దాసరి నరేష్,కొంపెల్లి మల్లేష్, చుక్క కృష్ణ, మొరిగాల శ్రీనివాస్, కల్వల శోభన బాబు,లోకసాని ఉదయ్ కుమార్ రెడ్డి, కూరెళ్ల ఇంద్ర శేఖర్,మర్రి కృష్ణ, దొండెబోయిన మధు, దొంతర బోయిన మురళి,గజ్జి మల్లేష్, దామోదర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభం

రైతులకు మద్దతు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యం - వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.

సూర్యాపేట, నవంబర్ 05. మీడియా టుడే:

సూర్యాపేట మండలం బాలెంల గ్రామంలో సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ.. రైతులు కష్టపడి పండించిన పత్తికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర అందించడమే లక్ష్యంగా సీసీఐ ద్వారా కొనుగోళ్లు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పత్తిని సిద్ధం చేసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని తమ పంటకు గిట్టుబాటు ధర పొందాలని కోరారు. బాలెంల గ్రామంలో సీసీఐ పత్తి కొనుగోళ్లు ప్రారంభం కావడంతో పరిసర గ్రామాల పత్తి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుందని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి యండి ఫసియోదీన్ ముక్రం, మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు అనంతుల శ్యాంప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, సీసీఐ బయ్యర్ అమిత్, గ్రామ సర్పంచ్ గాలి నగేష్, ఉప సర్పంచ్ బుచ్చి రాములు, మాజీ సర్పంచ్ రామసాని రమేష్, మామిడి మల్లయ్య, వార్డు సభ్యులు సరిపెల్లి మధు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పడిదల రాము, పల్స మధు, ఇంద్రకంటి పరమేష్, షేక్ రహీం, కోడి కిరణ్, పిల్లల నాగరాజు, మిల్లు నిర్వాహకులు మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్రిశూల వైన్స్‌లో 10 రూపాయల అదనంగా దంద

పత్రికల్లో వార్తలు వస్తున్నా నిమ్మకు నీరెత్తిన ఎక్సైజ్ శాఖ.

సూర్యాపేట / పెన్ పహాడ్, నవంబర్ 5. మీడియా టుడే:

మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి సాగుతున్న మద్యం అక్రమ వసూళ్ల పర్వం ఇప్పుడు స్థానికంగా పెను కలకలం రేపుతోంది. ఎమ్మార్పీ ధరల కంటే అదనపు వసూళ్లకు పాల్పడుతూ సామాన్య ప్రజలను నిలువునా దోచుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రంలోని త్రిశూల వైన్స్ లో జరుగుతున్న ఈ బహిరంగ దోపిడీపై గురువారం దుబ్బ తండ గ్రామానికి చెందిన భూక్య ప్రవీణ్ అనే వ్యక్తి విలేకరుల ముందు మాట్లాడిన విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో, స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.బాధితుడు భూక్య ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం తన ఇంట్లో జరిగే ఒక శుభకార్యం (ఫంక్షన్) నిమిత్తం ఎక్కువ మొత్తంలో మద్యం కొనుగోలు చేయడానికి ఆయన త్రిశూల వైన్స్‌కు వెళ్లారు. అయితే, అక్కడ కౌంటర్ లో ఉన్న సిబ్బంది ప్రతి సీసాపై ఎమ్మార్పీ రేటు కంటే అదనంగా పది రూపాయలు చెల్లించాల్సిందేనని తెగేసి చెప్పినట్లు ఆయన ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ ఎందుకు ఇవ్వాలని నిలదీయగా, అదనపు డబ్బులు ఇస్తేనే సరుకు ఇస్తామని, లేదంటే ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలంటూ సిబ్బంది దురుసుగా సమాధానం చెప్పినట్లు ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒకరిద్దరి సమస్య కాదని, ప్రతిరోజూ వందలాది మంది వినియోగదారులపై జరుగుతున్న నిలువు దోపిడీ అని ఆయన మండిపడ్డారు.ఈ సందర్భంగా ప్రవీణ్ అధికారులకు ఒక కీలక విన్నపం చేశారు. మద్యం దుకాణంలో జరుగుతున్న ఈ అక్రమ వసూళ్లకు సంబంధించి అక్కడ ఉన్న సీసీ కెమెరా రికార్డుల ఆధారంగా పూర్తిస్థాయి విచారణ జరపాలని ఆయన కోరారు. సీసీటీవీ ఫుటేజ్ ని నిష్పక్షపాతంగా పరిశీలిస్తే వినియోగదారులను నిర్వాహకులు ఎలా ఇబ్బంది పెడుతున్నారో ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేట్లకు ఎలా విక్రయిస్తున్నారనే నిజాలు బయటపడతాయని, తద్వారా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. వినియోగదారుల నుంచి ముక్కుపిండి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నా సంబంధిత శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. పలు దినపత్రికల్లో ఈ అక్రమాలపై వరుస కథనాలు వస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాల్సిన ఎక్సైజ్ అధికారులు కళ్ళుండీ చూడలేని కబోదుల్లా వ్యవహరిస్తున్నారని ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.



ఉదాసీనత వల్లే మద్యం వ్యాపారులు ఇంతలా రెచ్చిపోతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా కలెక్టర్ స్పందించి అడ్డుకట్ట వేయాలి. మండల కేంద్రంలో సాగుతున్న ఈ మద్యం అక్రమ వసూళ్ల దందాపై జిల్లా ఉన్నతాధి కారులు తక్షణమే స్పందించాలని సామాజికవేత్తలు, బాధితులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక అధికారులు చూసి చూడనట్లు ఉన్నారని విమర్శలు వస్తున్న నేపథ్యంలో... కనీసం జిల్లా కలెక్టర్ ఐన ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి, ఈ వైన్స్ పై వస్తున్న ఆరోపణల పై సమగ్ర విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘిస్తున్న యజమాని పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) నూతన కమిటీ ఎన్నిక

-ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షులు గా శెట్టి రంగారావు ఎన్నిక



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం సన్నాహక సమావేశం ఖమ్మం మున్నూరు కాపు హాస్టల్ నందు నగర అధ్యక్షులు రాపర్తి శరత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. నూతన జిల్లా అధ్యక్ష – కార్యదర్శులుగా శెట్టి రంగారావు – గోవింద్ శ్రీనివాసరావు, కోశాధికారిగా మాదంశెట్టి హనుమంతరావును ఎన్నుకోవడం జరిగింది..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు మేకల బిక్షమయ్య, మూలగొండ్ల శ్రీహరి,ట్రస్టు బోర్డు చైర్మన్ కనకం జనార్దన్ రావు, కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, రాష్ట్ర నాయకులు కట్ల రంగారావు, భద్రాద్రి కొత్త గూడెం గ్రంధాలయం అధ్యక్షులు పసుపులేటి వీరబాబు, ఏ ఎం సీ చైర్మన్ బండారు నరసింహారావు,సూరంశెట్టి కిషోర్,గాదె లక్ష్మీనారాయణ, పెద్దబోయిన శ్రీనివాసరావు, ఉంగరాల సుధాకర్, చెరుకూరి పూర్ణ, ఎర్రి నరసింహారావు, కటిక కిరణ్, తోట రామారావు, దుగ్గిదేవర నాగేశ్వరరావు, సముద్రాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.ముఖ్య అతిథి కనకం జనార్దనరావు మాట్లాడతూ ప్రస్తుత పరిస్థితి లలో ఖమ్మం జిల్లా కాపు సంఘం ఐక్యతకు మీరు, మేము కలిసి కృషి చేయుటకు తగు సలహా సూచనలు ఇచ్చినారు. రానున్న కాలంలో సంఘ సభ్యులు ప్రతి ఒక్కరు వారు ఏ కమిటీలలో ఉన్నా సంఘ సభ్యత్వం చేసి ట్రస్టు బోర్డు ద్వార ఎన్నిక జరగాలని సూచించారు.నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు శెట్టి రంగారావు మాట్లాడుతూ ప్రతి గ్రామం ప్రతి మండలం నందు మున్నూరు కాపు కుల బంధువులను కలుపుకొని సంఘం సభ్యత్వంలు చేర్పించి విస్తృతంగా మన సంఘ సభ్యత్వమును బలోపేతం చేసుకోవాలని అందుకు కుల బంధువులందరూ సహకరించాలని కోరారు. ఒక్క రోజు టైంలోనే నేటి సన్నాహక సమావేశంకు ఇంతమంది కుల బంధువులు రావడం చాలా ఆనందంగా ఉన్నదని వారందరికీ ధన్యవాదాలు తెలియచేశారు. రానున్న కాలంలో పేద విద్యార్థులకు, పేద కుటుంబాలకు అండగా ఉంటుందని రాజకీయాలకు అతీతంగా ఈ కమిటీ మున్నూరు కాపుల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తుందని ఖమ్మం నగరమే కాకుండా జిల్లా మొత్తం తిరిగి మిగతా కమిటీలు పూర్తి చేసుకుంటామని పాత తరం కుల పెద్దలు కీర్తి శేషులు మలిశెట్టి వరదయ్య, కనకం సత్యం, మేకల సంగయ్య,బొమ్మిశెట్టి నారాయణ, రాపర్తి రంగారావు మరియు నిమ్మల శంకరరావు ఆశయ సాధనలో అడుగులు వేస్తూ ఈ కమిటీ ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భైరిశెట్టి శ్రీనివాసరావు, గంగశెట్టి శ్రీనివాస్, పెళ్లూరు విజయ్ కుమార్,సి హెచ్ విప్లవ కుమార్, పసుపులేటి ఉపేందర్, వెంకట్ నాయుడు, వెన్న పండు, నితిన్ పసుపులేటినాగరాజు,వాసంశెట్టి సాయికృష్ణ, చెరుకూరి ఉష, బాసెట్టి శ్రావ్య, నిమ్మల సుకన్య తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులను పరిచయం చేసి వారికి శాలువాలు కప్పి సన్మానం చేయడం జరిగింది.

మురసు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఎంపీ రఘురామ్ రెడ్డి ఎమ్మెల్యే జారె విస్తృత పర్యటన

(మీడియా టుడే)నవంబర్ 5 అశ్వారావుపేట

నియోజకవర్గం ప్రతినిధి మధు

వరదలతో దెబ్బతిన్న ఇళ్లు పంట పొలాలు రహదారులు చెరువుల పరిశీలనబాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటాంమురసు తుఫాన్ ప్రభావంతో అశ్వారావుపేట మండలంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు వరద ప్రవాహం కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి గారు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు గారు మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు గారితో కలిసి విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారుఈ సందర్భంగా వరద నీటి ఉధృతికి దెబ్బతిన్న ఇళ్లను పంట పొలాలను రహదారులను చెరువులను పరిశీలించి స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు వరదల కారణంగా ప్రజలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి పంటలు దెబ్బతిన్న రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారుప్రకృతి విపత్తుల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు వరదల వల్ల నష్టపోయిన బాధితులందరికి న్యాయం జరిగేలా నష్టాన్ని అధికారులు సమగ్రంగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని సూచించారు బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని తెలిపారు వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టి రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని చెరువులు కాలువలు నీటి ప్రవాహ మార్గాలను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు అదేవిధంగా ప్రజలకు తాగునీరు విద్యుత్ వైద్యం వంటి అత్యవసర సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారుప్రజా జీవనం యథావిధిగా కొనసాగించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో




పనిచేయాలని అవసరమైన చోట తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు ముఖ్యంగా రైతులు నష్టపోకుండా వారికి ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

32 జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్(ఎన్ సి ఎస్ సి) పోటీల్లో ద్వితీయ బహుమతులు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,నవంబర్ 05:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండల కేంద్రంలోని వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్ 9వ తరగతి విద్యార్థులు నేమతుల్లా బేగ్ మరియు పర్నే ప్రణీత్ రెడ్డి లకు ఆక్వా ఫోనిక్స్ గ్రావెల్ బెడ్ ఫార్మింగ్ ప్రాజెక్ట్ మీద 32వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ (ఎన్ సి ఎస్ సి) పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.అనంతరం



పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ మాట్లాడుతూతమ ప్రాజెక్టు ద్వారా విజ్ఞాన శాస్త్రంలో నూతన ఆలోచనలను ఆవిష్కరించిన విద్యార్థులను మరియు గైడ్ టీచర్ వెలిమినేటి మల్లేష్ ని అభినందనలు తెలిపారు.రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అస్మా, నాగరాజు,స్వామి, ముత్యాలు,సునీత, అనిత,సుధారాణి,శాంతి, సరిత, విద్యసాగర్ సాయి, వెంకట్ కాంబ్లీ,అనిల్, విజయ,జానకి,గాయత్రీ, రాజేశ్వరి,శోభ,ఉమా భారతి,ఉమా,అంజలి, సింధు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట ప్రాథమిక పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయుడిగా ఇల్లా సూరయ్య బాధ్యతల స్వీకరణ

నూతన ప్రధానోపాధ్యాయుడికి ఘనంగా సన్మానం..

పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా : ఇల్లా సూరయ్య

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్



చెన్నారావుపేట ప్రాథమిక పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయుడిగా ఇల్లా సూరయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి మనుపాటి పాపమ్మ, పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు,పీఆర్టీయూటీఎస్ వరంగల్ జిల్లా పూర్వ అధ్యక్షులు ఈధునూరి రవీందర్ రెడ్డి, చెన్నారావుపేట గ్రామ ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్ హాజరై నూతన ప్రధానోపాధ్యాయుడు ఇల్లా సూరయ్యను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ప్రధానోపాధ్యాయుడు ఇల్లా సూరయ్య మాట్లాడుతూ..గ్రామ ప్రజలు, గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,ఉపాధ్యాయులు,పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయుల సహకారంతో పాఠశాల అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పాఠశాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టిగా పనిచేస్తానని పేర్కొన్నారు. అందరి సహకారంతో పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పూజారి సురేందర్, బానోతు వెంకన్న, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అనిల్ కుమార్ వూదోట, మర్రి రాజు, కోర్పొజు మంజుల, కన్యధార అనిల్ కుమార్, ఆరాధన, క్రాంతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

వరద బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య

మీడియా టుడే/ సత్తుపల్లి
నవంబర్ 5.



సత్తుపల్లి మురసు తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు సత్తుపల్లి పట్టణంలోని కేసీఆర్ కాలనీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వరద నీటిలో మునిగిపోవడంతో కింద అంతస్తుల్లో నివసిస్తున్న 32 మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య కేసీఆర్ కాలనీకి చేరుకుని వరద బాధిత కుటుంబాలను పరామర్శించారు. వరద ప్రభావానికి గురైన ఇళ్లను పరిశీలించి, బాధిత కుటుంబాలతో మాట్లాడి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వరద నీరు ఇళ్లలోకి చేరడంతో ఇంట్లోని సామగ్రి, నిత్యావసర వస్తువులు దెబ్బతిన్నాయని బాధితులు ఆయనకు వివరించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పిన సంద్ర వెంకట వీరయ్య, ఆపద సమయంలో అధైర్యపడవద్దని, వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. వరదల కారణంగా నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి తగిన సహాయం అందించాలని కోరారు

ఎల్‌నినో ప్రభావంపై అవగాహన ఇంకుడు గుంతల నిర్మాణానికి పిలుపు

- జలసిరి కార్యక్రమంపై ఇంటింటా ప్రచారం చేపట్టిన సమితి సింగారం ప్రజాప్రతినిధులు

మణుగూరు, నవంబర్5(మీడియా టుడే):



రాబోయే ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ మార్పులు, భూగర్భ జలాలపై వాటి ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యుడు ఎస్కే రహీం పాషా గ్రామంలో విస్తృతంగా పర్యటిస్తూ జల సంరక్షణ ఆవశ్యకతను వివరించారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'జలసిరి' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ప్రజలకు సూచించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంచుకోవచ్చని, భవిష్యత్తులో నీటి కొరతను నివారించేందుకు ప్రతి కుటుంబం జల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని కోరారు.అలాగే గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి పనుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఉపాధి పుస్తకాలు అందించడంతో పాటు పని కల్పించే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. గ్రామీణ ఉపాధి అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జక్కుల అశోక్ కుమార్, పలువురు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాటరింగ్ బిల్లుల కోసం లక్ష లంచం

-ఏసీబీ వలలో జిల్లా యువజన క్రీడా అధికారి మరియు కంప్యూటర్ ఆపరేటర్


మహబూబ్‌నగర్, నవంబర్ 5 మీడియాటుడే, ప్రతినిధి:

– క్యాటరింగ్ బిల్లులను ప్రాసెస్ చేసి చెక్కులు ఇచ్చేందుకు ఫిర్యాదుదారుడి నుండి రూ. 1 లక్ష లంచం తీసుకుంటూ జిల్లా యువజన మరియు క్రీడా శాఖకు చెందిన ఇద్దరు అధికారులు ఏసీబీ అధికారులకు చిక్కారు.ఫిర్యాదుదారుడి ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు వల వేసి వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.పట్టుబడిన అధికారులుఏఓ-1 – జె. రాజశేఖర్ రెడ్డి, జిల్లా యువజన ఉ క్రీడా అధికారి మహబూబ్‌నగర్ఏఓ-2 – జి. ఉమేష్, కంప్యూటర్ ఆపరేటర్, జిల్లా యువజన ఉ క్రీడా అధికారి కార్యాలయం, మహబూబ్‌నగర్ఫిర్యాదు దారుడికి సంబంధించిన క్యాటరింగ్ బిల్లులను పరిష్కరించి చెక్కులు మంజూరు చేయడానికి నిందితులు రూ. 1,00,000/- డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం ఏసీబీ బృందం దాడి నిర్వహించి లంచం సొమ్మును స్వాధీనం చేసుకుంది.నిందితులపై అవినీతి నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

"సిసి రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన సర్పంచ్ ఏఎంసి చైర్మన్

20 లక్షలతో వెన్కేపల్లిలో కొత్త శోభ మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్



నవంబర్ 5 : సైదాపూర్ మండల కేంద్రంలోని జంట గ్రామాలైన వెన్కేపల్లి గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి ప్రభాకర్ కృషితో గ్రామానికి సుమారు 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను గురువారం రోజున స్థానిక సర్పంచ్ సునీత రవీందర్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్ సింగిల్ విండో చైర్మన్ పంతంగి రవీందర్ లతో కలిసి సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యత పరిమాణాలతో గ్రామంలోని మట్టి రోడ్డు లేకుండా సిసి రోడ్లను చేయాలని వారు సర్పంచ్ ని కోరారు గ్రామానికి నిధులు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ వెన్నంపల్లి సింగిల్ విండో చైర్మన్ పంతంగి రవీందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండల్ రెడ్డి ఉపసర్పంచ్ వినయ్ కుమార్ స్థానిక సీనియర్ నాయకులు గుండారం శ్రీనివాస్ మేకల రాజకుమార్ తాళ్లపల్లి చిన్న వెంకటేశం వెల్ది రాజు యాదగిరి వార్డు సభ్యులు కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

సొర్లరావులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోనిగొట్టుల గడ్డ తండాలో భక్తి పారవశ్యం

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం



మీడియా టుడే ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 5

మూడు రోజులపాటు హోమాలు, ప్రత్యేక పూజలు -- భారీగా తరలివచ్చిన భక్తులు, ప్రజాప్రతినిధులు మహేశ్వరం నియోజకవర్గ / కందుకూరు కందుకూరు మండలం సొర్లరావులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొట్టుల గడ్డ తండాలో గత మూడు రోజులుగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తి పారవశ్యాన్ని నింపాయి. హోమాలు, ప్రత్యేక పూజలతో తండా మొత్తం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాల నడుమ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఆలయ నిర్మాణం గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీక: ఎం. కోదండరెడ్డిఈ సందర్భంగా రైతు కమిషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు ఎం. కోదండరెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాల నిర్మాణం ఆధ్యాత్మిక చైతన్యానికి, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. భక్తి భావంతో గ్రామస్తులంతా ఏకమై ఆలయ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.భక్తి కార్యక్రమాలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబం: చిగురింత పారిజాత నర్సింహారెడ్డి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో దేవాలయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామ ప్రజలంతా కలిసికట్టుగా ఇంతటి వైభవమైన కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని, ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయి: తీగల కృష్ణారెడ్డిమహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తిభావంతో పాటు సామాజిక ఐక్యత కూడా బలపడుతుందని అన్నారు. భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆలయం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక అభివృద్ధికి ప్రాధాన్యత: దేప భాస్కర్ రెడ్డిటీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో భాగంగా ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గొట్టుల గడ్డ తండాలో గ్రామస్తుల సహకారంతో ఇంతటి గొప్ప కార్యక్రమం నిర్వహించడం ప్రశంసనీయమని తెలిపారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన ప్రతి ఒక్కరినీ అభినందించారు.గ్రామ ప్రజల సహకారంతో ఆలయ నిర్మాణం -- సర్పంచ్ ఇస్లావత్ శ్రీను నాయక్సొర్లరావులపల్లి గ్రామ సర్పంచ్ ఇస్లావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆశీస్సులు, సహకారంతోనే ఆలయ నిర్మాణం మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం సాధ్యమైందని తెలిపారు. గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ తీగల అనిత రెడ్డి మాజీ జడ్పీటిసి ఫ్లోర్ లీడర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, జైత్వారం గ్రామ సర్పంచ్ బైరు కొండల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాణా ప్రతాపరెడ్డి,బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.అలాగే ఆలయ చైర్మన్ కొర్ర రాజు, ఆలయ అధ్యక్షుడు జర్పుల రవి, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కొర్ర పద్మారవి నాయక్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

మురసు తుఫాన్ నష్టాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి

- శాఖల వారీగా క్షేత్రస్థాయి అంచనాలు.. శనివారం ప్రభుత్వానికి నివేదిక పంపాలి: కలెక్టర్ ంకిత్

కొత్తగూడెం, నవంబర్5(మీడియా టుడే):

మురసు తుఫాన్ ప్రభావంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ శాఖలకు జరిగిన నష్టాలపై సమగ్ర అంచనాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో తుఫాన్ ప్రభావం, నష్టాలు, పునరుద్ధరణ చర్యలపై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వివరాలు నమోదు చేయాలని సూచించారు.అన్ని శాఖలు తమ పరిధిలో జరిగిన నష్టాల వివరాలను శుక్రవారం లోగా సమర్పించాలని, వాటిని క్రోడీకరించి శనివారం ప్రభుత్వానికి సమగ్ర నివేదిక పంపాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

పంటలు, విద్యుత్, చెరువులకు నష్టం..

వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదిక ప్రకారం సుజాతనగర్ మండలంలో కూరగాయల పంటలు, దమ్మపేట మండలంలో ఆయిల్‌పామ్ పంటలు దెబ్బతిన్నాయి. పంట నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి వివరాలు సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు.విద్యుత్ శాఖ పరిధిలో సుమారు 100 స్తంభాలు దెబ్బతినగా, 35 స్తంభాలను పునరుద్ధరించినట్లు అధికారులు తెలిపారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో పనులకు ఆటంకం ఏర్పడిందని, ప్రత్యామ్నాయ ఫీడర్ల ద్వారా విద్యుత్ సరఫరా పునరుద్ధరించినట్లు వివరించారు. మిగిలిన నష్టాల వివరాలను జీపీఎస్ కోఆర్డినేట్లతో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. నీటిపారుదల శాఖ పరిధిలో దెబ్బతిన్న ఏడు చెరువుల నష్టం అంచనాలను శుక్రవారం మధ్యాహ్నంలోగా అందించాలని ఆదేశించారు.



ఇళ్లు, రహదారులు, తాగునీటి సరఫరాపై సమీక్ష..

అశ్వారావుపేట మున్సిపాలిటీలో రహదారులు, డ్రైనేజీలకు స్వల్ప నష్టం వాటిల్లగా, ఆరు ఇళ్లు తీవ్రంగా, మరో 15 నుంచి 20 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు జరిగిన నష్టాలను రెండు రోజుల్లో అంచనా వేసి నివేదిక ఇవ్వాలని గృహ నిర్మాణ శాఖను కలెక్టర్ ఆదేశించారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలో రెగ్యులర్ ఏఈ లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా వెంటనే ఏఈని నియమించాలని పంచాయతీరాజ్ ఈఈకి సూచించారు. జూలూరుపాడు, అశ్వారావుపేట ప్రాంతాల్లో గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థకు స్వల్ప నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. గండుగులపల్లి ఐపీఎస్ వద్ద విద్యుత్ అంతరాయం కారణంగా తాగునీటి సరఫరాకు ఆటంకం ఏర్పడినా, ప్రస్తుతం పునరుద్ధరించినట్లు వివరించారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో డ్రైనేజీ గోడకు స్వల్ప నష్టం వాటిల్లగా మరమ్మతులు చేపట్టారు. జాతీయ రహదారులపై ఏర్పడిన చిన్నపాటి గుంతలను వెంటనే పూడ్చాలని కలెక్టర్ సూచించారు.తుఫాన్ నష్టాల అంచనాల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నిర్దేశిత గడువులోగా పూర్తి వివరాలతో నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.

సంత్ శిరోమణి గురు రవిదాస్ 650వ జయంతి సందర్భంగా "గ్రామ పెద్దల ఆత్మీయ సమ్మేళనం"



ఆలేరు ఆర్సీ, నవంబరు05/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో సామాజిక సమరతా వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా సంతోష్ శిరోమణి గురు రవిదాస్,650వ జయంతి సందర్భంగా ఆలేరు పట్టణ కేంద్రంలో శ్రీ రామకృష్ణ విశ్వవిద్యాలయంలో, గ్రామ పెద్దల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్రీయ సేవా సంఘ నాయకులు, బండరాజుల శంకర్, అధ్యక్షతన జరిగింది.వారు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసమర నేతర ఆధ్వర్యంలో గ్రామ పెద్దల ఆత్మీయుల సమ్మేళనం నిర్వహించామని,గ్రామాలలో అన్ని కులాలు అందరూ ఆదర్శంగా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.జిల్లా అధ్యక్షులు కెవి ప్రసాద్ గౌడ్, అనంతరం ఇతర కులాల నుండి సామాజిక కులాలు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ పెద్దలు,జనగాం శ్రీపాల్ రెడ్డి, కొల్లూరు మాజీ సర్పంచ్ గాజుల నరసయ్య యాదవ్,కొల్లూరు ఉపసర్పంచ్ గాజుల దశరథ,బండి వెంకటేష్, మాల సంఘం పెద్దలు దార బాలస్వామి,కొంత మురళి గౌడ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు అచ్చిన బిక్షం,కుమ్మరి సంఘం అధ్యక్షులు కట్కూరి రవి, గ్యాదపాక సుధాకర్, హరిజన సంఘం అధ్యక్షులు రేగళ్ల రాజు,వాటి సభ్యులు దార సురేష్,రేగళ్ల శ్రీనివాస్,రజక సంఘం నాయకులు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రీయ సేవా సంఘ నాయకులు, పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మండలంలోని వివిధ గ్రామాల కుల కులసంఘ సభ్యులను, శాలువాతో సన్మానించారు.

కిసాన్ మేళాతో రైతులకు అవగాహన

రైతులను సమాయత్తం చేయాలి - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి
నాగరాజు (నవంబర్ 05)



ప్రభుత్వం ఈనెల ఏడవ తేదీ నుంచి 9 వరకు వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట గ్రామంలో నిర్వహిస్తున్న కిసాన్ మేళాకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలి వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ తెలిపారు. కిసాన్ మేళాతో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కలుగుతుందని అన్నారు. కిసాన్ మేళాకు బస్సుల ఏర్పాట్లు, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ గురువారం క్యాంపు కార్యాలయం నుంచి జిల్లాలోని అన్ని మండలాల అధికారులతో వేబేక్స్ సమావేశంలో మాట్లాడారు. కిసాన్ మేళాకు పెద్ద ఎత్తున రైతులు రావడం వలన వారికి నూతన వ్యవసాయ పద్ధతులు, ఆధునిక యంత్రాలు, ఇతరత్రా వ్యవసాయానికి సంబంధించిన సమగ్ర విషయాలు తెలుస్తాయన్నారు.ఈ నెల 9న ఉదయం 10 గంటల వరకు బస్సులు అన్ని మండలాలకు చేరుకోవాలని ఆదేశించారు. మొత్తం 50 బస్సుల్లో జిల్లా రైతులు కిసాన్ మేళాకు వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ చేయాలన్నారు. ఎక్కువమంది రైతులు మేళాకు వచ్చేందుకు ఆసక్తి చూపితే అదనపు బస్సులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి బస్సుకు ఒక సమన్వయ అధికారిని నియమించడంతోపాటు అన్ని బస్సుల్లో వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స కిట్స్ తో అత్యవసర వైద్య సహాయం అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఆయా బస్సుల్లో ఉండే అధికారుల ఫోన్ నెంబర్లు సంబంధిత బస్సుల్లో ప్రయాణించే రైతులందరికీ తెలియజేయాలని సూచించారు. దాంతో ఎవరూ కూడా తప్పిపోకుండా ఉండేందుకు జాగ్రత్త పడవచ్చన్నారు. ప్రతి బస్సుపై మండలం పేరు, ఇతర అవసరమైన వివరాలతో పోస్టర్లను అతికించాలన్నారు. 10 బస్సులకు ఒక పోలీస్ అధికారి పర్యవేక్షణ చేస్తారన్నారు. అన్ని మండలాల రైతులకు ఎర్రవల్లి చౌరస్తా సమీపంలో మధ్యాహ్న, రాత్రి భోజనాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులందరినీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కిసాన్ మేళాకు తీసుకెళ్లి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, డీఎస్పీ మొగిలయ్య, డిఏఓ వీరప్ప, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ నాయకుల పై పోలీసుల దాడి అమానుషం,అక్రమం

పోలీసుల దుశ్చర్యల ను తీవ్రంగా ఖండించిన

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర

మీడియా టుడే ఖమ్మం (అర్బన్)



ఖమ్మం : హైదరాబాదులో క్రైస్తవ యువతుల మీద జరిగిన దాడిని నిరసిస్తూ ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన క్రైస్తవ నాయకులపై లాఠీ ఛార్జ్ చేయడం అమానుషం దుర్మార్గం అని ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి మండిపడ్డారు. ఫిర్యాదు చేయడానికి వచ్చిన క్రైస్తవ నాయకులపై లాఠీచార్జీ చేసే అధికారం పోలీసులకు ఎవరిచ్చారు అన్నారు.పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడిన ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్, జాన్ మస్క్, జి. విజయరాజు, ఎం. సాల్మోన్ రాజు..దాడి చేసిన వారికి రాచ మర్యాదలు. బాధితులపై దాడికి దిగిన పోలీసులు...యువతుల మీద జరిగిన దాడిని నిరసిస్తూ ఫిర్యాదు చేయడానికి బడంగ్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన క్రైస్తవ నాయకులు ఫిర్యాదు చేయడానికి వచ్చిన క్రైస్తవ నాయకులపై లాఠీచార్జీ చేసిన పోలీసులు గాయపరిచారు.పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడిన ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్, జాన్ మస్క్, జి. విజయరాజు, ఎం. సాల్మోన్ రాజు,దాడి చేసిన పోలీసుల పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిశీచ్చారు.

గద్వాలలో రైల్వే గేట్ 98 వద్దే ఆర్ఓబీ నిర్మించాలి

కాలనీవాసుల ర్యాలీ

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (నవంబర్ 05)

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రెండో రైల్వే గేటు (గేట్ నెం. 98) వద్దే రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ స్థానిక కాలనీవాసులు, ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ప్లెక్సీలు నినాదాలతో రోడ్లపైకి వచ్చిన ప్రజలు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,80 ఫీట్ల రోడ్డుకు ప్రతిపాదించిన ఆర్ఓబీని వ్యతిరేకిస్తూ ట్రాఫిక్ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావాలంటే ఖచ్చితంగా 98 రైల్వే గేటు వద్దే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాత హౌసింగ్ బోర్డు, 2వ రైల్వే గేట్ కాలనీలతో పాటు వెంకంపేట, ముల్కలపల్లి, తుర్కలోనిపల్లి, బీరవోలు, లత్తిపురం, చేర్ల మరియు గుర్రంగడ్డ తదితర గ్రామాల ప్రజలు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వం మరియు రైల్వే అధికారులు వెంటనే స్పందించి ప్రజల ప్రయోజనార్థం సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు

కౌకుంట్ల బాబయ్య కుటుంబాన్ని పరామర్శించిన TPCC సభ్యులు దేప భాస్కర్ రెడ్డి

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 05 న్యూస్:



మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని అల్కాపురి కాలనీకి చెందిన కౌకుంట్ల రవితేజ సోదరుడు, రిటైర్డ్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ కౌకుంట్ల బాబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఈ నేపథ్యంలో అల్కాపురి కాలనీలో నిర్వహించిన ఆయన దశదిన కర్మ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌకుంట్ల బాబయ్య చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పందుల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు

"విద్యార్థులు ఏకాగ్రహతతో కష్టపడి చదివితేనే భవిష్యత్తు బాగుంటుంది

కెవికె ఆధ్వర్యంలో బాల కార్మిక నిర్మూలన వ్యవస్థ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

జీసీఐ ప్రాజెక్టు సిబ్బంది దమయంతి లత



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 5

సైదాపూర్ మండల కేంద్రంలోలోని గోడిశాల ఉన్నంత పాఠశాల విద్యార్థులు విద్యార్థి దశలో కష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని బాల హక్కులు బాల కార్మిక నిర్మూలన వ్యవస్థ చైల్డ్ హెల్ప్ లైన్ 10 98 పర్యావరణ పరిరక్షణ విద్యార్థులకు నిర్బంధ విద్య హక్కు సమానత్వం పని భద్రత స్వేచ్ఛగా అభిప్రాయాలు వ్యక్తపరిచే హక్కుల చైల్డ్ లేబర్ అనే అంశం పైన విద్యార్థులతో డ్రాయింగ్ వేయించి అందులో ప్రధమ ద్వితీయ కూడా అందజేయడం జరిగింది అన్నారు. గురువారం గొడిశాల ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన ఆమె పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి, పాఠశాల స్థాయిలోనే, భవిష్యత్తులో ఏమవుతామో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని అట్టి లక్ష్యసాధనకు నిరంతరం క్రమశిక్షణతో పట్టుదలతో కృషిచేయాలన్నారు.విద్యార్థి దశలో చదువును నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు కేవలం చదువు ద్వారానే మనకు సమాజంలో గుర్తింపు,గౌరవం వస్తాయని అన్నారు. ప్రభుత్వము ఈ పాఠశాలను కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పించినందున అట్టి సేవలను వినియోగించుకొని మీరు విద్యార్థులు గొప్పవారు అవుతారని అన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ మా ఉపాధ్యాయులు స్వర్ణలత రమ శోభ తిరుపతి సురేష్ చేస్తున్న కృషికి ఇంటి వద్ద మీరు కూడా పిల్లలపై శ్రద్ధ పెడితేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు.

రైతులు వెంటనే స్పందించి కరువు పంట నష్టం నమోదు చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్



మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 5):

అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల పరిధిలో గల రైతులు కరువు పంట నష్టం వెంటనే నమోదు చేసుకోవాలని ఉప్పునుంతల మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల తొమ్మిదవ వరకు గడువు ఉందని మండలంలో పంట నష్టం వివరాలు నమోదు ప్రక్రియ జరుగుతుందని రైతులు వెంటనే స్పందించి పంట నష్టం నమోదు చేయించుకోవాలని సూచించారు.

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్

మంథని, నవంబర్ 05 (మీడియా టుడే)



మంథని పట్టణంలోని గుండా ధనలక్ష్మి రేషన్ దుకాణం పరిధిలోని లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను గురువారం మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ పంపిణీ చేశారు..ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డులతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తోందని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్లు తదితర సంక్షేమ పథకాలు అందనున్నాయని పేర్కొన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గతంలో పేదలకు సన్నబియ్యం అందుబాటులో ఉండేది కాదని, ప్రస్తుతం ప్రజాపాలనలో నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ ద్వారా పేద కుటుంబాలకు మేలు జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మార్వాక నిహారిక , లైసెట్టి రజిత, ఎల్లంకి వంశీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంభోజు సమ్మయ్య, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జల సంరక్షణ - ఎల్ నినో

ముందు జాగ్రత్తగా రెండు 5 హెచ్ పి మోటార్స్ అమర్చడం

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,నవంబర్ 05:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట టౌన్ లో ఎల్ నినో ప్రభావాన్ని గుర్తించి పద్మశాలి కాలనీ లో సంగిశెట్టి శేఖర్ ఇంటి దగ్గర మరియు జనంపల్లి రోడ్ ఎల్లమ్మ గుడి దగ్గర రెండు 5 హెచ్ పి మోటార్స్ అమర్చడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ గరిక సత్యనారాయణ మాట్లాడుతూ రామన్నపేట మండలంలో ఎల్ నినో ముందు జాగ్రత్త గా జల సంరక్షణ నీటిని పొదుపుగా వాడుకోవాలని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పసర్పంచ్ మోటే రమేష్,సెక్రటరీ వంగాల సైదిరెడ్డి,వార్డు మెంబెర్స్,జాడ సంతోష్, సూర్వి హరిబాబు,కొమ్ము శేఖర్,మోటె మహేష్, బండ కవిత లింగస్వామి, అంజద్,నోముల అనిత యాదయ్య,నకిరేకంటి పార్వతమ్మ సుదర్శన్, గొరిగే పారిజాత శేఖర్, కొమ్ము రామస్వామి గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొనారు.



పునర్వాసంలో దివ్యాంగులకు తీవ్ర అన్యాయం జరిగింది

నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జి రాజశేఖర్



మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 5):

అచ్చంపేట నియోజకవర్గం అమరాబాద్ మండలం వటవర్లపల్లి గ్రామము వటవర్లపల్లి గ్రామ పునర్వాసం కార్యక్రమంలో భాగంగా మాకు లెటర్ నంబర్ 3-1/2003 పీట్ ఎన్ టి సి ఏ డేటెడ్ :25.02.2008 . ప్రకారంగా మాకు వయస్సుతో కాని, లింగ బేధంతో కానీ సంబంధం లేకుండా పునర్వాస కార్యక్రమంలో భాగస్వామ్యులను చేసి, మరియు ఎన్ టి సి ఏ గైడ్లైన్స్ ప్రకారంగా పునరావాసం ప్రక్రియలో ఆప్షన్ -2 ను ఏంచుకునే పూర్తి స్వేచ్ఛను కల్పించి, అలాగే సెక్షన్ 24/1, =అస్త్రష్ట్ అఫ్ పర్సన్స్ విత్ దిశబిలిటీస్ యాక్ట్ ,2016 ప్రకారం సాధారణ ప్రజలు పొందుతున్నా పరిహారం కంటే 25 % శాతం ఎక్కువ పరిహారం ఇచ్చి, దివ్యాంగులైన, మా యొక్క భవిష్యత్తు ను రక్షించగలరని మనవి.రెఫ్ : 1. లెటర్ నంబర్.3-1/2003- పీటి,నేషనల్ ట్రైగర్ కన్సర్వేషన్ అథారిటీ ,డేటెడ్ : 25.02.2008. 2. సెక్షన్ 24/1 ఇన్ ది రైట్స్ అఫ్ పర్సన్స్ విత్ దిశబిలిటీస్ యాక్ట్ . 2016, ది గాజట్టే అఫ్ ఇండియా డేటెడ్ : 28.12.2016. ఏమనగా! మేము పర్సన్ విత్ దిశబిలిటీ వర్గానికి చెందిన దివ్యాంగులము.మాది వటవర్లపల్లి గ్రామము, అమ్రాబాద్ మండలం, నాగర్ కర్నూల్ జిల్లా. మా గ్రామ రిలోకేషన్ ప్రక్రియ లో భాగంగా పర్సన్ విత్ దిశబిలిటీ వర్గానికి చెందిన దివ్యాంగులకు సంబంధించి, పునర్వాస పరిహారం పొందే అవకాశం, విలేజ్ రిలోకేషన్ ప్రక్రియలో కల్పించలేదు. కనీసం నేషనల్ టైగర్ కన్సర్వేషన్ అథారిటీ గైడలీనెస్ ప్రకారంగా దివ్యాంగులకు పరిహారం పొందే అవకాశము , ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కాని, విల్లగె రేలోకేషన్ కమిటీ కాని , మా గ్రామములో కానీ, మా గ్రామ పంచాయతీలో కానీ, గ్రామ సభ లో కానీ, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించలేదు. అలాగే పరిహారం పొందడానికి దివ్యాంగా ప్రజల నుండి కనీసం దరఖాస్తు కూడా కోరలేదు. మరియు దివ్యాంగ ప్రజలకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కూడా కల్పించలేదు. కావున దయచేసి దివ్యాంగులైన మాకు లెటర్ నంబర్.3-1/2003- పిటి నేషనల్ ట్రైగర్ కన్సర్వేషన్ అథారిటీ , డేటెడ్ : 25.02.2008 . ప్రకారంగా వయస్సుతో కానీ, లింగ బేధంతో కానీ , సంబంధం లేకుండా పునరావాస ప్రక్రియలో మాకు భాగస్వామ్యులను చేసి మరియు ఎన్ టి ఏ గైడ్లైన్స్ ప్రకారంగా ఆప్షన్ -2 ను ఏంచుకునే పూర్తి స్వేచ్ఛను కల్పించాలని ఎన్ పి ఆర్ డి - ఇండియా సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జ్ ఉ పి ఆర్ డబ్ల్యు డి 2016 యాక్ట్ డిస్ట్రిక్ట్ కమిటీ నెంబర్ వి, రాజశేఖర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సెక్షన్ 24/1, రైట్ అఫ్ పర్సన్స్ విత్ దిశబిలిటీస్ యాక్ట్ ,2016 ప్రకారం సాధారణ ప్రజలు పొందుతున్నా పరిహారం కంటే 25 % శాతం ఎక్కువ పరిహారం ఇచ్చి, దివ్యాంగులైన, మా యొక్క భవిష్యత్తు అని తెలిపారు.

ఈ నెల 7, 8, 9 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం

నిర్వహణ ?జనసమీకరణ, భద్రత, రవాణా సౌకర్యాలపై దిశా నిర్దేశం



నారాయణపేట జిల్లా, నవంబర్ 5, మీడియా టుడే ప్రతినిధి:

ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 7, 8, 9 తేదీలలో వికారాబాద్, నారాయణపేట జిల్లాల్లో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన రవాణా, భద్రత, భోజనం, ప్రజల సమీకరణ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన తాత్కాలిక షెడ్యూల్ అందిందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.?మూడు రోజుల కార్యాచరణ: ఈ నెల 7న రైతుల సమీకరణ, 8న (దీపావళి పండుగ రోజు) మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల సమీకరణ, 9న నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రజల సమీకరణ చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీల వారీగా లక్ష్యాలను నిర్దేశిస్తామని, ఎంపీడీవోలు, ఎంపీఓలు గ్రామ స్థాయి సిబ్బందితో సమావేశమై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.?మహిళలతో ముఖాముఖి: 8వ తేదీ ఉదయం 9 గంటలకు హకీంపేటలో మహిళా సంఘాల సభ్యులతో సీఎం ముఖాముఖి నిర్వహిస్తారని, మహిళలను తీసుకువచ్చే వాహనాలు ఉదయం 8 గంటలకల్లా ప్రాంగణానికి చేరుకునేలా చూడాలని తెలిపారు. ప్రతి బస్సుకు ఒక గ్రామ కార్యదర్శి లేదా జీపీఓను బాధ్యుడిగా నియమించాలని, బస్సులు బయలుదేరే వద్దనే అల్పాహారం, మంచి నీరు అందించాలని పేర్కొన్నారు.?స్టాళ్ల ఏర్పాటు -- వసతులు: హకీంపేటలో రైతుల కోసం వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లు, ఆస్తుల పంపిణీ, ఉచిత భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే మహిళల కోసం సెర్ప్, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో 100 స్టాళ్లతో ఎక్స్‌పో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.?సభా ఏర్పాట్లు: 9న జరిగే బహిరంగ సభకు వచ్చే వాహనాలు సమయానికి చేరుకునేలా చూడాలని, సీఎం రోడ్డు మార్గాన తిరుగు ప్రయాణం అవుతున్నందున అందుకు తగినట్లుగా భోజన ఏర్పాట్లు ప్లాన్ చేయాలన్నారు.?పర్యటన ఏర్పాట్లతో పాటు అనంతరం ఇందిరమ్మ ఇండ్లు, మిషన్ భగీరథ, వీబీజీ రామ్‌జీ పథకాల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు.?ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్, డీఆర్‌డీవో వెంకట్ రాములు, జెడ్పీ డిప్యూటీ సీఈఓ సుజాత, జిల్లా వ్యవసాయాధికారి సక్రియ నాయక్, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి- రేగ కాంతారావు



పినపాక, నవంబర్ 05(మీడియా టుడే):

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ అధ్యక్షుడు రేగ కాంతారావు పిలుపునిచ్చారు. పినపాక మండలం ఈ బయ్యారం అడ్డరోడ్డులోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు .కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగులు, విద్యార్థులు, పట్టభద్రులు ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. పినపాక మండలంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో 70 శాతం లక్ష్యాన్ని సాధించడం హర్షణీయమని, ఈ కృషికి సహకరించిన నాయకులు, కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని కార్యకర్తలకు సూచించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి, వాసు బాబు, కొండేరు రాము, సత్తిబాబు , వెంకటేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ, సత్యం, బుల్లిబాబు, నాగభూషణం, గుమ్మడి గాంధీ,చింతపట్టి సత్యం తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ మహిళలపై దాడి అమానుషం

దాడికి పాల్పడ్డ వ్యక్తులను కఠినంగా శిక్షించాలని

ఖమ్మం జిల్లా క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్





మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో అల్మాస్గూడ ప్రాంతంలో ఆదివారం రోజున ఇద్దరు యువ మహిళలను అసభ్య పదజాలంతో తీవ్రంగా కొట్టినటువంటి సంఘటన కలిసి వేసిందని ఖమ్మం జిల్లా క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తూ స్థానిక ఖమ్మం బైపాస్ రోడ్డు నందు గల ఓ భవనంలో తుంపాల కృష్ణ మోహన్ అధ్యక్షతన వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద బాబు ఆధ్వర్యంలో అత్యవసర మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మీడియా సమావేశంలో ఖమ్మం జిల్లా పీస్ కమిటీ చైర్మన్ అధికార ప్రతినిధి తిమోతి, కార్పొరేషన్ కన్వీనర్ మాచర్ల శేఖర్ బాబు, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సంతోష్, మాట్లాడుతూ దాడి చేసినటువంటి సదరు వ్యక్తిని చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి దాడులు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఇటువంటి హింసాత్మక ఘటనలు జరగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మధ్యకాలంలో రాజ్యాంగపరమైన హక్కులను కూడా ఉల్లంఘిస్తూ చట్టాన్ని తమ చేతులకు తీసుకొని దుశ్చర్యలకు పాల్పడుతున్న అల్లరి మూకులను అరికట్టాలని పోలీస్ శాఖ వారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. వీధిలో తిరిగిన గృహాలకు వెళ్లి ఎవరినైనా మందలించే మతోన్మాదులు ఉగ్రవాదుల్లాగా ప్రవర్తించడ మనేది శోచనీయని ఆవేదన వ్యక్తం చేశారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి క్రైస్తవ సమాజంతో పాటు పౌర సమాజం మానవ దృక్పథంతో అన్ని సంఘాల వాళ్ళు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఖండించాలని పిలుపునిచ్చారు. దాడులకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ సమావేశంలో క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ నియోజకవర్గ సమన్వయకర్తలు రాజరత్నం ఎర్నస్ట్ పాల్ నందిపాటి అభిషేక్ కొత్తపల్లి ప్రసాదరావు గౌరవ సలహాదారులు బిషప్ జాకబ్ బిషప్ జాన్ కాంతారావు రేవ. ప్రవీణ్ రేవ.ఎనోష్ కుమార్, పాస్టర్స్ నూతన్ కుమార్, మంద సంజీవరావు, ఎగ్జిక్యూటివ్స్ పిల్లి దాస్, చిలక రాజశేఖర్, నియోజకవర్గ అధ్యక్షులు అంతటి జగన్, జయ కుమార్, ప్రశాంత్,నతనియల్ ,సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

పునరావాస కేంద్రంలో బాధిత కుటుంబాలకు రూ.5 వేల నగదు, నిత్యావసర సరుకుల పంపిణీ

మంత్రి పొంగులేటి సహకారంతో బాధితులకు ఆర్థిక, నిత్యావసర సాయం



మీడియా టుడే/ సత్తుపల్లి నవంబర్ 5.

మురసు తుఫాన్ కారణంగా వరద ముంపునకు గురై నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అండగా నిలిచారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న బాధితులకు రూ. 5 వేల నగదు, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ పార్క్ ఎదురుగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న సుమారు 100 కుటుంబాలు మురసు తుఫాన్ కారణంగా ఇళ్లలోకి వరద నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యాయి. పరిస్థితిని గుర్తించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ బుధవారం సాయంత్రం బాధిత కుటుంబాలను జేవీఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించి, వారికి అవసరమైన వసతి, ఇతర సదుపాయాలను కల్పించారు.సత్తుపల్లి పర్యటనలో ఉన్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాధితుల పరిస్థితిని తెలుసుకుని, వారికి తక్షణ సహాయం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి సూచించారు. మంత్రి సహకారంతో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పునరావాస కేంద్రంలో ఉన్న బాధిత కుటుంబాలకు రూ. 5 వేల నగదుతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, వరద ప్రభావిత ప్రజలు ఇబ్బందులు పడకుండా అవసరమైన సహాయక చర్యలు నిరంతరం కొనసాగిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మున్సిపల్ చైర్మన్ రిహానా కమల్ పాషా, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నటన

ఆలేరు ఆర్సీ,
నవంబరు05/మీడియా టుడే:
రచయిత డాక్టర్ పోరెడ్డి రంగయ్య
కలం నుండి వెలువడిన కవిత.

ప్రపంచం
ఒక నాటకరంగం.
అందులో ప్రతి ఒక్కరూ
నటులే.
పాత్ర వస్తూ పోతూ
భూత భవిష్య కాలాలకు
వర్తమానం అవుతుంది
వారధి కడుతుంది.
ఈ లోకంలో
ఏ మహా నటనకూ
శాశ్వత స్థానం ఉండదు
అన్నది సత్యోక్తి.
కొందరుశీటారు
తమ సహజ రీతికి భిన్నశీగా
సన్నివేశాన్ని రక్తికట్టిస్తుంటారు.
అలసత్వాన్ని
రక్తగతం చేసుకున్న
ఈ నటశేఖరులు
లేని హుషారు పులుముకొని
ప్రేక్షకుల తమ వైపు తిప్పుకుంటారు
ఆ క్షణకాలం.
మేనిపై చెమటే
మొలవనివ్వని మానసాలు
బాధ్యతారాహిత్యాన్ని
పొన్పుగా పరచుకుంటారు.
జవాబుదారితనాన్ని
నంజుకు తింటుంటారు ఎంచక్కా
మొద్దు నిద్రకు
పల్లవి అందుకుంటారు.
జీవితం ఆసాంతం
నటన ఎలా అవుతుంది!
కొన్ని చేష్టలైనా
ముద్రలుగా శాశ్వతం కావాలి కదా!
ప్రేక్షకులు సామాన్యులు కాదు
వాళ్ళు కూడా
చప్పట్లు మార్మోగెలా కొట్టినట్టు
నటిస్తారు.
జాగ్రత్త సుమా!

గద్దపాక 7వ వార్డు సభ్యుడు నునుగంటి వేణు అకాల మరణం తీరని లోటు

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన వార్డు మెంబర్ల ఫోరం

మృతిచెందిన వార్డు సభ్యుని కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని విజ్ఞప్తి



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 5

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని గద్దపాక గ్రామ 7వ వార్డు సభ్యుడు నునుగంటి వేణు అకాల మరణం చెందడం పట్ల వార్డు మెంబర్ల ఫోరం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా గద్దపాక గ్రామంలో వార్డు మెంబర్ల ఫోరం ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి, నునుగంటి వేణు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. వార్డు మెంబర్ల ఫోరం వ్యవస్థాపకులు నాగబెల్లి జ్యోతి మహేష్, శంకరపట్నం మండల ఇన్‌చార్జి చింతిరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి బండారి భరత్, కో-ఇన్‌చార్జి ఆసిఫ్ అబీభు, మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాకార రమేష్, కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి గుర్తూరి మురళి, వార్డు సభ్యుల నాయకులు పంజాల స్వామి, ఎం.డి. మోయిన్, వెంకటేష్, బూర్ల పలకల శంకర్ రెడ్డి, గడ్డి శ్రీకాంత్, పోతునూరి రాజు, బజ్జూరి శేఖర్ తదితరులతో పాటు గద్దపాక గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులుపాల్గొన్నారు .అనంతరం మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. నాగబెల్లి జ్యోతి మహేష్ ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సహాయం అందించగా, శంకరపట్నం మండల ఇన్‌చార్జి చింతిరెడ్డి రమణారెడ్డి గారు బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ, భవిష్యత్తులో కూడా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్ల ఫోరం తరఫున ప్రభుత్వానికి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ప్రజాసేవలో భాగంగా విధులు నిర్వహిస్తున్న వార్డు సభ్యులు అకాల మరణం చెందితే, వారి కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల మృతిచెందిన వార్డు సభ్యుడు నునుగంటి వేణు కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే తగిన ఆర్థిక సహాయం అందించడంతో పాటు, వార్డు సభ్యుని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి వెంటనే అమలు చేయాలని వార్డు మెంబర్ల ఫోరం ప్రభుత్వాన్ని వినమ్రంగా కోరింది. ప్రజాప్రతినిధులుగా గ్రామ అభివృద్ధి కోసం సేవలందిస్తున్న వార్డు సభ్యుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, ఇలాంటి కష్టకాలంలో బాధిత కుటుంబాలను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యతగా గుర్తించాలని ఫోరం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబానికి సంఘీభావంగా నిలిచి, తమ వంతు సహాయం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. నునుగంటి వేణు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వార్డు మెంబర్ల ఫోరం తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

38బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి

రూ.88.50 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీవోలు జారీ

కుల సంఘాల ప్రతినిధులకు జీవో పత్రాలు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

కార్తీక మాసంలోనే భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసుకోవాలి - ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తి చేయడమే లక్ష్యం

బీసీలకు కేటాయించిన భూములను ఏ ప్రభుత్వం కూడా వెనక్కి తీసుకునే పరిస్థితి లేదు.. అవి బలహీన వర్గాల ఆస్తులు - మంత్రి పొన్నం ప్రభాకర్



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 5

హైదరాబాద్ రాష్ట్రంలో 38 బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ఆయా కుల సంఘాలకు కేటాయించిన భవన నిర్మాణాలకు సంబంధించి రూ.88.50 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవోలు జారీ చేసింది. ఈ మేరకు గురువారం మినిస్టర్ క్వార్టర్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ కుల సంఘాల ప్రతినిధులకు ప్రభుత్వం విడుదల చేసిన జీవో పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారువి.హనుమంతరావు, ఎంపీ సురేష్ షెట్కర్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయ దేవి, మాజీ ఓబీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఇతర కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంఘాల ముఖ్య నేతలు, బీసీ సంక్షేమ శాఖ అధికారులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు,ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవన నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. గతంలో స్థలాలు కేటాయించినప్పటికీ కొన్ని పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిర్మాణాలు ముందుకు సాగలేదని, హెచ్‌ఎండీఏ సహకారంతో ఆ సమస్యలను పరిష్కరించామని చెప్పారు. కుల సంఘాలకు కేటాయించిన స్థలాలను నిర్మాణాలకు అనువుగా తీర్చిదిద్దేందుకు 'రెడీ టు కన్స్ట్రక్షన్' విధానంలో లేఅవుట్లను అభివృద్ధి చేశామని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందున కుల సంఘాలు ఎలాంటి జాప్యం చేయకుండా వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. కార్తీక మాసంలోనే ఆత్మగౌరవ భవనాలకు శంకుస్థాపనలు చేసుకోవాలనికోరారు. కేవలం స్థలాలు, నిధులు కేటాయించి చేతులు దులుపుకునే ప్రభుత్వం తమది కాదని, భవనాలను నిర్మించి బీసీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఏడాది కాలంలోగా లేదా నిర్మాణ పరిస్థితులను బట్టి నిర్ణయించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. నిర్మాణాలకు అవసరమైన అనుమతులను ఇంజనీరింగ్ శాఖ, హెచ్‌ఎండీఏసమన్వయంతో కల్పిస్తామని, సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేసి ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి నెలా నిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించి ప్రోగ్రెస్ రిపోర్టులు తీసుకుంటామని చెప్పారు."బీసీల భూములపై దుష్ప్రచారాన్ని నమ్మవద్దు"బీసీ కుల సంఘాలకు కేటాయించిన భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని మంత్రి స్పష్టం చేశారు. బీసీలకు కేటాయించిన భూములు బలహీన వర్గాల ఆస్తులని, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే కాకుండా ఏ ప్రభుత్వం కూడా తిరిగి తీసుకునే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ఆ భూముల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. కేటాయించిన నిధులతో నిర్ణీత కాలపరిమితిలో భవన నిర్మాణాలు పూర్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత కుల సంఘాలపై కూడా ఉందని, నిర్మాణాల్లో జాప్యం జరిగితే సంబంధిత సంఘాల ప్రతినిధులను బాధ్యులుగా చేస్తూ పనులు పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటామనితెలిపారు. బీసీ కుల సంఘాల భవనాల నిర్మాణం, నిర్వహణ కోసం ప్రభుత్వం జీవో నంబర్ 14 ద్వారా కొత్త కార్యవర్గాల ఎంపికకు మార్గదర్శకాలు తీసుకొచ్చిందని తెలిపారు. నిర్మాణాలు ప్రభుత్వ నిర్దేశిత నిబంధనల ప్రకారం జరగాలని, భవనాలను బీసీ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, వసతి సౌకర్యాలు, గ్రంథాలయాలు, సామాజిక కార్యక్రమాలు, కుల సంఘాల అభ్యున్నతికి ఉపయోగించుకోవాలని సూచించారు .ఆర్థికంగా స్థోమత ఉన్న కుల సంఘాలు ప్రభుత్వం కేటాయించిన నిధులకు అదనంగా తమ వంతు సహకారం అందించాలని కోరారు. కుల సంఘాల ప్రతినిధులు అంతర్గత విభేదాలకు తావివ్వకుండా ఐక్యంగా ఉండి భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరంలో పద్మశాలి, పేరక, గౌడ, కాపు తదితర కుల సంఘాల వసతి గృహాల ద్వారా వేలాది మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని, అదే స్ఫూర్తితో ఇప్పుడు నిర్మించబోయే ఆత్మగౌరవ భవనాలు భవిష్యత్ తరాలకు విద్యా, సామాజిక అభివృద్ధి కేంద్రాలుగా నిలవాలనిఆకాంక్షించారు. బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వ విధానంలో అంతర్భాగమని, బీసీలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనేసాధ్యమవుతుందని ఎర్కొన్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రివర్గం, ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని బీసీ కుల సంఘాల ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. వి.హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ. బీసీ కుల సంఘాలన్నీ ఆత్మగౌరవ భవనాలను నిర్మించుకోవాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనను కార్యరూపంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేయడం బీసీ వర్గాల అభ్యున్నతిపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా కులాల వారీగా తమ ప్రత్యేకతలను కాపాడుకుంటూనే అన్ని వర్గాలు ఐక్య భావనతో ముందుకు సాగాలని సూచించారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనఅనితెలిపారు. గతంలో ముదిరాజ్, మున్నూరు కాపు కులాలకు ఆత్మగౌరవ భవనాలు కేటాయించినట్లుగానే ఇప్పుడు ఇతర బీసీ కుల సంఘాలకు కూడా అవకాశం కల్పిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయానికి తోడు కులాల్లో ఆర్థికంగా స్థోమత ఉన్నవారు కూడా తమ వంతు సహకారం అందించి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలనికోరారు. జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడుమాట్లాడుతూ. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం వెనుకడుగు వేయకుండా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో బీసీ కుల సంఘాలు, సంచార జాతుల ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలకు బడ్జెట్ సాంక్షన్ జీవోలు అందించడం అభినందనీయమన్నారు. 40 బీసీ కుల సంఘాలు, 36 సంచార జాతుల కులాలకు కలిపి మొత్తం 76 కులాలకు ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి బడ్జెట్ సాంక్షన్ జీవోలు అందించారనిపేర్కొన్నారు. హైదరాబాద్ వంటి మహానగరంలో చదువుకునే బీసీ విద్యార్థులకు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఈ భవనాలు ఎంతోఉపయోగపడతాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు వి.హనుమంతరావులకు బీసీ సంక్షేమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిబా పూలే పేరు పెట్టడం, హైదరాబాద్ నడిబొడ్డున జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ముఖ్యమంత్రి స్వయంగాఆవిష్కరించడం, బీహార్ తర్వాత తెలంగాణలో దేశంలోనే చారిత్రాత్మకంగా కులగణన సర్వే చేపట్టడం వంటి కార్యక్రమాలు బీసీలకు ఈ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయని అన్నారు. అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాలు కేటాయించినట్లుగానే, బీసీలందరూ కలిసి జయంతులు, సభలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి హైదరాబాద్‌లో ఐదు ఎకరాల స్థలం కేటాయించి సమగ్ర 'బీసీ భవన్' నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీ భవన్ నిర్మాణానికి స్థల పరిశీలన చేయాలివి.హనుమంతరావు సూచనఅంబర్‌పేట ఛే నంబర్ చౌరస్తా పరిసరాల్లో ఉస్మానియాయూనివర్సిటీకి సమీపంలో ఇప్పటికే ఉన్న స్థలాన్ని బీసీ అవసరాల కోసంవినియోగించుకోవాలని వి.హనుమంతరావు సూచించారు. ఆ స్థలంలో ఇప్పటికే పూలే విగ్రహం ఏర్పాటు చేశామని, ప్రస్తుతం ఆ స్థలం కబ్జాలకు గురవుతోందనితెలిపారు. అక్కడ గ్రంథాలయంతో పాటు రవీంద్రభారతి తరహాలో పెద్ద ఆడిటోరియం నిర్మిస్తే విద్యార్థులకు, బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ అంశంపై ఇప్పటికే ముఖ్యమంత్రికి లేఖ రాశానని, మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ప్రత్యేక చొరవ తీసుకుని ఆ స్థలాన్ని బీసీ అవసరాలకు సద్వినియోగం చేసేలా చూడాలని కోరారు. బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలు కేవలం భవనాలుగా కాకుండా విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక ఐక్యతకు కేంద్రాలుగా రూపుదిద్దుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న నేతలు ఆకాంక్షించారు.

కురుమూర్తి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, నవంబర్ 05:

తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మహబూబ్ నగర్ జిల్లాలోని శ్రీ కురుమూర్తి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు నవంబర్ 10, 2026 నుండి ప్రారంభం కానున్న సందర్భంగా స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాల్సిందిగా దేవస్థానం కమిటీ ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డితో పాటు దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు ముఖ్యమంత్రిని కలిశారు. ఈ క్షేత్రాన్ని పేదల తిరుపతి లేదా తెలంగాణ తిరుపతి అని పిలుస్తారు. ఈ బ్రహ్మోత్సవాలలో స్వామివారి పాదుకలతో ఉద్దాల జరిగే ఊరేగింపు మరియు పాదుకలతో వీపుపై కొట్టించుకునే ఆచారం ఎంతో ప్రాచుర్యం పొందింది

బేతుపల్లి చెరువులో సహాయక చర్యలు విజయవంతం

16 మందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చిన ఎన్డీఆర్ఎఫ్ బృందం

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చొరవకు ప్రశంసల వెల్లువ

అందరూ క్షేమం... ఊపిరి పీల్చుకున్న సత్తుపల్లి పట్టణ ప్రజలు !

మీడియా టుడే/ సత్తుపల్లి - నవంబర్ 5



బేతుపల్లి చెరువు వద్ద నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ప్రమాదకర పరిస్థితుల్లో చిక్కుకున్న 16 మందిని ఎన్డీఆర్ఎఫ్ (ఎన్ డి ఆర్ ఎఫ్) బృందం సురక్షితంగా రక్షించడంతో పెను ఆందోళన తొలగిపోయింది. గంటల తరబడి సాగిన సహాయక చర్యలు విజయవంతం కావడంతో బాధిత కుటుంబాలు, స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనలో ఆరుగురు మత్స్యకారులు, ఆరుగురు ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, నలుగురు అగ్నిమాపక శాఖ సిబ్బందిని ఎన్డీఆర్ఎఫ్ బృందం సురక్షితంగా బయటకు తీసుకొచ్చింది. ప్రతికూల వాతావరణం, నీటి ఉధృతి వంటి సవాళ్లను ఎదుర్కొంటూ సహాయక సిబ్బంది సమన్వయంతో చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైంది. ఈ ఆపద సమయంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక చొరవ చూపారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, సహాయక చర్యలను వేగవంతం చేయడంలో అధికారులతో సమన్వయం చేసుకున్నారు. బాధితుల క్షేమమే లక్ష్యంగా సహాయక బృందాలకు అవసరమైన సహకారం అందేలా పర్యవేక్షించారు. ప్రాణాలను పణంగా పెట్టి సహాయక చర్యల్లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది సేవలు అభినందనీయం. ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవడం, సహాయక చర్యలు పూర్తయ్యే వరకు పరిస్థితిని పర్యవేక్షించడం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బాధ్యతాయుతమైన చొరవకు నిదర్శనంగా నిలిచింది. 16 మంది సురక్షితం.. కుటుంబాల్లో ఆనందం.. సత్తుపల్లిలో ఊరట బేతుపల్లి చెరువు ఘటనలో సహాయక చర్యలు విజయవంతం కావడం స్థానికంగా సంతోషాన్ని నింపింది. ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించిన సహాయక బృందాలకు, వారికి అండగా నిలిచిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌కు ప్రజల నుంచి అభినందనలు వ్యక్తమవుతున్నాయి.

తాగునీటి సమస్యలు లేకుండా పకడ్బందీ చర్యలు

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఐ ఎ యస్.

సూర్యాపేట, నవంబర్ 05. మీడియా టుడే:



వాటర్ స్ట్రెస్ గ్రామాలను నవంబర్‌లోనే గుర్తించి సమస్యలు పరిష్కరించాలి. హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లకు 15 రోజుల్లో మిషన్ భగీరథ కనెక్షన్లు, వారం రోజుల్లో గ్రామాల వారీగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న గ్రామాలను గుర్తించి నవంబర్ నెలలోనే సమస్యలను పరిష్కరించాలని సూచించారు. తాగునీటి సరఫరాతో పాటు నీటి శుద్ధి, క్లోరినేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాలు, ఆవాసాల వారీగా తాగునీటి పరిస్థితిని అంచనా వేసి గ్రీన్, ఎల్లో, రెడ్ కేటగిరీలుగా విభజించాలని తెలిపారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాలు, మున్సిపాలిటీల వారీగా తాగునీటి సరఫరా పరిస్థితిపై ప్రత్యేక ప్రొఫార్మా ద్వారా వివరాలు సేకరించినట్లు కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా వ్యవస్థల ద్వారా నీటి సరఫరా, స్థానిక నీటి వనరుల పరిస్థితిని అంచనా వేయాలన్నారు. నీటి సమస్యలు లేని ప్రాంతాలు, కొంత ఇబ్బంది ఉన్న ప్రాంతాలు, తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మండలాలు, గ్రామాల వారీగా అవసరమైన పనులు, వాటి అంచనా వ్యయాలతో కూడిన నివేదికను వారం రోజుల్లో సిద్ధం చేయాలని ఆదేశించారు.

హాస్టళ్లకు 15 రోజుల్లో నీళ్లు:

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలకు 15 రోజుల్లోగా మిషన్ భగీరథ కనెక్షన్లు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కనెక్షన్లు లేని సంస్థలకు ప్రత్యామ్నాయంగా నీటి సరఫరా కల్పించాలని, అవసరమైతే సంపులు, సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా తాగునీరు అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

నీటి వృథాపై నివేదిక ఇవ్వాలి:

మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీటిలో సుమారు 20 నుంచి 25 శాతం వరకు వృథా అవుతున్నట్లు తన పరిశీలనలో గుర్తించానని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అంచనాపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వాస్తవ పరిస్థితిని వారం రోజుల్లో నివేదించాలని అధికారులను కోరారు. ఓవర్‌హెడ్ ట్యాంకుల నుంచి పైపులైన్ల ద్వారా నీరు వృథాగా డ్రైనేజీల్లోకి వెళ్తున్న ప్రాంతాలను గుర్తించి లీకేజీలను అరికట్టాలన్నారు.

ప్రతి గ్రామంలో ట్యాంకర్ సిద్ధంగా ఉండాలి:

అత్యవసర పరిస్థితుల్లో నీటి సరఫరాకు ప్రతి గ్రామ పంచాయతీలో ట్రాక్టర్, ట్యాంకర్ అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. పనిచేయని ట్యాంకర్లు, ట్రాక్టర్లను వెంటనే మరమ్మతు చేయించాలని, అవసరమైతే అద్దెకు తీసుకోవడానికి కూడా కారణాలు స్పష్టంగా తెలియజేయాలన్నారు. అవసరమైన గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.

భూగర్భ జలాలపై 15 రోజులకోసారి నివేదిక:

భూగర్భ జలాల పరిస్థితిపై ప్రతి 15 రోజులకు ఒకసారి నివేదిక ఇవ్వాలని గ్రౌండ్ వాటర్ అధికారులను ఆదేశించారు. నీటి వనరుల లభ్యత, బోర్ల పరిస్థితి, అవసరమైన మరమ్మతులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతి ప్రభుత్వ భవనం వద్ద రూఫ్‌టాప్ రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, బోర్‌వెల్లకు రీచార్జ్ నిర్మాణాలు, కమ్యూనిటీ సోక్‌పిట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలలు, అంగన్‌వాడీలు, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఈ పనులు చేపట్టాలన్నారు.

వారానికోసారి సమీక్ష:

మిషన్ భగీరథ, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, గ్రౌండ్ వాటర్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సరఫరా అంతరాయాల వల్ల నీటి పంపింగ్ నిలిచిపోకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతి వారం సమావేశమై సమస్యలు, పరిష్కారాలపై సమీక్షించాలని తెలిపారు. నీటి పొదుపుపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, బోర్‌వెల్ల తవ్వకాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరి సింగ్, డిఆర్డిఓ పిడి సన్యాసయ, జడ్పీ సీఈవో శిరీష, డిపిఓ యాదగిరి, మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి, డిడబ్ల్యూఓ నరసింహారావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మండల సమాఖ్య ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం : ఏపీఎం అంజయ్య

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎంపీడీవో : జి జలంధర్ రెడ్డి

మీడియా టుడే వలిగొండ నవంబర్ : 05

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నెమిలె కాలువ, నాగారం, లోతుకుంట, నర్సాయగూడెం, వేములకొండ, నర్సాపురం, తుర్కపల్లి వెల్వర్తి, దాసిరెడ్డి గూడెం రెడ్ల రేపాక, పైల్వాన్ పురం, నాతాళ్ల గూడెం లింగరాజు పల్లి గ్రామాలలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఏపీఎం అంజయ్య లు వలిగొండ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామ పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యులు, ఏపీఎం, అంజయ్య, ఏఈఓ రమేష్, సీసీలు అశోక్, రవీందర్, అంజయ్య మార్కెట్ కమిటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీణా జి. జలంధర్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా న్యాయబద్ధంగా, నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మద్దతు ధర పొందాలని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు తిరుపతమ్మ వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు ఐకేపీ సెంటర్ల నిర్వాహకులు ఇన్చార్జీలు మహిళా సంఘాల సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



సమయపాలన పాటించని గద్వాల పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్

తక్షణమే ఇక్కడ నుండి బదిలీ చేయాలి. -ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ అరాచకంచేస్తున్న ప్రిన్సిపాల్

తక్షణమే ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి అని పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ కి ఫిర్యాదు

బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

పీజీ సెంటర్ కు తనకు ఇష్టం వచ్చినప్పుడు వస్తాడు పోతాడు.. పీజీ సెంటర్ అంటే నిర్లక్ష్యం



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (నవంబర్ 05)

గద్వాల జిల్లా పి జి కాలేజీ డెవలప్మెంట్ కోసం ఏమాత్రం చొరవ చూప కుండా కేవలం వాళ్ల ఉద్యోగాల కోసం మాత్రమే పిజి సెంటర్ ను నిర్వ హిస్తున్నారు.ఇక్కడ అడ్మిషన్ల కోసం వచ్చే విద్యార్థులకు భరోసా కల్పించడం లేదు వచ్చిన వాళ్ళు తిరిగి వెళ్ళి పోతున్నారు 250 మంది విద్యార్థులు ఉండాల్సిన పీజీ సెంటర్ లో 100 లోపు విద్యార్థులు కూడా లేరు.దీనికి అంతటి కారణం పూర్తిగా పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆయన నిర్లక్ష్యమే అని కురువపల్లయ్య అన్నారు ఇప్పుడున్న సబ్జెక్టులలో విద్యార్థులు ఎవరు జాయిన్ కావడం లేదు కేవలం 10 లోపు 20 లోపు మాత్రమే ఉంటున్నారు. కొన్నింటిలో ఐదు లోపే ఉన్నారు.పీజీ సెంటర్ పట్ల ఇప్పుడున్న ప్రిన్సిపాల్ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ ఇక్కడ వ్యవస్థను అంతా నాశనం చేస్తున్నాడు.నాసిరకమైన బోధన జరుగుతూ ఉన్నది క్వాలిఫికేషన్ లేని వాళ్ళతో పాఠాలు బోధిస్తున్నారు.ప్రిన్సిపాల్ క్రింది స్థాయి ఉద్యోగుల పట్ల అహంకారంగా వ్యవహరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు అని ఆరోపించారు విద్యార్థులను కూడా పై అధికారులు మెప్పుకోసం భయభ్రాంతులకు గురిచేసి బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు.తక్షణమే అతనిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసినవారిలో పీయు అధ్యక్షుడు గడ్డం భరత్ బాబు ఉన్నారు.

భీమ్ హోమ్ నిర్మాణ భూమి పూజకి సుప్రీం స్వేరో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ రాక

చిలుకూరు,నవంబర్ 5 మీడియా టుడే



స్వేరోస్ నెట్ వర్క్ ఆధ్వర్యంలో గురవయ్య కుటుంబానికి భీమ్ హోం నిర్మించనున్నట్లు జిల్లా ఈసీ మెంబర్ కందుకూరి ఉపేందర్ తెలిపారు. ఈ భీమ్ హోం భూమి పూజ కార్యక్రమానికి సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ లి విచ్చేస్తున్నారని అన్నారు. స్వేరో ఎప్పుడూ ఒంటరి కాదని మరణించిన స్వేరో కుటుంబానికి అండగా ఉంటుందని చాటి చెప్పేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు. స్వేరో నెట్ వర్క్ రాష్ట్ర, జిల్లా కమిటీతో పాటు స్థానిక స్వేరో నెట్ వర్క్ గ్రామ,మండల కమిటీ, గ్రామ పెద్దలు సహకారంతో ఈ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు జిల్లా అధ్యక్షుడు లిపిడమర్తి దశరథ స్వేరో పర్యవేక్షణలో జరుగుతున్నాయని తెలిపారు. కావున ఈ మహత్తర కార్యక్రమంలో స్వేరోలు, అంబేద్కర్ అభిమానులు, ప్రజాస్వామ్య వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహిళా సంఘ భవనాలకు రూ.46 లక్షలు మంజూరు

భూమి పూజ చేసిన సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్..

మహిళా సాధికారతకు బాటలు వేస్తున్న మంత్రివర్యులు..

ఉపాధి హామీ నిధులతో మూడు భవనాల నిర్మాణం....

మంత్రి పొన్నంకు ప్రత్యేక కృతజ్ఞతలు మహిళలు..



చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , నవంబర్ 05

చిగురుమామిడి గ్రామంలోని మహిళా వీఓ సంఘాల బలోపేతానికి రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో రూ.46లక్షల నిధులు మంజూరయ్యాయి.ఈ నిధులతో గ్రామంలో నిర్మించ తలపెట్టిన మూడు మహిళా సంఘ భవనాల నిర్మాణ పనులకు గురువారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి శాస్త్రోక్తంగా ముగ్గు పోసి, కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆకవరం భవాని గారు మాట్లాడుతూ గ్రామీణ మహిళల మరియు మహిళా సంఘ సభ్యుల సర్వతోముఖాభివృద్ధికి ఈ సంఘ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.చిగురుమామిడి గ్రామాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, మహిళల అభ్యున్నతి కోసం నిధులు మంజూరు చేయించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు చిగురుమామిడి గ్రామ ప్రజల తరఫున,పాలకవర్గం,మహిళా సంఘాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేశారు.మంత్రి సహకారంతో ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా ఈ మూడు భవనాల నిర్మాణాన్ని అత్యంత నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. మహిళలు ఒకచోట చేరి తమ సంఘాల అభివృద్ధిపై చర్చించుకోవడానికి, వ్యాపార, ఉపాధి మార్గాలను మెరుగుపరుచుకోవడానికి ఈ భవనాలు ఒక చక్కని వేదికగా మారుతాయన్నారు.ఈ భూమి పూజ,ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ చిట్టుమల్ల రవీందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్,పీఆర్ ఏఈ నిరంజన్ రెడ్డి, ట్రాన్స్కో ఏఈ చంద్రశేఖర్ రెడ్డి,మహిళా సమాఖ్య మండల ఏపీఎం రజిత,వార్డు సభ్యులు పన్యాల అన్నపూర్ణ,పోతర్ల శివాంజనేయులు, పోతరవేణి అనిల్, దున్నపోతుల సౌందర్య, కనుమల్ల లావణ్య,వేల్పుల భాగ్య,చెరుకు సమ్మయ్యతో పాటు ఐకేపీ సీసీలు, సీఏలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల లచ్చిరెడ్డి, జిల్లెల్ల రమేష్,కవ్వంపల్లి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం



పిఎ సిఎస్ మరియు ఎఫ్ పి ఓ మరియు ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు పి ఏ సిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభించారు. పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి పి పి సి పల్లివాడ,సూరారం, బాచిప్పల , ఎన్నారం,ఇస్క్లిల,ఉత్త టూరు సెంటర్లను,మరియు ఎఫ్ పి ఓ సెంటర్ మునిపప్పుల,దుబ్బాక మరియు ఐకేపీ జనంపెల్లి, రంగమ్మ గూడెం,వి. తుర్కపల్లి, కుంకుడు పాముల,కక్కిరేణి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు.రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు,కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైతులు,స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

లెనినో ప్రభావంతోరబీలోవరి బదులుగా ప్రత్యామ్నయ పంటలు సాగు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే నవంబర్ 5

:ఎల్‌నినో ప్రభావంతో రబీలో వరికి బదులుగా ప్రత్యామ్నయ పంటల సాగు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో రబీ సాగులో రైతులు ఎదుర్కొనే పరిస్థితులు, నీటి కొరత వల్ల కలిగే నష్టాలనువివరించేందుకు గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పొలం బాట పట్టి రైతుల చెంతకు వెళ్లారు. క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడి వ్యవసాయ బోర్లు, ఇతర సాగునీటి వనరుల పరిస్థితిని వివరిస్తూ పంటల ఎంపిక, ప్రత్యామ్నయ సాగు విధానాలపై అవగాహన కల్పించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటును దృష్టిలో ఉంచుకుని రైతులు రబీ సీజన్‌లో పంటల సాగు విషయంలో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల లభ్యతను అంచనా వేసుకున్న తర్వాతే పంటల సాగు చేపట్టాలని, వరికి బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. విద్యుత్ సరఫరా అందుబాటులో ఉన్నప్పటికీ భూ గర్భ జలాలు తగ్గి బోర్లలో ఆశించిన స్థాయిలో నీరు లభించడం లేదని, ఇలాంటి పరిస్థితుల్లో నీటి లభ్యతను అంచనా వేయకుండా వరి సాగు చేపడితే నీటి కొరత ఏర్పడి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నయ పంటలు, స్వల్పకాలిక పంటల వైపు రైతులు దృష్టి సారించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు పంటల ఎంపికపై రైతులకు అందిస్తున్న సూచనలు పాటించాలని సూచించారు. వ్యవసాయ, నీటిపారుదల, రెవెన్యూ తదితర శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులకు నీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితి, పంటల ఎంపికపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించాలన్నారు.సరైన సమయంలో పంటల సాగును ఎంపిక చేసుకోవడం ద్వారా రైతులు పెట్టుబడి నష్టాలను నివారించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. రైతులు పంట పొలాల్లో ఫామ్ పాండ్స్, పర్యూలేషన్ ట్యాంకులు ఏర్పాటు చూసుకోవాలి స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేతా, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

వటవర్లపల్లి దివ్యాంగులకు రీ లొకేషన్ లో న్యాయం జరగాలి.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (నవంబర్ 5):

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం వాటపల్లి గ్రామంలో జరిపిన రీ లొకేషన్ లో దివ్యాంగులకు న్యాయం చేయాలని దివ్యాంగుల జిల్లా నాయకుడు గురువారం కలెక్టర్కు విన్నవించుకున్నారు ఎన్ టి సి ఏ గైడెన్స్ ప్రకారం 2016 దివ్యాంగులకు 25 శాతం అదనంగా ఇవ్వాలని మరియు అర్హులందరికీ న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ తప్పకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి అందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని దివ్యాంగుల జిల్లా ఇంచార్జ్ రాజశేఖర్ తెలిపారు.

భూమి హద్దుల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు వివాదాలు తలెత్తకుండా రీ సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహిం చాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే నవంబర్ 5

భూమి హద్దుల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు, వివాదాలు తలెత్తకుండా రీ-సర్వేప్రక్రి యను పూర్తిపార దర్శకతతో, పకడ్బందీగా నిర్వహిం చాలని జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.రేగొండ మండలం పోచంపల్లి గ్రామంలో కొన సాగుతున్న రీ-సర్వే పనులను గురువారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బందితో మాట్లాడి ఇప్పటివరకు పూర్తయిన సర్వే వివరాలు, డ్రై ల్యాండ్స్, వెట్ ల్యాండ్స్ గుర్తింపు, భూముల మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిని అడిగితెలుసుకున్నారు.గ్రామంలో ఇప్పటివరకు సుమారు 443 ఎకరాల భూమికి సంబంధించిన రీ-సర్వే పనులు పూర్తయినట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. రేగొండ మండలంలోని పోచంపల్లి, లింగాపూర్ గ్రామాల్లో రెండు ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేసి రీ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో బృందంలో లైసెన్స్డ్ సర్వేయర్, జీపీఓ విధులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో ముకాముఖీ మాట్లాడుతూ రీ-సర్వే సమయంలో భూముల సరిహద్దుల గుర్తింపు ప్రక్రియలో రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. భూ హద్దులకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు, సమస్యలు లేదా సందేహాలు ఉంటే వాటిని నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సర్వే వివరాలను క్షేత్రస్థాయిలోసరిచూసుకుంటూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.సర్వే ప్రక్రియ పూర్తయిన అనంతరం సంబంధిత రైతులకు నోటీసులు జారీ చేస్తామని, నోటీసులు అందుకున్న రైతులకు నిబంధనల ప్రకారం 60 రోజుల వ్యవధిలో అప్పీలు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రైతులకుతమఅభ్యంతరాలను తెలియజేసేందుకు తగిన అవకాశం కల్పిస్తూ రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అనంతరం గ్రామ రైతులు గ్రామంలోని చెరువులు ఆక్రమణలకు గురికాకుండా వాటి హద్దులను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా పంట కాలువల ఆక్రమణలకు గురైనందున వాటిని సర్వే చేసి ఆక్రమణలు తొలగించి, కాలువలను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్, సంబంధిత ఇరిగేషన్ అధికారులతో విచారణ జరిపించి చెరువులు, పంట కాలువల హద్దులను పరిశీలిస్తామని, ఆక్రమణలు ఉన్నట్లు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం తగిన రక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.రీ-సర్వే ద్వారా భూముల హద్దులు స్పష్టంగా గుర్తించడంతో పాటు భూ రికార్డుల్లో పారదర్శకత పెరుగుతుందని, భవిష్యత్తులో రైతుల మధ్య భూ వివాదాలకు అస్కారం లేకుండా ఈ ప్రక్రియ దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, తహసీల్దార్ శ్వేతా సర్వే సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు నడిపల్లి జనార్ధన్ రావుకి నివాళులర్పించిన టి జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయ బాబు



మీడియా టుడే/ సత్తుపల్లి - నవంబర్ 5.

సత్తుపల్లి పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు నడిపల్లి జనార్ధన్ రావు ఇటీవల మరణించగా, వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న టి జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా నడిపల్లి జనార్ధన్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకుని నిలబడే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, సత్తుపల్లి పట్టణ 1వ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్ , బెతుపల్లి గ్రామ సర్పంచ్ దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు) , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా విజయ బాబు అభిమానులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ వర్కర్లకు కనీసం వేతనం 35,000 చెల్లించాలని వినతి



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (నవంబర్ 5):

నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర గ్రామపంచాయతీ పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 35,000 చెల్లించాలని కోరుతూ ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం గ్రామ కార్యదర్శి శివ కృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్మాట్లాడుతూగ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఉద్యోగులు అతి తక్కువ వేతనాలతో దారిద్రరేఖకు దిగువన జీవిస్తున్నారు, భర్త, భార్య, ఇద్దరు పిల్లలతో కుటుంబ సామాన్య జీవితం గడపాలంటే నెలకు కనీసం 35 వేల రూపాయలు, అవసరం అవుతున్నాయి,గ్రామపంచాయతీ కార్మికులకు ఒక్కరికి 10,000 రూపాయల చొప్పున ఇస్తున్నారు, కానీ ఒకరి జీతం ఇద్దరూ వ్యక్తులకు ఇస్తున్నారని అన్నారు,నిత్యవసర ధరలు ఆకాశాన్నిఅందుతున్నాయని , వంట గ్యాస్ సిలిండర్ ధరలు, మంచి నూనె నిత్యావసర వస్తువులు దిన దినానికిపెరిగిపోతున్నాయని అన్నారు, కానీ జీతాలు మాత్రం పెరగడం లేదని అన్నారు,గ్రామాలలో గ్రామపంచాయతీ కార్మికులు నానా అవస్థలు పడుతున్నారని, మన రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలకులు అయినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం 17 నవంబర్ 2023లో ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో 28 మరియు 29 పేజీలలో తాము అధికారులకు వస్తే గ్రామపంచాయతీ ఉద్యోగులను కనీస వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారని, అధికారం చేపట్టే మూడు సంవత్సరాల పూర్తవుతున్నప్పటికీ ఎలాంటి కార్యాచరణ దాల్చాలేదు, గ్రామపంచాయతీ ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించి వారి వేతనాన్ని కిందిస్తాయని,ఉద్యోగులను నెలకు 26,000 పెంచి చెల్లించాలని డిమాండ్,చేశారు, గత ప్రభుత్వం తెచ్చిన జీవో 51 తో పొందుపరిచిన మల్టీపర్పస్ విధానాన్ని తొలగించాలి, విధినిర్వహణతో మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఇచ్చి నష్టపరిహారం చెల్లించాలి, చనిపోయిన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ,గ్రామపంచాయతీ కార్మికునికి రెండు జతల బట్టలు, సబ్బులు, చెప్పులు బెల్లం తదితరుల సామాగ్రి క్రమం చెల్లించాలని , ఉద్యోగులందరికీ ప్రతి సంవత్సరం మూడు జతల యూనిఫాం ఇవ్వాలని , అలాగే ఉద్యోగులందర్నీ ట్రెజరీ ద్వారా ప్రభుత్వమే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి, ప్రతి నెల ఒకటో తారీఖు నాడు జీతాలు పడేటట్లు చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మెర గ్రామపంచాయతీ కార్మికులు దేవమ్మ, లక్ష్మమ్మ, రామేశ్వరమ్మ, బాలస్వామి, శ్రీనివాసులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు,

ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే తాగునీటి కష్టాలా

కోస్గి మున్సిపాలిటీ 5వ వార్డులో గుక్కెడు నీటి కోసం పాట్లు పడుతున్న ప్రజలు

మున్సిపల్ అధికారులకు స్థానికుల ఫిర్యాదు

ప్రభుత్వం వెంటనే స్పందించాలని బీఆర్ఎస్ నేత వెంకట్ నర్సింలు డిమాండ్



కోస్గి మీడియా టుడే నవంబర్ 05:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కొడంగల్ పరిధిలోని కోస్గి మున్సిపాలిటీ 5వ వార్డులో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. వార్డులోని ప్రజలకు తాగడానికి గుక్కెడు నీళ్లు కూడా దొరకని దుస్థితి ఏర్పడటంతో, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై విసిగిపోయిన వార్డు ప్రజలు నారాయణ, మణికంఠ, వెంకటేష్, బాలరాజ్, కృష్ణయ్య, తిరుపతయ్య, భీమప్ప, రామయ్య, బాలప్ప, రాములు తదితరులు కలిసి కోస్గి మున్సిపాలిటీ కార్యాలయంలో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కోస్గి ఇంచార్జ్ వెంకట్ నర్సింలు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే కనీస తాగునీటి అవసరాలు తీర్చలేని పరిస్థితి ఉండటం అత్యంత విచారకరమన్నారు. ఇక్కడే పరిస్థితి ఈ స్థాయిలో ఉంటే, ఇక రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం కేవలం ప్రచారాలకు, హామీలకే ప్రాధాన్యత ఇవ్వకుండా.. ప్రజల కనీస అవసరాలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ప్రజలకు కావాల్సింది మాటలు కాదని, తాగడానికి నీళ్లని ఆయన స్పష్టం చేశారు.మున్సిపాలిటీ అధికారులు, ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి 5వ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, ప్రజల దాహార్తిని తీర్చాలని స్థానికులు, బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను పరిశీలించిన అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే నవంబర్ 5:



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరత్నం ను ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలోని పలు విభాగాల్లో ఓపీ సేవలు సమర్థవంతంగాఅందిస్తున్నామని, ఎంఆర్ఐ, సిటీ స్కాన్ వంటి ఆధునిక వైద్య పరీక్షల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,అనేక మంది రోగులు ఈ సేవలను సద్వినియోగంచేసుకుంటున్నారని సూపరింటెండెంట్ వివరించారు.అనంతరం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జనరల్ మెడిసిన్ విభాగంలోని వైద్యుడి వద్ద సాధారణ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన -డీఈఓ, ఎంఈఓ

-పరిశుభ్రమైన భోజనం విద్యార్థులకు అందించాలి.



మహబూబ్ నగర్, నవంబర్ 05(మీడియా టుడే):-

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పోలీస్ లైన్ మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలీస్ లైన్ ను జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) మరియు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రెండు పాఠశాలల్లో నిర్వహించిన తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశానికి వారు హాజరయ్యారు. ఈ సమావేశంలో డీఈఓ మాట్లాడుతూ, తల్లిదండ్రులు ప్రతిరోజు తప్పనిసరిగా తమ పిల్లలను పాఠశాలకు పంపించాలని కోరారు. తల్లిదండ్రులు కూడా ఏదో ఒక రోజు పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలని, తమ పిల్లల ప్రగతిని తెలుసుకోవాలని సూచించారు.ఎఫ్ఎల్ఎన్ లో భాగంగా పిల్లలకు కూడిక, తీసివేత, గుణకారం, భాగహారం మరియు తెలుగు చదవడం, ఇంగ్లీష్ చదవడం రావాలని, ఇంటి వద్ద కూడా తల్లిదండ్రులు సాయంత్రం ఒకటి రెండు గంటలు పిల్లలను కూర్చోబెట్టి చదివించాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని, బ్రేక్ ఫాస్ట్, షూ, బెల్ట్, టై, సాక్సులు, రెండు జతల యూనిఫాములు, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు వంటి అనేక సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని, కావున ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించి మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని కోరారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, వంట సిబ్బందికి పరిశుభ్రత పాటించాలని, నూనెలు, వంట సామాగ్రిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, వంటవారు కూడా శుభ్రంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి మీడియా టుడే నవంబర్ 5
:శాసనమండలి పట్ట భద్రుల ఎన్నికలకు సంబంధించి దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అందిన దరఖాస్తులను నిర్దేశిత మార్గదర్శకాలు,నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి డా సుదర్శన్ రెడ్డి సర్ 2026, శాసన మండలి పట్ట భద్రుల ఓటరు నమోదు తదితర అంశాలపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇట్టి సమావేశానికి ఐడిఓస కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 పట్ట భద్రుల ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మొత్తం 16,028 దరఖాస్తులు స్వీకరించగా, ఇప్పటివరకు 5,703 దరఖాస్తులను పరిశీలించి ఆమోదించినట్లు కలెక్టర్ తెలిపారు. మరో 9,952 దరఖాస్తులు పరిశీలన దశలో పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. 2024 పట్ట భద్రుల ఉప ఎన్నికల సమయంలో 12,534 దరఖాస్తులు అందగా, ప్రస్తుత ప్రక్రియలో అంతకంటే అధిక సంఖ్యలో దరఖాస్తులు అందినట్లు పేర్కొన్నారు.దరఖాస్తుల పరిశీలన, ఆమోద ప్రక్రియలో ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తామని స్పష్టం చేశారు. అర్హులైన దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పరిశీలన చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామన్నారు.అదేవిధంగా విద్యార్థి దశ నుంచే ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కుపై అవగాహన పెంపొందించేందుకు జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ సూచించారు. వీటి ద్వారా విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటరు నమోదు విధానం, స్వేచ్ఛాయుతమైన మరియు నిష్పక్షపాత ఎన్నికల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఎన్నికల సంగం ఆదేశాల మేరకు విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ హరికృష్ణ, ఎన్నికల విభాగం తహసీల్దార్ విజయ లక్ష్మి, డిటి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్-14 అథ్లెటిక్స్ జిల్లా జట్టు ఎంపిక

మహబూబ్ నగర్, నవంబర్ 5(మీడియా టుడే)

-స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి అండర్-14 అథ్లెటిక్స్ సెలక్షన్స్ నిర్వహించనున్నారు. శుక్రవారంఉదయం 9:00 గంటలకు స్టేడియం గ్రౌండ్, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంబాలురు, బాలికల విభాగాల్లో 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 600 మీటర్లు, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్ (4 కిలోలు), డిస్కస్ త్రో (1 కిలో) పోటీలు నిర్వహిస్తారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు మహబూబ్ నగర్ స్టేడియం గ్రౌండ్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్-14 అథ్లెటిక్స్ సెలక్షన్స్ జరుగుతాయి. బాలురు, బాలికలు పాల్గొనవచ్చు. ఎలిజిబిలిటీ ఫారమ్స్ తప్పనిసరిగా తీసుకురావాలి.

పట్టభద్రుల ఓటరు నమోదుకు నేడే చివరి గడువు

అర్హులైన పట్టభద్రులు వెంటనే ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి"

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి డిస్క్ మీడియా టుడేనవంబర్5
:శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితాలో పేర్ల నమోదు ప్రక్రియ ముగింపు దశకు చేరుకుందని, అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవడానికి నవంబర్ 6 చివరి గడువు అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఇప్పటివరకు పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోని అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఓటరు నమోదుకు నిర్ణయించిన గడువు ముగిసేలోగా ఫారం-18 ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు.లిలిపట్టభద్రుల ఓటరు నమోదుకు అర్హతలు"2026 నవంబర్ 1వ తేదీకి కనీసం మూడు సంవత్సరాల ముందే గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ లేదా దానికి సమానమైన విద్యార్హతను పూర్తిచేసిన పట్టభద్రులు ఓటరు నమోదుకు అర్హులని కలెక్టర్ తెలిపారు.లిలిఫారం-18 దరఖాస్తుకు అవసరమైన పత్రాలు"దరఖాస్తుతో పాటు డిగ్రీ లేదా ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు లేదా ఓటరు గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో వంటి అవసరమైన పత్రాలను జతపరచాలని సూచించారు.లిలిఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు"అర్హులైన పట్టభద్రులు భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫారం-18 సమర్పించవచ్చని తెలిపారు. అదేవిధంగా సంబంధిత తహసీల్దార్ కార్యాలయాల్లోని సహాయ ఓటరు నమోదు అధికారులకు ఆర్డీఓ కార్యాలయంలోని ఓటరు నమోదు అధికారికి నేరుగా దరఖాస్తులను సమర్పించవచ్చని పేర్కొన్నారు.లిలిలిగత ఎన్నికల్లో నమోదైన వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి"గత పట్ట భద్రుల ఎన్నికల్లో ఓటరుగా నమోదైన పట్టభద్రులు సైతం కొత్తగా ఫారం-18 సమర్పించి తిరిగి నమోదు చేసుకోవడం తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.

రైతు జీవితాన్ని గడిపిన మెట్టెల పెద్ద పిచ్చయ్యకు ఘన నివాళి

గోకినపల్లిలో సంస్మరణ సభ, పెద్దకర్మ కార్యక్రమం



గోకినపల్లి: **5-11-2026మీడియా టుడే టీవీ రమణ**
ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామానికి చెందిన మెట్టెలు పెద్ద పిచ్చయ్య (80) సంస్మరణ సభ, పెద్దకర్మ కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించారు.రైతు కుటుంబంలో జన్మించి, జీవితాంతం రైతుగా వ్యవసాయంపై ఆధారపడి జీవించిన పెద్ద పిచ్చయ్య గ్రామీణ జీవితంలోని కష్టసుఖాలను స్వయంగా అనుభవించారు. తొలినాళ్లలో వామపక్ష భావజాలానికి ఆకర్షితులై, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. అనంతరం టీఆర్ఎస్ పార్టీలో చేరి రాజకీయంగా తనదైన ప్రయాణాన్ని కొనసాగించారు.సాధారణ రైతుగా జీవిస్తూ గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న ఆయన మరణం కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటుగా మిగిలింది.ఈరోజు నిర్వహించిన సంస్మరణ సభ, పెద్దకర్మ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, అభిమానులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన జీవన ప్రయాణాన్ని స్మరించుకున్నారు.రాజకీయ భావజాలాలు, పార్టీలకు అతీతంగా మనిషిగా ఆయన ఏర్పరచుకున్న అనుబంధాలు, జీవితంలో పాటించిన విలువలే ఆయనను చిరకాలం గుర్తుండేలా చేస్తాయని పలువురు పేర్కొన్నారు.

ప్రతి పుట్టినరోజుకు ఒక మొక్క నాటుదాం

- లక్ష సంతోషాలను పండిద్దాం

డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు 43వ జన్మదినం సందర్భంగా

మొక్కలు నాటిన ఆర్ టి ఐ ప్రతినిధులు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,నవంబర్ 05:రామన్నపేట,ప్రతినిధి
కక్కిరేణి సమాచార హక్కు పరిరక్షణ సమితి మరియు ఎలక్షన్ వాచ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు వారి 43వ జన్మదినోత్సవం సందర్భంగా ఆర్ టి ఐ భువనగిరి జిల్లా కన్వీనర్ మెట్టు మధు గారి ఆధ్వర్యంలో కక్కిరేణి గ్రామంలో గురువారం రోజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మెట్టు మధు మాట్లాడుతూ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు సమాచార హక్కు పరిరక్షణతో పాటు ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.వారి జన్మదినాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని, పచ్చని ప్రకృతిని భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు.మొక్కలు నాటుదాం -- పర్యావరణాన్ని కాపాడుదాం -- భావితరాలకు పచ్చని భవిష్యత్తును అందిద్దాం!
"ఒక్క మొక్క -- వందేళ్లకు జీవనాధారం! చెట్టు నరికితే నేల ఏడుస్తుంది, చెట్టు నాటితే భూమి నవ్వుతుంది.పచ్చని ప్రకృతి -- భావితరాలకు మనం ఇచ్చే అమూల్యమైన బహుమతి!"ఈ కార్యక్రమంలో మత్స్య సంఘం గ్రామ అధ్యక్షులు చిల్ల ఆంజనేయులు, కార్యదర్శి అంకిరెడ్డి నరసింహ,సామాజిక కార్యకర్త వేముల సైదులు, చింతకాయల వీరయ్య, చిల్ల రఘుపతి,శ్రీను, వీరాంజనేయులు, అంకిరెడ్డి వెంకన్న, మూసోజు నవీన్, భాషబోయిన సైదులు, మెట్టు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారుల్లో వణుకు పుట్టించిన ఏసీపీ ఆకస్మిక తనిఖీలు

మద్యం తాగి స్టీరింగ్ పడితే కఠిన చర్యలు

నిబంధనలు గాలికొదిలేస్తే ఉపేక్షించేది లేదు

ఏసీపీ కిరణ్ కుమార్ హెచ్చరిక



నవంబర్ 05
పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలను కఠినతరం చేయడమే లక్ష్యంగా బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసీపీ కిరణ్ కుమార్ నేతృత్వంలో పోలీసులు రంగంలోకి దిగారు. మందమర్రి పాత బస్టాండ్ ప్రాంతంలో గురువారం చేపట్టిన ఈ ఆకస్మిక వాహన తనిఖీలు స్థానికంగా ఒక్కసారిగా కలకలం రేపాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పోలీసులు చేపట్టిన ఈ మెరుపు దాడితో నిబంధనలు పాటించని వాహనదారులకు చుక్కెదురైంది.ఈ తనిఖీల సమయంలో పోలీసులు అత్యంత నిక్కచ్చిగా వ్యవహరించారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న 13 మందిని గుర్తించి, వారిపై వెంటనే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడమే కాకుండా వాహనాలను సీజ్ చేశారు. అలాగే, హెల్మెట్ లేకపోవడం, సరైన ధ్రువపత్రాలు లేని మరో 43 మంది వాహనదారులకు ఈ-చలాన్లు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఒక సాధారణ విషయంగా తీసుకుంటూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రిస్క్ లో పడేస్తున్నారన్నారు. ప్రయాణం సురక్షితంగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి విధి అని ఈ ఘటన మరోమారు గుర్తుచేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన బియ్యం పంపిణీ

ఆకస్మిక తనిఖీలకు ప్రత్యేక బృందాలు

కలెక్టర్ కుమార్ దీపక్ మార్గదర్శనంలో నూతన ధరలు



నవంబర్ 05ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు అడ్డగోలుగా పెరగకుండా ప్రభుత్వమే నేరుగా రంగంలోకి దిగింది. నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హెచ్చరించారు. జైపూర్ మండలంలో ప్రారంభించిన అవుట్‌లెట్ ద్వారా రకాలను బట్టి 26 కిలోల బస్తా 1,352 రూపాయల నుండి 1,976 వరకు అందుబాటులోకి తెచ్చిన జైపూర్ మండల కేంద్రంలో గురువారం సమత రైస్ డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్‌లెట్‌ను జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వి.రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, జిల్లా మేనేజర్ శ్రీకళ, తహసిల్దార్ వనజ రెడ్డి తదితరులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత ఎల్ నినో ప్రభావం వల్ల మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులను వ్యాపారులు, ట్రేడర్లు అర్థం చేసుకోవాలని సూచించారు. వ్యాపారులు కేవలం లాభాపేక్షే కాకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రజలకు తక్కువ ధరలకే బియ్యం అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధరల కంటే ఒక్క రూపాయి కూడా ఎక్కువగా అమ్మరాదని స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ ధరల అమలను పర్యవేక్షించేందుకు రెవెన్యూ, పౌర సరఫరాల శాఖల అధికారులతో కూడిన ప్రత్యేక ఆకస్మిక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. తనిఖీలకు వచ్చే అధికారులకు వ్యాపారులు, ట్రేడర్లు అందరూ పూర్తి సహకారం అందించాలని కోరారు.ప్రీమియం క్వాలిటీ బి.పి.టి. కొత్త రైస్ 1,352,స్టీమ్ రైస్ 1,482,పాత బియ్యం, 1,638 హెచ్.ఎం.టి. పాత రకం 1,950, జై శ్రీరామ్ పాత బియ్యం 1,976 రూపాయలతో అమ్మకాలు జరపాలని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

రాజీ మార్గమే - రాజమార్గం

రామన్నపేటలో 21-11-2026 న ప్రత్యేక లోక్ అదాలత్

నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ (చీ×ూషీ) కేసుల పరిష్కారానికి ప్రత్యేక లోక్ అదాలత్ -- న్యాయవాదులతో సమన్వయ సమావేశం




యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,నవంబర్ 05: రామన్నపేట ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, ఈ నెల 21-11-2026న నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌లో నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ (చీ×ూషీ) కు సంబంధించిన కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం రోజు రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలులో న్యాయవాదులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి శ్రీమతి జి.సబిత,సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్, రామన్నపేట అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక లోక్ అదాలత్ ప్రాముఖ్యతను వివరిస్తూ, చీ× ఆక్ట్ కేసుల్లో ఇరుపక్షాల మధ్య రాజీ కుదిర్చి కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు న్యాయవాదులు చొరవ తీసుకోవాలని న్యాయమూర్తులు సూచించారు.లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం వల్ల సమయం,ఖర్చు ఆదా కావడమే కాకుండా, ఇరుపక్షాలకు సత్వర న్యాయం అందుతుందని తెలియజేశారు.ప్రత్యేక లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సమావేశంలో పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీమతి ఎస్.శిరీష, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి వి.రత్నకుమారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ డి.సత్తయ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.ఏ.మజీద్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు,పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

రాంకీ రాకతో స్వచ్ఛ ఆటో కార్మికుల్లో కలవరం!

ప్రైవేటీకరణతో వందలాది కుటుంబాల ఉపాధికి ముప్పు

పెండింగ్ సబ్సిడీ బకాయిలు విడుదల చేయాలి: సంజీవ్



అమీన్‌పూర్, నవంబర్ 5 (మీడియా టుడే):
స్వచ్ఛ ఆటో కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని ఉమ్మడి స్వచ్ఛ ఆటో స్వీపర్ కార్మిక సంఘం పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడు సంజీవ్ డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా స్వచ్ఛ ఆటోల ద్వారా పారిశుద్ధ్య సేవలు అందిస్తూ జీవనోపాధి పొందుతున్న కార్మికుల పనులను రాంకీ సంస్థకు అప్పగించడం అన్యాయమని మండిపడ్డారు. ప్రైవేటీకరణ విధానాలతో వందలాది కార్మిక కుటుంబాల ఉపాధి రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు ఉమ్మడి స్వచ్ఛ ఆటో స్వీపర్ కార్మిక సంఘం హైదరాబాద్ ఆధ్వర్యంలో అమీన్‌పూర్ సర్కిల్--47 డిప్యూటీ కమిషనర్ కుమారి ఎ. లలిత శ్రావణికి వినతిపత్రం అందజేశారు. పారిశుద్ధ్య పనులను రాంకీ సంస్థకు అప్పగించినప్పటికీ స్వచ్ఛ ఆటో కార్మికుల ఉపాధికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.గతంలో స్వచ్ఛ ఆటోల కొనుగోలుకు 90 శాతం సబ్సిడీ ఇస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు బకాయిలు పూర్తిస్థాయిలో చెల్లించలేదని కార్మికులు ఆరోపించారు. దీంతో బ్యాంకు రుణాల చెల్లింపుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సిబిల్ స్కోర్లు సైతం దెబ్బతింటున్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సబ్సిడీ బకాయిలను తక్షణమే విడుదల చేయడంతో పాటు కార్మికుల హక్కులు, ఉపాధికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు వి.వి. రావు, పటాన్‌చెరు అధ్యక్షుడు సంజీవ్, బి. శ్రీనివాస్, ఎం. కుమార్, గంగారాం, రాజు, శివకుమార్, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

సెక్రటేరియట్ లో మంత్రులు,ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం

గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పైన సమీక్ష



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 5
గ్లోబల్ సమ్మిట్ కు హాజరయ్యే ప్రతి ప్రతినిధికి ఒక లైజనింగ్ ఆఫీసర్ ని నియమించాలి. ఎయిర్పోర్ట్ కి చేరుకున్న వెంటనే ప్రతినిధుల రిజిస్ట్రేషన్,పాస్ లప్రక్రియపూర్తిచేయాలి .సమావేశానికి ముందే పూర్తి సమాచారాన్నిప్రతినిధుల కుఅందజేయాలి .ప్రతివిభాగానికి ప్రత్యేకఅధికారి,సెక్యూరిటీఅధికారినియమించాలి."టూరిజానికిమరింతప్రాధాన్యంఇవ్వాలి"తెలంగాణ లో ఉన్న ప్రముఖ టూరిస్ట్ స్పాట్ లను గ్లోబల్ సమ్మిట్ లోప్రదర్శించాలి"వాతావరణ మార్పుల పైన గ్లోబల్ సమ్మిట్ లో ప్రత్యేక చర్చ జరిగేలా చూడాలి,నర్సరీ నుంచి ఆక్స్‌ఫర్డ్ వరకు తెలంగాణ ఎడ్యుకేషన్ ప్రతిబింబించేలా గ్లోబల్ సమ్మిట్ లో చర్చ జరగాలి,నవంబర్ 15 వరకు ఏర్పాట్ల ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.గ్లోబల్ సమ్మిట్ కి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రిలను ఆహ్వానించాలి.గ్లోబల్ సమ్మిట్ కి పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలి.

327 యూనియన్ కృషితో ఆర్టిజన్లకు చారిత్రాత్మక ప్రయోజనాలు - 7 కీలక ఉత్తర్వులు

తొర్రూర్,నవంబర్ 5 (మీడియా టుడే)



విద్యుత్ రంగంలో కేవలం రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలే కాకుండా, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆర్టిజన్లకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానమైన ప్రయోజనాలు కల్పించాలనే లక్ష్యంతో 327 యూనియన్ నిరంతరం యాజమాన్యంతో చర్చలు జరిపింది.తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీ పి ఈ జె ఎ సి) ఆధ్వర్యంలో, గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క సహకారంతో ఆర్టిజన్లకు అనుకూలంగా ఉత్తర్వులు వెలువడటం జరిగింది.ఆర్టిజన్ సర్వీస్ రూల్స్ కోసం కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, రాష్ట్ర సెక్రటరీ జనరల్, శ్రమశక్తి అవార్డు గ్రహీత శ్రీ ఇనుగాల శ్రీధర్ గారికి మరియు కంపెనీ ప్రెసిడెంట్ శ్రీ మహేంద్ర రెడ్డి కి తొర్రూర్ విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు ఆర్టిజన్లు, యూనియన్ నాయకులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఆర్టిజన్లకు కలిగిన 7 ముఖ్యమైన ప్రయోజనాలు:1. ఉద్యోగులతో సమానంగా అన్ని రకాల సెలవులు2. లీవ్ ఎన్ క్యాష్ మెంట్ సదుపాయం.3. మెడికల్ ఇన్వాలిడేషన్ పై పదవీ విరమణ.4. మెడికల్ ఇన్వాలిడేషన్ పై రిటైర్ అయిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం.5. ప్రతి 5 సంవత్సరాలకు ఒక అదనపు ఇంక్రిమెంట్6. ఉద్యోగులతో సమానంగా లోన్లు, అడ్వాన్సులు7. మెడికల్ స్కీమ్ పరిమితి రూ. 2 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంపుఈ కార్యక్రమం పసుపులేటి మధు డివిజన్ కార్యదర్శి ఆధ్వర్యంలో మహబూబాబాద్ సర్కిల్ ప్రెసిడెంట్ నర్సయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ పాషా, తొర్రూర్ డివిజన్ ప్రెసిడెంట్ కేశబోయిన బోజాలు, సడివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, ట్రెజరర్ రవికుమార్, జాయింట్ సెక్రెటరీ మచ్చ సతీష్ డివిజన్ నాయకులు మరియు మహిళ సభ్యులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు హెల్ప్ డేస్క్ ను సద్వినియోగం చేసుకోండి తాహసిల్దార్ : జి. దశరథ నాయక్

మీడియా టుడే వలిగొండ నవంబర్ : 05



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో పట్టభద్రుల నియోజకవర్గం (మీజ +ఖ్ఫిఒబ్ఫ్వ జుశ్రీవఖ్ఫిఅశీఅం) ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించి ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడినది. మండల పరిధిలోని అర్హులైన పట్టభద్రులు 31.10.2023 నాటికి డిగ్రీ విద్యార్హత పూర్తి చేసి, స్థానికంగా ఓటు హక్కు కలిగి ఉన్న అర్హులైన పట్టభద్రులు ఈ హెల్ప్ డెస్క్‌ను సంప్రదించి, ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించిన వివరాలు మరియు సహాయాన్ని పొందవలసిందిగా మండల తహసిల్దార్ జి. దశరథ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కరుణాకర్ రెడ్డి బాజే వెంకటేశం జిపిఓ స్రవంతి, పెద్దులు తదితరులు పాల్గొన్నారు.